Vol. IX
No. 3

18th June, 1979.
(Monday)
28 Jyeshtha, 1901 S. E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT

CONTENTS

	Pages
Oral Answers to Questions.	.. 95
Written Answers to Questions.	.. 121
Adjournment Motion on the Police Firing in Kavali, Nellore District. —(Disallowed)	.. 135
Announcement regarding the demise of Sri Prabhakerji, Sarvodaya Leader.	.. 173
Matters Under Rule 329:	
re: (1) Dispute between the Workers' Union and I.D.L. Chemicals Ltd., Management.	.. 173
re: (2) Opening of Fire at Kepol Factory, Chirala.	.. 179
Motion:	
re: Extension of Time Limit for presentation of the Report of the Assembly House Committee.	.. 185
Government Bills:	
(1) The Hyderadad Municipal Corporations (Amendment) Amending Bill, 1979.	.. 185
(2) The Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1979.	.. 191
(3) The Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1979.	.. 192
Discussion on Cyclone.	.. 193

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1980

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Third Day of the Fourth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LAGISLATIVE ASSEMBLY.

Monday, the 18th June 1979.

The House met at Half Past Eight of the Clock.

(Mr. Deputy Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS.

Selling of Yarn outside by writing bills in the name of Dormant Societies by Manager of Chirala Yarn Depot.

25—

*3947 Q.-Sri M. Venkateswarlu (Chirala):—Will the Minister for Elections and Textiles be pleased to state :

(a) whether it is a fact that it has been proved that the Manager of Chairala Yarn Depot of the ex-Andhra Handloom Weavers Co-operative Society had sold yarn worth Rs. 17,803/- in outside by writting bills in the name of dormant societies during 1974 ;

(b) if so, the action taken against the Manager who was responsible for the same ; and

(c) if no action is taken, the reasons therefor ?

జవుళి పరిశ్రమ మంత్రి (శ్రీ సి. దాసు) :—(ఎ) వెనుకటి ఆంధ్ర చేనేత పనివారల సహకార సంఘానికి చెందిన చీరాల నూలు డిపో సీనియరు అసిస్టెంటు మేనేజరు రూ. 17,803లు విలువచేసే నూలును 3 నేత పనివారల సహకార సంఘాలకు 1974 జూలైలో అమ్మారు. నూలును బయటివారికి, సంఘాలకు అమ్మినట్లుగా చూపిన రేట్లకంటె జాస్తి రేట్లకు అమ్మినట్లుగా నిశ్చయమైన సాక్ష్యాధారాలు ఏమీ లేవు.

(బి) ఇందుకు బాధ్యుడనుకున్న ఉద్యోగిపై ఛార్జి మోపడం జరిగింది. ఆ ఛార్జి చెండింగులో ఉండగానే ఆయనను 2-9-1976 తేదీన సస్పెండు చేశారు, ఆ తర్వాత ఆ ఛార్జీలను పరిష్కరించడం జరిగింది. ఆ ఉద్యోగిని లోయరు డివిజను

*An asterisk before the name indicates confirmation by the Member.

గుమాస్తాగా రివర్టు చేశారు. తిరిగి సర్వీసులోకి ఆయనను 10-6-1977 తేదీ నాడు తీసుకున్నారు. తప్పుడు లెక్కలను వ్రాసినందుకు, ఫోర్జరీ చేసినందుకు, తప్పుడు బిల్లులు వ్రాసి నమ్మకద్రోహం చూపినందుకు ఆయనమీద విజయవాడ ప్రాంతీయ మేనేజరు, పోలీసు కేసు పెట్టారు. ఈ కేసు పోలీసు దర్యాప్తులో ఉంది.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఎం. వెంకటేశ్వర్లు:—1974 వ సంవత్సరంలో చీరాల యార్న్ డిపోలో పనిచేస్తున్న బాధ్యత కలిగిన వ్యక్తి చిలకలూరిపేట సొసైటీ పేర మరొక పోతవరం సొసైటీ పేర మరొక సొసైటీ పేర అనేక పేర్లతో బిల్లులు వ్రాసి యార్న్‌ను బైట వర్తకులకు అమ్ముతున్నారు. అది యథార్థమైనది. రుజువైనది కూడా. వారిని సస్పెండ్ మాత్రం చేసారు, వారికి తిరిగి ఉద్యోగం ఇచ్చారు. కేసు నడుస్తున్నది కాని దర్యాప్తు జరగడం లేదు. ఇటువంటి లోపాలు లేకుండా ఆంధ్ర చేనేత సహకార సంఘంలో సరైన కార్యక్రమం జరిపించాలని కోరుతున్నాము.

శ్రీ సి. దాసు:—ప్రైమరీసొసైటీవారు బ్యాంకులో ఛలానా కట్టి యార్న్ తీసుకోవచ్చుము. తరువాత యూనిటు నుండి యార్న్ తీసుకుపోవడం అనేది పద్ధతి. తీసుకపోయేటప్పుడు బిల్లులో సంతకం చేసి తీసుకువెళ్లాలి. చిలకలూరిపేట సొసైటీ వారు మిగతా రెండు సొసైటీలు ఛలానా కట్టి యార్న్ తీసుకు పోయారు. చిలకలూరిపేట సొసైటీ పనిచేస్తున్నది మిగతావి రెండు సొసైటీలు పనిచేయడం లేదు, యార్న్ తీసుకు వెళ్లిన తరువాత ప్రైమరీ సొసైటీలలో ఎంట్రీ లేదు. ఎందుచేతనంటే అవి పనిచేయడం లేదు, దీనిపై దర్యాప్తు చేయడం జరిగింది. నేను డెలివర్ చేసాను, సిగ్నేచరు తీసుకున్నాను నా మీద అపవాదు మోపడానికి వీలులేదు. నా తప్పు లేదు అని అతడు చెప్పడంవల్ల ఆ సిగ్నేచర్సు ఫోర్జరీ అని పోలీసు వారికి రిఫర్ చేయడం జరిగింది, వారు నిర్ధారణ చేసిన తరువాత చర్య తీసుకోడానికి వీలవుతుంది కాని అంతవరకు అతనిని లోయర్ గుమస్తాగా రివర్ట్ చేయడం జరిగింది. వారిని మరొక చోటికి మార్చడం జరిగింది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి):—1974 లో ఈ సంఘటన జరిగింది మనం 1979 లో ఉన్నాము. పోలీసు వారికి రిఫర్ చేస్తామని మంత్రి గారు అంటున్నారు. ఏతేదీన పోలీసులకు రిఫర్ చేసారు? ఫారెన్సిక్ లాబరేటరీకి పంపి వారి ఒపీనియను తెప్పించుకున్నారా?

శ్రీ సి. దాసు:—మాలు తీసుకున్న తరువాత 6 రోజులకు కంప్లయింట్ చేసారు. విచారణ ముగ్గురి చేత చేయించడంవల్ల కాలయాపన జరిగింది. రీజినల్ మార్కెటింగ్ ఆఫీసరు చేత జాయింటు రిజిస్ట్రారు చేత కూడా విచారణ చేయడం జరిగింది, కొంత ఆలస్యమైనది 1977 లో పోలీసులకు రిఫర్ చేయడం జరిగింది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—1977 నుంచి రెండు సంవత్సరాలైనది కదా.

(శ్రీ) సి. దాసు:—నేను వచ్చిన తరువాత పోలీసు వారిని అడిగాము. వారు కంప్లయింట్ అందలేదన్నారు రిజిష్టర్ చేసినవి, వివరాలు అన్నీ మా వద్ద ఉన్నాయి. మరల కాపీ వారికి పంపడం జరిగి ది, ఈ మధ్యనే ఇది జరిగింది. త్వరగా తెప్పించి రిపోర్టు రాగానే చర్య తీసుకుంటాము.

(శ్రీ) పి. జనార్ధనరెడ్డి (కమలాపూర్):—రెండు సొసైటీలు డిఫంక్ట్ ఐనవని మంత్రిగారే ఒప్పుకున్నారు. ఆ అధికారి ఒక కాలు ఫ్రాక్చర్ చేసినట్లు యార్న్ డెలివర్ చేసినట్లు చెప్పారు. ఎక్కడైనా సొసైటీ ప్రసిడెంటు డబ్బు కడితే డెలివర్ చేస్తారు. డిఫంక్ట్ అయిన సొసైటీ వేర సంతకం ఫోర్జరీ చేసి తీసుకు పోడం విడ్డూరంగా ఉంది. విచారకరమైన సమాచారం ఇది. మంత్రిగారు మరల విచారణ చేసి జవాబు చెప్పాలని కోరుతున్నాను.

(శ్రీ) సి. దాసు:—ఒక్కొక్కప్పుడు పనిచేయని సొసైటీలుకూడా తరువాత పని చేయడానికి తెప్పించుకునే అవకాశం ఉంది. చలాను కట్టడం, సంతకం తీసుకోడం జరిగింది. క్రొత్తగా పని ప్రారంభించడానికి సొసైటీ తీసుకుపోవచ్చుమ.

Sri M. Venkaiah Naidu :—The Minister says the Department had sent a report to the Police. When the Minister contacted the Police, they say that the report is not received There is something wrong with the Department. డిపో మేనేజరును ఇన్‌ఫ్లూయెన్స్ చేసి రిపోర్టు పోకుండా చేసి ఉండాలి. రెండు సంవత్సరాలుగా ఒక డిపార్టుమెంటు నుంచి మరొక డిపార్టుమెంటుకు రిపోర్టు పోకపోతే ప్రభుత్వం ఉన్నట్లా లేనట్లా?

(శ్రీ) సి. దాసు:—1977 లో పోలీసుకు రిఫర్ చేసాము రిమైండ్ చేస్తే అందలేదన్నారు, మా వద్ద పంపిన ఆధారాలన్నీ ఉన్నాయి, మరల ఒకసారి పంపడం జరిగింది. రిపోర్టు రాగానే చర్య తీసుకుంటాము.

(శ్రీ) యన్ యస్. యన్. రెడ్డి (విశాఖపట్నం-II) :—2 సంవత్సరాలైనా రిమైండర్ పంపించలేదు. ఈ మీటింగ్ అయ్యేలోపల అయినా రిపోర్టును తెప్పించి హౌస్‌కి సబ్మిట్ చేస్తారా? 8-40 a.m.

(శ్రీ) సి. దాస్ :—మరల ఒక రిమైండర్ యిస్తాము.

Murder of Smt. Tappala Savitramma at Tekkali

26—

*3946(O)(Q)-Sri G. Latchanna (Sompet) :—Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that a lady named Tappala Savitramma was murdered on 31-12-1978 at about 10-00 p.m. at Tekkali near Munsiff Magistrate Court ;

(b) whether the police have been able to trace the culprits and book a case :

(c) if so, the stage at which the case now stands:

(d) whether it is also a fact that the people in the area where the lady was murdered are being harassed regularly by police at very odd hours causing terror in the locality; and

(e) whether instructions will be issued to the police official concerned to stop the harrasment of innocent people of the locality ?

ముఖ్యమంత్రి (డాక్టర్ యం. చెన్నారెడ్డి):—

(ఎ) అవునండీ.

(బి) ఇంకా లేదండీ.

(సి) ఈ కేసు దర్యాప్తులో ఉన్నది.

(డి) ఈ ప్రశ్నకు తావు లేదు.

(శ్రీ) యం. ఓంకార్ (నర్సంపేట):—31-12-78న ఈ మర్డర్ జరిగింది. ఇపుడు జూన్‌లో వున్నాం. ఇంకా విచారణలో వుంది. ఇంతవరకు ఎవరు మర్డర్ చేశారనేది తేల్చకపోతే లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఏమిటి ? పోలీసు పరిస్థితి ఏమిటి అసలు ఈ ఆలస్యానికి కారణము ఏమిటి ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి:—విచారణ చాల వివరంగా చేయబడింది కాని 31-12-78 రాత్రి ఈ సంఘటన జరిగినపుడు ఎవరు చేశారనేది తెలియలేదు. విచారణ యింకా జరుగుతున్నది ఆమెకు సంబంధించిన బంధువులను, పాత స్నేహితులను యింకా విచారణ చేశారు. ఆచూకీ తెలియలేదు.

(శ్రీ) పి. జనార్ధనరెడ్డి:—ఈమెను చంపడానికి ఆయుధాలను ఉపయోగించారా లేక ఏవిధంగా చంపారు ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి:—స్ట్రాంగ్లింగ్ చేశారు.

(శ్రీ) యన్ యస్.యన్. రెడ్డి:—పలుకుబడిగల వ్యక్తులు దీనిలో ఇన్‌వాల్వ్ అయివుండటంవల్ల విచారణ సక్రమముగా జరగలేదనేది నిజమా ?

డా. యం. చెన్నారెడ్డి:—అటువంటి దేమీ లేదు. మాకు ప్రత్యేక సమాచారం అందజేస్తే దానిమీద విచారణ చేయిస్తాము.

Clash Between the Abolition of Inams Act 1967 and the G. O. Ms. No. 1159 Revenue, dated 29-10-1976

27—

*4402 Q -Sarvasri Ambaji (Khanapur), D. Narsaiah (Asifabad): Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that the patta certificates granted under the Abolition of Inams Act 1967, were cancelled after the Act was

struck down by the High Court and the Revenue Department issued executive instructions in G O. Ms. No 1159, dated 29-10-76 to treat the patta certificates as if they were never granted :

(b) whether it also a fact that there is clash between the Abolition of Inams Act, 1967 and the orders issued in G. O. Ms. No 1159, dated 29-10-76 by which many landless poor are foregoing their right of possessing patta certificates: and

(c) the measures Government propose to take in this regard to safeguard the rights of landless poor who possessed patta certificates given under the Abolition of Inams Act 1967 ?

రెవిన్యూశాఖమంత్రి (శ్రీ యన్. జనార్ధనరెడ్డి):—

(ఎ) అవునండీ.

(బి) లేదండీ.

(సి) 1967. ఇనాముల రద్దు చట్టాన్ని హైకోర్టు కొట్టివేసిన దృష్ట్యా ఆ చట్టం క్రింద జారీ అయిన పట్టా సర్టిఫికేట్లు చెల్లనేరవు. అటువంటి సందర్భంలో ఆ సర్టిఫికేట్లు ఇప్పుడు అమలులోవున్న 1955వ చట్టం క్రింద తిరిగి చెలామణి చేయటానికి వీలులేదు. అయినప్పటికి, 1967 చట్టం క్రింద సర్టిఫికేట్లను జారీచేయడానికి సేకరించిన సమాచారం, 1955 చట్టం మేరకు అర్హులైన వారికి పట్టాలు జారీ చేయడానికి ఉపయోగించబడుతున్నది.

శ్రీ డి. నరసయ్య :— ఈ చట్టమును రద్దుచేసిన తరువాత ట్రిబ్యునల్‌ని వేశారు. ఎవరికైతే భూములున్నాయో వారికి సర్టిఫికెట్స్ యివ్వాలని ట్రిబ్యునల్ నిర్ణయించినది. సర్టిఫికెట్స్ వారికి ముట్టకముందే ట్రిబ్యునల్‌ని డిస్‌బ్యాండ్ చేశారు. అందువల్ల వారికి సర్టిఫికెట్స్ వెంటనే దొరికేటానికి చూస్తారా ?

శ్రీ యన్. జనార్ధనరెడ్డి :— చర్య తీసుకుంటాం.

శ్రీ యం. ఓంకార్ :— చట్టమును హైకోర్టు కొట్టివేసినది. అటు పట్టాలు యివ్వనట్లే ట్రీట్ చేయాలని గవర్నమెంటు 1976లో 1159 జి.ఓ.ను జారీచేసింది. పట్టా సర్టిఫికెట్స్ రద్దు అయి 3 సంవత్సరాలైనది. ఇది పేదలకు సంబంధించిన సమస్య. ఈ సమావేశము పూర్తి అయ్యేటానికి ముందే ఇదివరకు యిచ్చిన పట్టా సర్టిఫికెట్స్‌ని వాలిడేట్ చేస్తూ, అవి సక్రమముగా వున్నవని చెబుతూ కొంగొత్త ఆర్డర్సు జారీ చేస్తారా ? ఇప్పటివరకు యివ్వనివారికి కొత్త పట్టాలు యిస్తారా ?

శ్రీ యన్. జనార్ధనరెడ్డి :— ఈచట్టమును హైకోర్టు 1970లో కొట్టివేసినది. 55 చట్టము క్రింద క్రమబద్ధము చేసుకొనుటకు ఈ సెషన్ పూర్తి అయ్యేలోపల చేస్తామని హామీ యిస్తారా అంటే లేజెస్ట్ పొజిషన్ తెల్పించి తొందరగా పూర్తి అయ్యే చర్య తీసుకుంటాను. ఈ సెషన్‌లోపల అని అనలేను కాని పొజిషను తెలుసుకుని చెబుతాను.

(శ్రీ సిహెచ్. విఠలరెడ్డి (నర్సాపూర్) :—ఈ చట్టమును హైకోర్టు కొట్టి వేసినది. తరువాత 29-10-78న ప్రభుత్వం 1129 జి.ఓనుజారీచేసినది. చట్టమును హైకోర్టు కొట్టివేసినదానికి ముందు పట్టాలు యిచ్చినవారికి, పట్టాలు యివ్వనివారికి పట్టాలు యివ్వాలని జి.ఓ. యిస్యూ చేసారు. ఆ సర్టిఫికెట్స్ దేని ఆధారముపైన యిచ్చారు. వారి ఖజ్జాలో వున్న విషయాన్ని తెలుసుకొని వెంటనే వారికి పట్టాలు యివ్వడానికి ఆర్డర్సు జారీ చేస్తారా ?

(శ్రీ యన్. జనార్ధనరెడ్డి :—55 చట్టముక్రింద సర్టిఫికెట్సు యివ్వాలన్నాం. దానిని ఆధారం చేసుకుని పట్టాలు యివ్వడం జరుగుతుంది.

(శ్రీ సిహెచ్. లక్ష్మయ్య (లక్నెట్టిపేట) :—సర్టిఫికెట్సు రద్దుచేయబడిన విషయం అందరికి తెలిసినదే. వారికి వెంటనే ఆ భూములకు పట్టా సర్టిఫికెట్స్‌ని అయినా వాలిడేట్ చేస్తూ జారీ చేయాలి లేక ఆ భూములకు కాంపెన్సేషన్ అయినా యివ్వాలి.

(శ్రీ యన్. జనార్ధనరెడ్డి: — 1967 ఆక్టు ప్రకారం ఇన్‌వాలిడ్ అయినవారికి 55 చట్టము ప్రకారం సర్టిఫికెట్సు యిస్తున్నాం.

Misappropriation of Cyclone Funds by Village Officer in Gurujavolu Village, Narasaraopet Taluk

28—

*3949 (W) Q.-Sri V. Sobhanadreeswara Rao (Vuyyur):-Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that cyclone funds in Gurujavolu village of Narasaraopet Tq. have been misappropriated by the Village Officer (i.e., the Disbursing Officer) by tampering the records committting forgery of signatures etc.

(b) whether any action has been taken or initiated

(c) if not, the reasons therefor: and

(d) the reasons for not suspending so far the Village Officer and the Village Munsiff even though a case was made out by the Enquiry Officer (i.e.Spl. Dy. Tahsildar of Narasaraopet) and theACB?

రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ యన్. జనార్ధనరెడ్డి):— (ఎ) అవునండి. గొరిజవోలు గ్రామంలోని గ్రామాధికార్లు దొంగ సంతకాలతో సహాయక మొత్తాలను దుర్వినియోగంచేసినట్లు వచ్చినఆరోపణలు నిరూపితమైనట్లుజాగ్రత్తగా జరిపిన విచారణలలో వెల్లడైంది.

(బి) అవునండి. తదుపరి దర్యాప్తు జరిపి, నిందిత నిపై చార్జి షీటు దాఖలు చేయుటకై ఈ కేసును 24-2-79న ఫిరంగిపురం పోలీసు వారాసు అధికారికి అప్పగించడం జరిగి ది. పోలీసులు క్రయిం నెం. 28/79 లో ఒక కేసును నమోదు చేశారు. దర్యాప్తు జరుగుతున్నది.

(సి) పై (బి) ఖండమునకు ఇచ్చిన సమాధానం దృష్ట్యా ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

(డి) పై (బి) ఖండమునకు ఇచ్చిన సమాధానం దృష్ట్యా ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

శ్రీ పి. శోభనాద్రీశ్వరరావు :— తుఫాను నిధులు దుర్వినియోగం జరిగిన మాట వాస్తవమే అన్నారు. ఎక్వయిరీ జరిగింది. పోలీసు కేసు పెట్టమన్నారు. ఆ మనుషులు సస్పెన్షన్‌లో వున్నారా? లేక యిపుడు ఉద్యోగములో వున్నారా?

శ్రీ యస్. జనార్ధనరెడ్డి :— ప్రభుత్వం దీనిపైన వెంటనే చర్య తీసుకుని ఆయనను సస్పెన్షన్‌లో పెట్టాలని ఆర్డర్స్ యివ్వడం జరిగింది. ఈ రోజు ఉదయం 7 గంటలకు పి. ఎ. టు కలెక్టరును అడగడం జరిగింది.

We are taking action on the R. D. O. and Tahsildar. From to-day he is kept under suspension.

Sri M. Venkaiah Naidu :--What is the action the Government is contemplating against the R.D.O. and Tahsildar ?

Mr. Dy. Speaker:-They are going to take action against R.D.O and Tahsildar.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :— 24-2-79న ఈ గ్రామాధికారి నిధులను దుర్వినియోగం చేసినమాట వాస్తవమే అని కన్‌ఫరమ్ చేసుకుని ఆయనమీద పోలీసు స్టేషనులో కేసును నమోదు చేశారు వీరి నిధులను దుర్వినియోగం చేశారని డెఫినిట్‌గా తెలిసినది. అయినా గత నాలుగు నెలలనుంచి ఆయనను ఉద్యోగములో కొనసాగనివ్వడం చాల పొరపాటు అయిన విషయం. ఆయనను సస్పెండ్ చేయాలని ఇదివరకే ఆర్డరు యిచ్చివుంటే, దానిని అమలు చేయని తహశీల్దారు ఆర్. డి. ఓ. పైన చర్య తీసుకోవాలి. అందువల్ల లోగడ ఆర్డర్సు జారీ చేసి వుంటే అమలుచేయని వారిపైన చర్య తీసుకొంటారా? వెంటనే ఆయనను సస్పెన్షన్‌లో పెడతారా?

శ్రీ యస్. జనార్దన్ రెడ్డి :— అమలుజరపకపోవడం తప్పు అని ఒప్పుకుంటున్నాయి. బాధ్యులైనవారిమీద దర్యాప్తు జరిపి చర్య తీసుకొంటాము.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట) :— పబ్లిక్ పట్వారీలలో డబ్బు తినని వారు ఎవరూ లేరు. తిన్నవారి మీద చర్యలు తీసుకోవడం మొదలు పెడితే ఎవరూ మిగలరు. అందువల్ల డబ్బు దుర్వినియోగం చేసే పబ్లిక్ పట్వారీలపై చర్యలు తీసుకోరాదనే భావం ప్రభుత్వ ఉన్నతాధికారులలో వున్నమాట వాస్తవమా ? అటువంటి ఫిర్యాదులు వచ్చినా వారు పట్టించుకోకుండా వున్నమాట వాస్తవమా ? 8-50 p.m.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :— అటువంటి ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. అటువంటివారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉద్దేశం ఉంది.

శ్రీ వి. శివరామకృష్ణారావు (బద్వేలు) :— పవర్ పట్వారీలు దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూమంత్రిగారు చెబుతున్నారు. కాని అది కాగితం మీదనే జరగడం లేదు. నా నియోజకవర్గంలో భూమి అమ్ముకున్న కరణాన్ని రీయినిస్టేట్ చేశారు.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— నాట్ రెలవెంట్. నెక్స్ట్ క్వశ్చన్

Paddy brought from Punjab by the F.C.I. Milled at Miryalagudem and Anantapur

29—

3849 (U).Q-Sarvasri M. Omkar, N. Raghava Reddy, (Nakrekal), A. Lakshminarayana (Miryalaguda) and M. Yarraiah Reddy (Bhadrachalam :—Will the Minister for Agriculture and Civil Supplies be pleased to state :

(a) whether it is a fact that about 14500 tonnes of paddy has been brought so far from Punjab by the F.C.I. to get them milled in the rice mills at Miryalagudem and Anantapuram ;

(b) whether our State Government have given consent for this ; and

(c) whether the Government have taken any steps to see that the paddy of Andhra Pradesh only is milled in the Rice mills in our State ?

వ్యవసాయ శాఖమంత్రి (శ్రీ వై. వెంకటరావు) :—

(ఎ) మిర్యాలగూడలోని మోడరన్ రైస్ మిల్లులో మర ఆడించడానికై భారతీయ ఆహార సంస్థ పంజాబు, హర్యానా రాష్ట్రాల నుండి 3,527 మెట్రిక్ టన్నుల వడ్లను తెచ్చింది. అనంతపురంలో భారతీయ ఆహార సంస్థకు చెందిన మోడరన్ రైస్ మిల్లు ఏదీలేదు.

(బి) లేదండీ. ఇతర రాష్ట్రాల నుండి తెచ్చిన వడ్లను మన రాష్ట్రంలో మర ఆడించటానికై భారతీయ ఆహార సంస్థ రాష్ట్ర ప్రభుత్వ అనుమతి పొందన వసరం లేదు.

(సి) భారతీయ ఆహార సంస్థకు చెందిన మోడరన్ రైస్ మిల్లులు ముడి బియ్యమును, ఉడికి, ఉడకని బియ్యమును కూడ ఉత్పత్తి చేస్తాయి. ముడి బియ్యం విషయంలో, రబీకాలంలో మన రాష్ట్రంలో కొనుగోలు చేసిన వడ్లు ముడిగానే మర ఆడించడానికి పనికిరావు. మిల్లులను ఖాళీగా ఉంచకుండా పూర్తిగా వినియోగించాలన్న ఉద్దేశంతో భారతీయ ఆహార సంస్థ రాష్ట్రం వెలుపల నిల్వ ఉన్న వడ్లను తెచ్చి మర ఆడిస్తున్నది. కాబట్టి మన రాష్ట్రంలో కొనుగోలు చేసిన వడ్లను మాత్రమే మోడరన్ మిల్లులలో మర ఆడించడానికి భారతీయ ఆహార సంస్థకు కొన్ని కొన్ని సందర్భాలలో వీలు కాకపోవచ్చు.

శ్రీ ఎం. ఓంకార్ :—గత సంవత్సరం కరీఫ్ పంట ధాన్యాన్ని ప్రభుత్వం తీసుకోవడం లేదు. రైతులు ఇబ్బంది పడుతున్నారన్న వార్తను ఆధారం చేసుకుని నేను ఈ ప్రశ్న పంపాను. ఈ రాష్ట్రంలో నేరించిన ధాన్యం నిల్వ చేయటానికి గోడౌన్స్ లేవనే కారణం చెబుతున్నారు. పంజాబు, హరియానా మొదలైన ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన ధాన్యంవల్ల మన ధాన్యానికి గోడౌన్స్ లేవని, మిల్లులలో కూడా ఖాళీలేవని అంటున్నారు. మంత్రిగారిచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదు. ఇప్పటికైనా సరైన వివరాలు నే రిస్తారా? ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ధాన్యం నిలువ వుంది కనుక ఇక్కడి ధాన్యాన్ని కొను గోలు చేసి నిల్వ చేయటానికి అక్కడ గోడౌన్స్ ఖాళీ లేవని నిరాకరించకుండా చూస్తారా? ఇక్కడ ధాన్యానికి తక్కువ ధర రాబట్టాలనే దురుద్దేశంతో ఇక్కడ మిల్లులు ఆడకుండా రైతులను అవస్థ పెట్టకుండా చూస్తారా?

శ్రీ వై. వెంకటరావు :—మన రాష్ట్రంలో పండిన పంటను మన రాష్ట్రంలోనే ఆడించడం సబబు. 78 వ సంవత్సరంలో రబీ కాలంలో పండించిన ధాన్యం అంతా లాంగ్ స్లెండర్, మీడియం స్లెండర్, వాటిని ఆడిస్తే హెడ్ రైస్ రికవరీ ఎక్కువ వస్తుందనే ఉద్దేశంతో మిల్స్‌ను ఐడిల్‌గా వుంచడం బాగుండదనే ఉద్దేశంతో పంజాబు, హరియానా నుండి తీసుకువచ్చి ఇక్కడ ఆడి చి డెఫినిట్ స్టేటు అయిన కేరళకు పంపించారు. ఇది సెంట్రల్ పూల్‌లో ప్రొక్యూర్ చేసిన ధాన్యం కనుక పంపారు. గౌరవసభ్యులు చెప్పినదానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. 77 లో తుఫాను వచ్చినందువల్ల కరీఫ్ ధాన్యం రాలేదు. 78 లో 2 లక్షల టన్నులు లాంగ్ స్లెండర్ రైస్ ప్రొక్యూర్ చేయడం జరిగింది. అది ఆడించటానికి సందర్భంకాక అక్కడ్నుంచి తీసుకువచ్చి ఆడారు. అయినా ఇది ఫుడ్ కార్పొరేషన్ వారిది. వారికి మేము సలహా ఇస్తున్నాము. ఈమధ్య డిల్లీ వెళ్ళినప్పుడు బరూలాగారితో మాట్లాడాను. వారుకూడా ఒలోచిస్తున్నారు.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :—రైస్ మిల్లర్స్, రైతులు నాతో చెప్పింది మోడరన్ రైస్ మిల్స్ బియ్యాన్ని తడిపి కొంతకాలం అయిన తరువాత కాకుండా పంట కోసిన వెంటనే సరాసరి ఉప్పుడు బియ్యంగా చేయటానికి వీలుంటుంది అని, కొన్ని ప్రైవేటు మిల్స్‌వారు కొన్నిమార్పులతో అప్పటికప్పుడు పండిన ధాన్యాన్ని ఉప్పుడు బియ్యంగా మారుస్తున్నప్పుడు ఈ మోడరన్ మిల్స్‌కు ఎందుకు సాధ్యం కాదు? నాగార్జునసాగర్ ఎడమ కాలువ, కుడి కాలవలలో పండిన పంట, కృష్ణా, గోదావరి డెల్టాలలో పండిన పంటను ఇక్కడి మిల్లులు ఉపయోగించకుండా వుండటానికి మీ డిపార్టుమెంటు చెప్పిన కారణం వాస్తవం కాదు.....

శ్రీ వై. వెంకటరావు :—ఫుడ్ కార్పొరేషన్ నుండి సమాచారం సేకరించి మా డిపార్టుమెంటు ఈ సమాధానం ఇచ్చింది.

శ్రీ పి. సుందరయ్య :—ఫుడ్ కార్పొరేషన్‌మీద మనకు అధికారం లేదంటారు. దానికి మనం ఏమీ చేయలేము అంటారు. అటువంటప్పుడు వారు ఇచ్చిన సమాధానాన్ని ఇక్కడ చదవవలసిన అవసరం ఏముంది? ఇచ్చిన సమా

(శ్రీ) వి. శోభనాద్రీశ్వరరావు :—లోగడ పెట్టిన నిబంధన ఏమంటే 10 సెంట్లు స్థలం వుచితంగా యివ్వాలని. ప్రత్యేక పరిస్థితులలో అరసెంటో, సెంటో తగ్గితే రిలాక్స్ చేసి బిల్డింగ్ కట్టుకోడానికి అవకాశం కల్పిస్తారా?

(శ్రీ) వై. వెంకటరావు :- ఇదివరకు చెప్పినట్లు కన్‌స్ట్రక్షన్‌లో 50 పర్సంటు సబ్సిడి వుంటుంది. 85 పర్సంటు వారు భరిస్తారు, 15 పర్సంటు మనం భరించాలి. గోడౌన్సుకు స్పేస్ యివ్వాలి. కాస్తో కూస్తో తగ్గితే యిబ్బందులు లేకుండా వుంటే ఆక్షేపణ లేదు, దానిని పరిశీలన చేస్తాం.

(శ్రీ) ఎ. వాసుదేవరావు(కోదాడ):—ఇది చాల ఇంపార్టెంటుప్రాజక్టు. కేంద్ర ప్రభుత్వం ప్రపోజల్సు పంపించమని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎప్పుడు కోరింది? వారు యిచ్చిన గైడులైన్సు అందాయని తెలుస్తున్నారు. ఆ నివేదిక ప్రతిపభా బల్లపైన వుంచుతారా? ఇంకా ఎంత కాలములో సమగ్రమైన ప్రపోజల్సు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తెలియపరుస్తుంది?

(శ్రీ) వై. వెంకటరావు :—ఇది ఏప్రిల్ 29 నాడు అందింది. వర్కింగు గ్రూప్ రిపోర్టు అందింది. పరిశీలనలో వుంది. ఈ సంవత్సరము ప్లానులో భారత దేశము మొత్తం మీద రెండు మూడు లక్షల టన్నులకు సరిపోయే విధంగా ప్రయోగాత్మకంగా కట్టించాలనే ఆలోచనలో వున్నారు. స్టోలేజ్ స్పేస్ లేనందు వల్ల నష్టపడుతున్నారని అందరకు తెలుసు. ఎంత త్వరితగతిన వీలుంటే అంత త్వరితగతిన చేకవ్ చేయాలనే ఆలోచన వుంది. సమగ్రమైన రిపోర్టు పంపిన తరువాత మీకు అండజేస్తాను.

(శ్రీ) కె. బి. సిద్దయ్య :—గిడ్డంగులు పట్టణ ప్రాంతాలలో వున్నవి. ఆహార ధాన్యాలు ఎక్కడైతే వుత్పత్తి అవుతున్నాయో అక్కడ గిడ్డంగులు వుండాలనే సదుద్దేశముతో యీ స్కీమును తయారుచేసి 29 నాడు రాష్ట్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. చిన్న చిన్న గ్రామాలలో వీలైనన్ని ఎక్కువ గిడ్డంగులను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

(శ్రీ) వై. వెంకటరావు :—తప్పని సరిగా. ఎంత ఎక్కువ వీలుంటే అంత చేయడానికి ప్రయత్నం చేస్తాం. మారుమూల గ్రామాలలో రోడ్డు సౌకర్యం వున్న చోట పెడతాము.

(శ్రీ) యం. ఓంకార్ :—ఇవి ప్రభుత్వ రంగములో పెడుతున్నారా? ప్రైవేటు రంగములో పెడుతున్నారా? రెండవది, ఎన్ని గిడ్డంగులు కావాలని కేంద్రాన్ని కోరారు?

(శ్రీ) వై. వెంకటరావు :—ఈ ప్లానులో రెండు మూడు లక్షల మెట్రిక్ టన్నులకు సరిపడే స్టోరేజి స్పేస్‌ను దేశము మొత్తం మీద కట్టాలని ఆలోచన చేస్తున్నాడు. మనది సర్ ప్లస్ రాష్ట్రం. వీలైనంత వరకు ఎక్కువ వచ్చేట్లు చూచుకుంటాము. ఢిల్లీ వెళ్ళి మాట్లాడి ఎక్కువ వచ్చేట్లు చూస్తాము. అవి కట్టించిన తరువాత పంచాయతీల ద్వారా లేక కోఆపరేటివ్స్ ద్వారా ఏ విధంగా చేస్తే బాగుంటుందో మనం ఆలోచన చేసి రికమండు చేయాలి.

(శ్రీ ఇ. సుబ్బారావు (కూచినపూడి) :—ప్రతి ఫిర్కా హెడ్ క్వార్టర్సులో కట్టిస్తే బాగుంటుంది, ఏరియా అంతా కవరు చేయడానికి వీలుంటుంది.

(శ్రీ వై. వెంకటరావు :—ఫిర్కా వుద్దేశం కాదు, ఫిర్కా అంటే సెమీ అర్బన్ అవుతుంది. ఫిర్కా గాకుండా గ్రామ స్థాయిలో 251 నుండి 500 మెట్రిక్ టన్నుల వరకు కెపాసిటి వుండే విధంగా కట్టించాలనే ఆలోచన వుంది.

(శ్రీయం, వెంకటేశ్వరరావు (నందిగామ):—మంత్రిగారు భారత దేశము గురించి చెబుతున్నారు. ఢిల్లీ వెళ్ళడం, రావడం గురించి చెబుతున్నారు తప్ప గౌరవ సభ్యులు అడిగినదానికి, ఎన్ని గోడౌన్సు కావాలి, కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు అడిగింది, మీరు ఎప్పుడు పంపించారు, ల్యాండు ఎక్వయిర్ చేశారా, కొండర్సు పిలిచారా వాటి గురించి సమాధానం చెప్పడం లేదు. ఫిర్కా హెడ్ క్వార్టర్సు అంటే తుఫాను వచ్చినప్పుడు చూశాము ఎక్కువ డామేజ్ అయిపోయింది, గన్నవరం ఎయిర్ పోర్టులో పెట్టారు మంత్రిగారికి తెలుసు. మంత్రిగారు, నేను, రైతు కుటుంబం నుండి వచ్చాను, రైతుగా అనుభవం వుంది అని వుప న్యాసం చెబుతున్నారు. కాని ప్రాక్టికల్‌గా చాల అన్యాయం చేస్తున్నారు. వీలైనంతవరకు, సాధ్యమైనంత వరకు అని మంత్రులు కొత్త వూతపదం వాడుతున్నారు, అది న్యాయం కాదు. ఫలానా డేట్ అని చెప్పండి.

(శ్రీ వై. వెంకటరావు :—ఏప్రిల్ 29 నాడు అందింది. దాని గురించి పరిశీలన జరుగుతోంది. ఇంతలో తుఫాను రావడం అటు యిటు పోవడం జరిగింది. పెద్ద సైము కాలేదు నెల చిల్లర అయింది ఎక్కువ గోడౌన్సు వచ్చే ధోరణిలో ఆలోచన చేస్తున్నాం. ఇంతవరకు గోడౌన్సు ఎక్కడ పెట్టాలనేది ఆలోచించ లేదు. చిన్న చిన్న గ్రామాలలో సన్నకారు రైతులకు వుపయోగపడే విధంగా ఆ ధోరణిలో చేస్తున్నాం.

Expansion of Total Capacity of Anakapalli Co-op. Sugar Factory

31—

*4648 Q.—Sri Bhattam Sriramamurty (Paravada):— Will the Minister for Mines and Sugar Industries be pleased to state;

(a) whether there are any proposals before the Government to modernise and expand the total capacity of the Anakapalli Co-operative Sugar Factory from 900 tonnes to 1250 tonnes at a cost of Rs. 2 1/2 crores; and

(b) if so, the action taken in this regard and when the work will be taken up?

గనులు మరియు చెక్కర పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ నిజాంవలి) :—(అ) అనకాపల్లి చక్కెర ఫ్యాక్టరీ 2.18 కోట్ల రూపాయల వ్యయంతో గానుగాడు శక్తిని 1000 టన్నుల నుండి 1800 టన్నులకు విస్తరింపచేయ నున్నది.

(ఆ) అందుకు గాను 150 లక్షల రూపాయలు రుణం కొరకు కేంద్ర ఆర్థిక సహాయక సంస్థలకు దరఖాస్తు చేసినది. ఆ దరఖాస్తు వారి పరిశీలనలో యున్నది.

(a) whe her a "Complaints Cell" has been created and functioning under the authority of the A. P. S. R.T. C. in regard to the running buses in the State; and

(b) if so, the number of complaints received and the number of cases disposed off?

రవాణా, చిన్నతరహా నీటిపారుదల శాఖాల మంత్రి (శ్రీ ఎ. వెంగళరెడ్డి:- అధ్యక్షా, రెండు కంప్లయింట్ సెల్సు ఉన్నాయి One is for the city and the other for the entire State ఇంతవరకు 82 కంప్లయింట్లు వచ్చాయి. వాటిలో 51 కంప్లయింట్లు పరిష్కరించడం జరిగింది.

(శ్రీ కె వెంకటరామయ్య :—ఈ కంప్లయింట్ సెల్సు చాలా ముఖ్యమైన రోల్ ప్లే చేస్తున్నాయి మా ప్రభుత్వం వచ్చిన తరువాత వీటిని మొదలు పెట్టారు. దానివల్ల ప్రజలకు ప్రభుత్వానికి దగ్గర సంబంధం ఏర్పడింది. ప్రతి జిల్లాలోను రీజనల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ కలెక్టరు. కాబట్టి స్టైం విషయంలో కాని ఓవర్‌లోడు విషయంలోకాని బస్‌లు నడిపే విషయంలోకాని చాలా ఇబ్బందులు ఉన్నాయి. కాబట్టి ప్రయాణీకులకి ఉపయోగంగా ఉండడానికి ప్రతి జిల్లా కేంద్రంలో కంప్లయింటు సెల్ పెడితే బాగుంటుందని నా అభిప్రాయం.

(శ్రీ ఎ. వెంగళరెడ్డి :—డిపో మేనేజర్లకు, డిప్యూటీ ఏరియా మేనేజర్లకు, ఏరియా మేనేజర్లకు ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వడం జరిగింది. ఏ కంప్లయింటు వచ్చినా ప్రోపర్ అథారిటీకిపోయి డిస్‌పోజ్ చేయడానికి అథారిటీ ఉంది. వారికి అది ఫార్‌వర్డు చేయడం జరుగుతుంది. Action is being taken on that.

Sri K. Venkataramayya :—The District Collector is considered to be the Regional Transport Authority. Or there is the RegionalTransport Officer, ఎవరో ఏరియా మేనేజర్లకు, డిప్యూటీ మేనేజర్లకు చెబితే సమంజసంగా ఉండదు So far as other departments are concerned, the statutory officers are entrusted with looking into the complaints. Why not a similar procedure be followed here and the Dist. Collector, R.T.A. or R.T.O. entrusted with looking into complaints so that there will be quick action.

(శ్రీ ఎ. వెంగళరెడ్డి :—అది కూడా జరుగుతుంది. ఆర్.టి.సి.కు ఏ స్టాట్యూటరీ పవర్సు ఉన్నాయో వాటిని ఉపయోగించి కంప్లయింటు మీద యాక్షను తీసుకొంటున్నారు. ఆర్.టి.సి. బస్‌లలో డిఫికల్టీసు ఉంటే ప్రతి డిపోకు డిపో మేనేజరు ఉన్నాడు. రీజనల్ వైజుగా ఏరియా మేనేజరు ఉన్నాడు. పబ్లిక్ నుంచి కాని ఎవరినుంచి అయినా కానీ కంప్లయింటువస్తే దానిని పార్టవుట్ చేసి వారికి పంపించడం, ఆ అథారిటీ యాక్షను తీసుకోవడం జరుగుతున్నది. తీసుకోకపోతే again we will instruct.

(శ్రీ పి. వెంకట్రావు :—ఈ కంప్లయింటు సెల్సు అనేవి అన్ని డిపార్టుమెంట్సుకు ఉన్నాయి. అదేవిధంగా ఆర్.టి.సి కి కూడా ఉంది. ఈ కంప్లయింట్సును పరిష్కారం చేయడంలో నాన్ అఫీషియల్ ఇన్‌వాల్వుమెంటు ఎందుకు

ఉండకూడదు ? ఒక ఆఫీషియల్ మీద కంప్లయింటు వస్తే దాని మీద ఆఫీషియల్ జడ్జిమెంటు ఇచ్చేట్లు ఉంటే ఏ రకంగా ప్రాబ్లమ్ సాల్వ్ చేయడానికి ఉపయోగపడుతుందో నాకు అర్థం కావడం లేదు. అందుచేత ప్రతి లెవెల్‌లో నాన్ ఆఫీషియల్సును ఇన్‌వాల్వ్ చేస్తే పరిష్కారం చేయడంలో న్యాయం జరగడానికి వీలుంటుందని మనవిచేస్తున్నాను.

(శ్రీ ఎ. వెంగళరెడ్డి :—చిన్న ఆఫీసరుపైన ఏమైనా కంప్లయింటు వస్తే పెద్ద ఆఫీసరు ఎంక్వయిరికి వదిలిస్తున్నాము. ప్రతిదానిలో నాన్ ఆఫీషియల్స్‌ను ఇన్‌వాల్వ్ చేయాలంటే కష్టం. ఏమైనా డిఫికల్టీ ఉంటే We do involve the non-officials or the complaint whoever it is.

(శ్రీ కె. బి. చెన్నమల్లప్ప (రాయదుర్గ) :—కంప్లయింట్సు రోజురోజుకు పెరుగుతున్నాయి. కాని తగ్గడం లేదు. కనుక జిల్లా లెవెల్‌లో కమిటీలను ఏర్పాటుచేసి కంప్లయింట్సును తగ్గిస్తారా ?

(శ్రీ ఎ. వెంగళరెడ్డి :—డిస్ట్రిక్టు లెవెల్‌లో కమిటీలను రీసెంటుగా కాన్‌స్టిట్యూట్ చేసాము. నాన్ ఆఫీషియల్సును, పాసింజర్సు ఎసోసియేషన్సు వారు ఎవరయినా ఉంటే వారిని, ఎంప్లాయీస్ తరఫునుంచి కొంతమందిని పెట్టి కాన్‌స్టిట్యూట్ చేయడం జరిగింది I think in a few days it will come up.

Setting up of White Cement Factory near Tada in Nellore District

34—

* 33350-Q.—Sri Nallapareddi Sreenivasul Reddi (Venkatagiri):—Will the Chief Minister be pleased to state:

(a) whether permission has been granted for the setting up of a white cement factory near Tada in Nellore district ;

(b) the names of the partners of the said industry :

(c) whether the construction work of the factory has been started ;

(d) if not, the reasons for the delay ; and

(e) the annual production and Employment Potential of the same ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—(ఎ) నెల్లూరు జిల్లాలోని తడవద్ద తెల్ల సిమెంటు ఫ్యాక్టరీ నొకదానిని ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం 1971లో మిసర్స్ పాండ్యం సిమెంట్స్ అండ్ మినరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారికి అనుమతి పత్రాన్ని జారీ చేసింది. ఈ పరిశ్రమను ఏర్పాటు చేసే విషయంలో ఎలాంటి ప్రగతి చూపలేక పోయిన కారణాల వల్ల అనుమతి పత్రం చెల్లుబడి 30-7-78 తేదీ నాటితో ముగిసిపోయింది.

(బి) ఈ సంస్థ ఒక పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ, అందువల్ల భాగస్తులు ఎవరెవరు అన్నది ఉత్పన్నం కాదు.

(సి) లేదండీ.

(డి) పులికట్ట చెరువు ప్రాంతంలో సున్నపు రాళ్ళ గనిని ఈ సంస్థవారికి కౌలుకు యిచ్చినందుకు వ్యతిరేకంగా ఢిల్లీ హైకోర్టులో ఒక రిట్ పిటిషను దాఖలు అయింది.

ఫై రిట్ పిటిషను పెండింగులో ఉన్న కాలంలో సదరు సంస్థవారు ఫై ప్రాంతంలో త్రవ్వకాలు చేయకుండా వారిని నిరోధిస్తూ ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అందువల్ల ఈ పథకాన్ని అమలుపరచడంలో జాప్యం అయింది.

(ఇ) ఏటా 45 వేల టన్నుల తెల్ల సిమెంటును ఉత్పత్తి చేయడానికి అనుమతి పత్రం జారీ చేయబడింది. త్రవ్వకాల పనులతోచేర్చి 2,500 మందికి ఉద్యోగావకాశాలు ఉన్నాయి.

9-20 a.m

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఈ ఫ్యాక్టరీ నెలకొల్పితే అనేకమందికి ఉద్యోగాలు రావడం, దానివల్ల తెల్ల సిమెంటు అందరికి దొరకడం జరుగుతుంది. ఇది కొన్ని సంవత్సరాలుగా ఉన్నటువంటి ప్రతిపాదన. కొన్ని వేల ఎకరాలు పాణ్యం సిమెంటుకి లైమ్ షెల్ కొరకు కూడా లీజుకి ఇవ్వడం జరిగింది. కాని ఇంతవరకు పని ప్రారంభించలేదు. ప్లైము కూడా జూలై ఆఖరికి అయిపోయింది అంటున్నారు దీనికి మార్గం ఎట్లా? ఏ విధంగా ఈ ప్రభుత్వం ఆ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని పూర్తి చేయబోతూ ఉన్నది?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—అధ్యక్షా, కేంద్రప్రభుత్వమువారు ఈ లైసెన్సు ప్లైము అయిపోయిందని ఇంటెంటు లెటరును రద్దు చేసినా, హైకోర్టు రిట్ పిటిషను తెలిపోయిన తరువాత తిరిగి ఈ పార్టీవారు పెట్టినా మేము ఇస్తామని చెప్పి వారు హామీ ఇచ్చినారు. లేక మరొక పార్టీ ముందుకు వచ్చినా, ఎవరు పెట్టినా రాష్ట్ర ప్రభుత్వం తగిన సహాయం చేస్తుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— హైకోర్టులో ఈ కేసు డిస్పోజలు ఇవ్వడానికి ఎటువంటి కృషి జరుగుతోంది, థర్డు పార్టీగా ప్రభుత్వం ఎంటరు అయినా, ఇది రాష్ట్రానికి అవసరమైన ప్రాజెక్టు కాబట్టి త్వరగా డిస్పోజల్ ఇచ్చే దానికి ప్రయత్నం చేస్తుందా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :-ఇదివరకే ఢిల్లీలోఉన్న ఎడ్వకేట్ ఆన్ రికార్డును దీనికి స్టే వెకేట్ చేయడానికి చర్య తీసుకోవాలని చెప్పి ఆదేశం ఇవ్వబడ్డది.

Starting of Eight Cement Factories in the State

35—

*4324-Q.-Sri D. Narasaiah (Asifabad) and Smt. D. Sarojini Devi (GopalaPuram):—Will the Chief Minister be pleased to state:

(a) whether it is fact the Government had taken a decision to start eight cement factories in the State :

(b) if so, what are the places selected therefor :

(c) the time by which they will be started, and

(d) the individual production capacity of the factories ?

డాక్టర్ ఎం. చెన్నా రెడ్డి:—(ఎ) రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగం క్రింద రాష్ట్రంలో సిమెంటు ప్రాజక్టులు నెలకొల్పాలని నిర్ణయం తీసుకోలేదు. అయితే, ప్రైవేటు పార్టీలకు, కేంద్ర ప్రభుత్వ కంపెనీ అయిన భారత్ సిమెంటు కార్పొరేషనుకు పెక్కు లై సెన్సులు జారీ చేయబడ్డాయి.

(బి, సి, డి) వివరణ సభ ముందు ఉంచబడింది.

STATEMENT PLACED ON THE TABLE

[Answer to clauses (b) (c) & (d) of L.A.Q. No. *4324]

Sl. No.	Name of the Unit	Location	Capacity	The year by which they are likely to go into production
1	2	3	4	5
1.	M/s Cement Corporation of India Ltd, New Delhi.	Yerraguntla Cuddapah	4.00 lakh TPA	October, 1979
2.	M/s Cement Corporation of India Ltd, New Delhi.	Adilabad	4 00 lakh TPA	1981
3.	M/s Cement Corporation of India Ltd, New Delhi.	Tandur. Rangareddy District.	4.00 lakh TPA	1981
4.	M/s Panyam Cements and Mineral Industries Ltd., Kurnool.	Rayalacher-vu, Ananta-pur, Dist.	4.00 lakh TPA	1982
5.	M/s Tadipatri Cements Ltd., Tadipatri. Anantapur District.	Tadipatri, Anantapur District.	4.00 lakh TPA	1982
6.	M/s Andhra Cement Com-pany Ltd, Vijayawada.	Porlapalem village, Visakhapat-nam. District,	2.50 lakh TPA	Decem-ber, 1979
7.	M/s Andhra Cement Co., Ltd., Vijayawada.	Nadikudi, Guntur Dist.	4.00 lakh TPA	1981

1	2	3	4	5
8.	M/s. Rasi Cements Ltd, Hyderabad.	Wazirabad, Nalgonda District.	3.00 lakh TPA	1981
9.	M/s. Orient Paper Mills Industries. Calcutta.	Asifabad Adilabad District.	9.00 lakh TPA	1981
10.	M/s. Texmaco Ltd.. Calcutta. Hyd rabad.	Yerraguntla Cuddapah District.	24.00 lakh TPA	1982
11.	M/s. A.P. Industrial Development Corporation Ltd.,	Jagtial Karimnagar District.	4.00 lakh TPA	1982
12.	M/s. Kesoram Cements Industries Ltd. Basanthinagar, Karimnagar District.	Jutur, Anantapur District.	4.00 lakh TPA	1982
13.	M/s. Coromandel Fertilisers Ltd, Secunderabad.	Kalamalla village. Cuddapah Dist.	9.00 lakh	1982

శ్రీ డి. నరసయ్య :—ఈ ఫ్యాక్టరీలు పెట్టుకోడానికి ఇంతవరకు ఎన్ని అప్లికేషన్స్ వచ్చినవి, ఎన్ని పరిశీలించబడినవి, ఈ సున్నపురాయి బొగ్గు విస్తారంగా దొరికే ప్రాంతంలో ఈ ఫ్యాక్టరీలు పెట్టుకోడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి కనుక అదిలాబాదు జిల్లాలో విస్తారంగా యీ సున్నపురాయి దొరుకుతుంది కాబట్టి అక్కడ ఇంకా మరిన్ని సిమెంటు ఫ్యాక్టరీలు పెట్టుకోడానికి అవకాశం వుంది. వాటికోసం ఎవరైనా అప్లికేషన్స్ పెట్టుకుంటే ప్రభుత్వం వాటిని శాంక్షను చేస్తుందా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—ఇప్పుడువుండే సిమెంటు కార్పొరేషను వారు అదిలాబాదులో 4 లక్షల టన్నుల కెపాసిటీతో ఏర్పాటు చేస్తున్నారు అది 1981 కి పూర్తి అవుతుంది అని మేము ఆశిస్తున్నాము. అదిలాబాదులోనే మరొకటి అశిఫాబాదులో గౌరవనీయ సభ్యులయొక్క నియోజక వర్గంలోనే ఓరియంట్ పేపర్ మిల్స్ ఇండస్ట్రీస్ అనే వారు అప్లికేషను ఇచ్చినారు. అది కూడా 1982 వరకు పూర్తి అవుతుందని ఆశిస్తున్నాను. ఇంకా ఎవరైనా వస్తే తప్పకుండా వారికి కూడా ఇస్తాము.

శ్రీ ఎన్. ఎన్. ఎన్. రెడ్డి :— విశాఖపట్టణంలో వెంకటాపురం వద్ద ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సిమెంటు ఫ్యాక్టరీకి ప్రభుత్వం ఏమైనా అనుమతి ఇచ్చిందా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—విశాఖపట్టణంలో పూర్ణపాలెం విలేజిలో కూడా ఒకటి ప్రారంభం అయింది. అది డిసెంబరు 79 కి పూర్తి అవుతుంది.

Starting of Five Big Forest Based Industries

36—

*4479 Q.-Sri B. Niranjan Rao (Malleswaram) —Will the Chief Minister be pleased to state ;

(a) whether there is any proposal to start five big forest based Industries; and

(b) if so, the names of these Industries ; and

(c) the time by which they will come into existance ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి: —

(ఎ) ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ ఉమ్మడి రంగంలోను, సహకరించే యూనిట్లుగాను రాష్ట్రంలో ఆటవీ ఉత్పత్తులపై ఆధారపడిన ఐదు పెద్ద పరిశ్రమలను అభివృద్ధి చేస్తున్నది.

(బి, సి) వివరణ సభ ముందు ఉంచబడింది.

Statement Placed on the Table

[Answer to (b) & (c) of L.A.Q. No· *4479]

Sl. No.	Name of the Unit	Nature of the Unit	Stage of implementation.
1.	M/s Sree Rayalaseema Paper Mills Ltd, Gudiparla village, Kurnool District.	Joint Venture	Trial production commenced during the first week of May, 79.
2.	M/s Bhadrachalam Paper Boards Ltd, Sarapaka village, Warangal District.	Assisted	Expected to commence trial production by July/August, 1979.
3.	M/s Andhra Pradesh Rayons Ltd, Kamalapuram village, Warangal District.	Assisted	Under implementation expected to commence trial production in early 1980.
4.	M/s Godavari Plywoods Ltd, Rampachodavaram village, East Godavari District.	Joint venture	Commenced commercial production in 1976-77.
5.	M/s Novopan India Ltd, Patancheru, Medak District.	Assisted	Expected to commence trial production by July/August 1979.

(శ్రీ బి నిరంజనరావు :—వీటిమీద మొత్తం పెట్టుబడి ఎంత ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:-ఇవి 5 వేరువేరుగా ఉన్నాయి. శ్రీ రాయలసీమ పేపరు మిల్స్ వారు 42 వేలు టన్నులతో వారి ఫ్యాక్టరీ తయారు అవుతోంది. దానికి ఇన్ వెస్టుమెంటు కార్పొరేషను వారు 3,12,97,000 ఇచ్చినారు.

ప్రయివేటు కోప్రమోటర్సు 3 కోట్ల 2 లక్షల 3 వేలు ఇచ్చినారు. ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ 29 కోట్ల 95 లక్షల రూపాయలు అప్పుగా ఇచ్చినారు. అట్లాగే భద్రాచలం పేపరు మిల్లులో ప్రమోటర్సు 5 కోట్ల 15 లక్షల ఇన్ వెస్టు చేసినారు. కార్పొరేషను 1 కోటి 45 లక్షలు ఇన్ వెస్టు చేశారు. ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్సు 3 కోట్ల 30 లక్షలు అప్పుగా ఇచ్చినారు. ఆంధ్రప్రదేశ్ రేయన్స్ లిమిటెడ్‌లో కూడా టోటల్ కాస్టు 32 కోట్లు. దీంట్లో కార్పొరేషను షేరు 1 కోటి 17 లక్షలు, తరువాత సంస్థవారు 4 కోట్ల 25 లక్షలు మిగతాది అది అప్పులు రూపముగా వారికి దొరికింది. గోదావరి ప్లైవుడ్ లిమిటెడ్ వారు కూడా కార్పొరేషన్ షేర్ ఆఫ్ ఇన్ వెస్టుమెంటు 11 లక్షల 44 వేలు, తరువాత పార్టీ వారు 11 లక్షలు పెట్టినారు. నోఫా లిమిటెడ్ వారు—కార్పొరేషను 28 లక్షలు, పార్టీ వారు 68 లక్షలు 40 వేలు, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్సు 2 కోట్ల 30 లక్షలు ఇచ్చినారు.

శ్రీ పి. శ్రీరామమూర్తి (ఆముదాలవలస):—రెండు సంవత్సరముల క్రిందట శ్రీకాకుళం డిస్ట్రిక్టులో ఒక పేపరు మిల్లు స్థాపించాలని బడ్జెట్ డిస్కషనులో చూపించారు. అది మేజరు ఇండిస్ట్రీ క్రింద వస్తుందని అప్పుడు ఎక్స్‌ప్లెయిన్ చేయడం జరిగింది. ఇప్పుడు 5 ఇండస్ట్రీలలో శ్రీకాకుళం జిల్లా ఎలిమినేటు చేయడం జరిగింది. పొజిషన్ ఏమిటి? ముఖ్యమంత్రి దయచేసి చెబుతారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—అవి డీకెయిల్స్ ఇప్పుడు నా దగ్గర లేవు. ఇప్పుడు ఈ అయిదు గురించే నేను చెప్పాను.

శ్రీ సిహెచ్ కాళయ్య (కొత్తగూడెం):— వీటిలో కొన్ని అసిస్టెడ్ కొన్ని జాయింటు వెంచర్సు కంట్రోలు అని అన్నారు వీటిమీద మన స్టేటు—గవర్నమెంటు ఏ విధమైన సూపర్ విజన్ చేస్తుంది? కంట్రోలు చేస్తుంది? అసలు ఈ రిక్రూటుమెంటు పాలసీలో బ్యాక్‌వర్డు ఏరియాస్‌లో పెట్టాలి అని బోలెడు కన్‌సెషన్సు— ఫారెస్టు వుడ్ గాని, ఎలక్ట్రిసిటీగాని, లాండు ఎక్విజిషన్ చేసిగాని ఎన్నో కన్‌సెషన్సు ఇవ్వడంలో ఉద్దేశం ఏమిటంటే బ్యాక్‌వర్డు ఏరియాస్‌ని డెవలప్ చేయాలి అని, అక్కడ ఉండే గిరిజనులకుగాని, ఇతర వెనుకబడ్డజాతుల వారికిగాని రిక్రూటుమెంటులో ప్రాపర్ షేరు యివ్వాలనే ఉద్దేశము ఉన్నది. భద్రాచలం పేపరు బోర్డు అని ఖమ్మంజిల్లాలో పెట్టినదానిమీద రాష్ట్రప్రభుత్వం ఇక్కడ ఫ్యాక్టరీ అనేది ఒకటి ఉంది దానిని సూపర్ వైజు చేయాలి అని అనుకోవడంగాని అక్కడ ఏమి జరుగుతోందో చూడాలని రాష్ట్రప్రభుత్వం ఆలోచన చేస్తోందా? అక్కడ మినిమమ్ ఫైవు పెర్సంటు షెడ్యూల్డు ట్రయిబ్సుకి ఇవ్వవలసిన రిక్రూటుమెంటులో ఇంతవరకు 1 పర్సంటు కూడా చేయలేదు. నేను అక్కడ అఫీషియల్సుతో డిస్కస్ చేశాను. హరిజనులకి ఇవ్వవలసిన 14 పర్సంటులో 2 పర్సంటు కూడా రిక్రూటు చేయలేదు. మొత్తం షెడ్యూల్డు ఏరియా అయినప్పటికి పెర్సంటేజి లేదు. ఖమ్మం జిల్లావాసులకు పెర్సంటేజి లేదు. ఏ ఇండిస్ట్రీకి ఆ ఇండస్ట్రీ ముఖ్యంగా పెద్ద పెద్ద ప్రయివేటు ఇండస్ట్రీస్ మీరు ఎక్కడ చూచినా వారి వారి బంధువులను వారి వారికి ఉన్న ఇంటరెస్టెడ్

వారికి ఆయా గ్రామాలలో ఉండే పొలిటికల్ ఇంటరెస్టుతో పంచాలనో లేకపోతే ఇతర మోటివ్సుతో వీటి రిక్రూటుమెంట్సు చేయడానికి వీరికి సెటిల్ మెంట్సుగా ఫారమ్ చేయడానికే ఇవి ఉపయోగపడుతున్నాయి. భద్రాచలం పేపర్ బోర్డ్సు రిక్రూట్మెంటు విషయంలో ఇమిడియట్‌గా ఒక ఆఫీసరును పంపించి పరిశీలన చేయాలని ముఖ్యమంత్రిగారిని ఈ ఎసెంబ్లీ సమావేశము ముగిసేలోపల అక్కడ ఏ పద్ధతిలో జరుగుతోందో మాకు తెలియజేస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—పరిశ్రమలన్నిటిలోను ప్రపోర్షనేటుగా బోర్డాఫ్ డైరెక్టర్సులో మా డైరెక్టర్సు ఉంటారు. వారు ఈ విషయాలు అన్ని పర్యవేక్షణ చేస్తూ ఉంటారు. ఇప్పుడు గౌరవనీయ సభ్యులు చెప్పినట్లు రిక్రూటుమెంటు విషయంలో నేను భద్రాచలము నుంచి రిపోర్టు తెప్పించి తప్పకుండా చేస్తాను.

శ్రీ ఎం. ఓంకార్:— ఈ అసిస్టెడ్ అనే స్వభావము క్రింద వివరించబడ్డ పరిశ్రమలలో అనలు అసిస్టెడ్ అంటే ఏమిటి? దానిమీద గవర్నమెంటుకి ఏమేరకు ఎంత సూపర్ విజన్ ఉంది. వరంగల్లులోని ములుగు తాలూకాలో ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ రేయన్స్ లిమిటెడులో అక్కడ ఉద్యోగాల రిక్రూటుమెంటు పోలీసు అనేది ఏమైనా ఎడాప్ట్ చేశారా? స్థానికులకే ఉద్యోగాలు యిచ్చే విషయమై ఖచ్చిత మైన ఆదేశాలు ఎమైనా ఉన్నాయా? అందులో గిరిజనులకు హరిజనులకు ఏమైనా ప్రిఫరెన్సు ఇస్తూ ఆదేశాలు ఉన్నాయా? అట్లాగే ఇప్పుడు అది పల్ప్ ప్రొడ్యూసు చేసే స్టేజిలోనే ఉంది అది కాకుండా యారను కూడా ఉత్పత్తి చేసే స్టేజికి, ఫుల్ ఫ్లెడ్జిడ్ ఫ్యాక్టరీగా దీనిని డెవలప్ చేసేటటువంటి స్కీము ఉందా ? ఈ మొత్తము 5 ప్రాజెక్టులలో ఎంప్లాయిమెంటు పొటెన్షియాలిటి ఎంత ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—ఈ వివరాలులేవు. ఈ ప్రశ్నలో అవి ఉత్పన్నం కావు. అయినా గౌరవనీయ సభ్యులు చెప్పినట్లు, ఇదివరకు నేను మనవిచేసినట్లు ఆ వివరాలు అన్నీ తెప్పిస్తాను.

శ్రీ బి. మల్లీందర్‌రావు (సికింద్రాబాద్ కంటోన్‌మెంటు):—ఈ పరిశ్రమలకు ఏయే ఆర్థిక సంస్థలు ఏయే విధంగా ఇన్‌వెస్టు చేస్తున్నాయి? అవి ఎటువంటి లోన్సు ?

డా. ఎం. చెన్నారెడ్డి:— ఈక్విటీ డిపాజిట్స్

(L.A.Qs. Postponed from 19-3-1979)

Exemption from the provisions of Urban Ceilings act for Acquisition of House Sites to Poor.

314—

*2292-F: Sarvasri G. V. Anjaneya Sarma, L. Eswar Rao:— Will the Chief Minister be pleased to state:

(a) whether there is any proposal before the Government for giving a general exemption from the provisions of the Urban Ceiling Act to all proposals for acquisition of House sites to poor people;and

(b) if not, whether the Government has any intention to make such proposal?

డా. యం. చెన్నారెడ్డి :— (ఎ) లేదండీ.

(బి) లేదండీ.

(శ్రీ ఎం ఓంకార్ :—ఇప్పుడు ఎగ్జంప్షన్స్ ఇవ్వబడుతున్నాయి. ఎక్స్ట్రార్డినరీ కేసులలో ఎగ్జంప్షన్ తీసుకోబడుతూ వుంది. కాని డబ్బు యిచ్చి వైరవీ చేసుకునేవారికి ఎగ్జంప్షన్ దొరికిపోతూ ఉంది. నిజమైన పేదలకు దొరకడములేదు ఈ దృష్ట్యా ఎక్కడయినా హరిజనకాలనీలుగాని లేదా గిరిజనులకుగాని ఇళ్లు లేని వారికిగాని వారు ఇళ్ళు కట్టుకోడానికి మనకు ఇచ్చిన ప్రదేశాలలో అటువంటి ఎగ్జంప్షన్ ఏమైనా అర్బన్ సీలింగు నుంచి ఇవ్వడానికి ఒక ఖనరలు రూలు ఏమైనా ఎడాప్టు చేస్తారా ?

9 30 a.m.

డాక్టర్ ఎం చెన్నారెడ్డి:—అటువంటి కేసులల్లో సీలింగ్ లోన్ కోసం చేసే హరిజనులకు ఇళ్లు కట్టేవారు వుంటారు. వారికి కష్టం. వారి నెగోషియేట్ రేట్ ఎప్పటికి సీలింగ్ రేటు కంటె ఎక్కువ వుటుంది, కాని గవర్నమెంట్ సీలింగ్ రేట్‌లో తీసుకునే అవకాశం వున్నప్పుడు లాండ్ ఎక్విజిషన్ చేయకూడదు అని లేదు. చేయడానికి వీలు వుంది. లాండ్ అమ్మకోడానికి వీలు వుంది. కాని ఎగ్జమ్షన్‌కు కూడా వీలు వుంది. కాని ఇన్ ది ఇంటరెస్ట్ ఆఫ్ ది పూర్ పీపుల్ విల్లింగ్ తీసుకుని వచ్చిన సర్ ప్లస్ లాండ్‌కు 0 రూపాయలకు గజం అని వుంది. అంతకు మించిధర వస్తే బాగుండదు అని చెప్పి మేము ఎగ్జెంప్షన్ యివ్వము. ఒకవేళ సీలింగ్ లో రేటును వారు ఒప్పుకుంటే ఎగ్జంప్షన్ యివ్వడానికి యిబ్బంది వుండదు.

(శ్రీ యం. ఓంకార్ :— రేటు విషయానికి వచ్చినప్పుడు అసలు గవర్నమెంటుకు అక్వైర్ చేయడానికి డబ్బు లేదు. ఇదివరకు ఎక్వయిర్ చేసిన ల్యాండ్‌కే డబ్బు చెల్లించే స్థితిలో లేరు. కనుక కొద్దిగా ల్యాండ్‌ను పట్టణాలలో గాని పల్లెలలోగాని అక్వయిర్ చేయకూడదనే ధోరణిలో అక్కడ వుండే వాళ్లు వున్నారు. కాబట్టి మీకు అక్వయిర్ చేసి యిస్తారనే సమస్య లేదు ఇప్పటికే తెలిసో, తెలియకో ఏదో ఒక ధరకు కొనుక్కొని వున్నారు. అదే జీనియస్ కేసులలో అటువంటి వారికి ఎగ్జంప్షన్ దొరకడం లేదు. మోసం చేయగలిగిన వారికి ల్యాండ్ లార్డ్సుకు మాత్రం మీరు ఎగ్జంప్షన్ యిస్తున్నారు, డబ్బులు యిచ్చి, వైరవీలు చేసుకున్న వారికి ఎగ్జెంప్షన్ దొరుకుతుంది గత రెండు సంవత్సరాలుగా ఎన్ని ఎగ్జెంప్షన్‌లు జరిగాయో మీ కేసులు చూస్తే తెలిసిపోతుంది. దీని క్రింద పేదలకు లాభం కలిగే విధంగా ఏదైనా సడలింపు చేస్తారా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : —అధ్యక్షా ! ఎక్విజిషన్ చేసే క్వశ్చన్ లేదు. వారు అనేది పర్మిషను యివ్వడానికి. పర్మిషను యిచ్చేటప్పుడు లాండ్ టనర్‌కు లాభం అయ్యే పరిస్థితిలో ఎందుకు యివ్వాలంటున్నారో నాకు అర్థం కావడం లేదు. వారికి దొరకాలంటే, ఎక్సెస్ వుండి, వారి సర్ప్లస్ లాండ్ యాక్ట్ అములుచేయడంలో అది సుప్రీం కోర్టులో వుండి ది అగి సడలింపబడింది

అటువంటివన్నీ సీలింగ్ కేసెస్ చూసి, సీలింగ్ ప్రొసెస్ మీద వారికి యిచ్చేస్తారా, అటువంటి వారికి ప్రిఫరెన్సు యిచ్చే విషయం ఆలోచించవచ్చు.

Release of Naxalite Prisoners

315—

*3930-(F).-Sri Ch. Rajeswara Rao :—Will the Chief Minister be pleased to state;

(a) whether the State Government are strictly adhering to its proclaimed policy of releasing the Naxalite Prisoners who are languishing in different jails of our State;

(b) if so, the names of the prisoners who were released and the dates of their release;

(c) the number of the prisoners who are eligible for the release but are not released; and

(d) the reasons for their continued detention?

Dr. M. Channa Reddy :—

(a) The State Government have been following the guidelines issued by the Government of India in the matter of premature release of Naxalite/Extremist prisoners except where the public interest and the security of the State are concerned;

(b) The following 17 were released on the dates noted against each :

	Name		Date of Release
1.	Sri K. Mukhyalingam	..	12—6—1977
2.	Sri Hemachandra Panigrahi	..	,,
3.	Sri P. Polaiah	..	,,
4.	Sri R. Tatalu	..	,,
5.	Sri M. Kanakaiah	..	,,
6.	Sri M. Latchanna	..	,,
7.	Sri B. Anand	..	,,
8.	Sri G. Pydiah	..	,,
9.	Sri Arika Dowzara	..	,,
10.	Sri P. Laxminarayana	..	,,
11.	Sri S. Balima	..	,,
12.	Sri K. Sunkanna	..	,,
13.	Sri Nimmaka Kistayya	..	,,
14.	Sri Biddika Mangayya	..	,,
15.	Nammuka Sukkaiah	..	,,
16.	Sri Mutika Karuvayya	..	,,
17.	Sri Kurangi Chakrapani	..	1—9—1978

(c) Seven (7) Sir.

(d) The release of these 7 has not been considered desirable in puhlic interest and also in view of the fact that they have been convicted for previous offences.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :—మన రాష్ట్రంలో జైళ్ళలో వున్న నక్సలైట్ల సంఖ్య ఎంత ? వారిలో వేరు వేరు గ్రూపులు 5, 6 వరకు వున్నాయి వీరిలో వాయిలెన్సు చేసేవారు ఒకే గ్రూపువారు లింపియాలో గ్రూపు అని చెబుతున్నారు. వారిని తప్ప మిగతా గ్రూపులవారిని వదలివేస్తే నష్టం లేదు కదా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి :— మొత్తం సంఖ్య నా దగ్గర లేదు ఏ గ్రూపు వాయిలెన్సో ఏ గ్రూపు కాదో ఆ సంగతి గౌరవ సభ్యులకు తెలుసునేమో కాని వీరందరూ అవసరమైనప్పుడు వాయిలెన్సు చేస్తూనే వుంటారనేది ప్రభుత్వం యొక్క అనుభవం. అందుకని ఆ విధంగా మిగతా వారందరినీ వదలిపెట్టే సమస్య లేదు.

శ్రీ ఎన్. ఎస్. ఎన్, రెడ్డి :—ప్రశ్నలో చాలా స్పష్టంగా వుంది. ఏ రకమైనవారు ఎంతమంది వున్నారు అంటే నా దగ్గర ఆ సంఖ్య లేదు అని ముఖ్యమంత్రిగారన్నారు. ఎందుకు లేదు ? ప్రశ్న వేసి చాలా కాలమైంది. కాబట్టి ముఖ్యమంత్రిగారు ఆ సంఖ్య తప్పకుండా చెప్పవలసింది. ఈ సభలో వారు ఇన్ఫర్మేషను తెప్పించలేకపోయినా మరోసారైనా ఈ సభకు తెలియజేస్తారా అని అడుగుతున్నాను,

డాక్టర్ యం. చెన్నారెడ్డి :— ప్రశ్నను చాలా క్లియర్‌గా వుంది. అందులో ఏ. బి సి. డి. లు నాలుగు భాగాలు వున్నాయి. టోటల్ సంఖ్య లేదు.

శ్రీ పి. శ్రీరామమూర్తి.—అధ్యక్షా, కాన్సిరెసీ కేసులలో చాలా కాలం వుండి యింతవరకు కూడా చార్జిషీటు దాఖలు కానటువంటి ఖైదీలు వున్నారు. 69 నుంచి కూడా ఇంతవరకూ అంటే 10 సంవత్సరాలపాటు వున్నవాళ్ళు వున్నారు. కాన్సిరెసీ కేసులలో ఈ రోజు వరకు కూడా చార్జి షీటు దాఖలు కాకుండా జైళ్లలో వున్నారు 10 సంవత్సరాలు దాటిపోయింది కాబట్టి ఇటు వంటి హింసాత్మక చర్యలు ఇకముందు చేయను అని వారు ఓత్ తీసుకుంటే వారిని విడిచిపెడతారా?

డాక్టర్ యం. చెన్నారెడ్డి— అధ్యక్షా, ఇన్నేళ్ళు చార్జిషీటు లేకుండా వున్నటు వంటి కేసులు నాకు తెలియదు. అయినా ఇన్ఫర్మేషన్ కనుక్కుంటాను.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి:— విడుదలకు అర్హులైన వారు కూడా ఇంకా చాలా మంది వున్నారు. కాబట్టి దాని గురించి ప్రభుత్వం వెంటనే ఆలోచించి విడుదల చేసేందుకు ప్రయత్నం చేస్తారా?

డాక్టర్ యం చెన్నారెడ్డి:—అర్హులైన వారిని తప్పకుండా విడిచిపెడతాం

Written Answers to Questions.

Construction of a Bund on the River Flowing Near Momidi Village

1—

2280 (H) Q.—Sri Nallapareddi Sreenivasul Reddi:— Will the Chief Minister be pleased to state:

(a) the estimated cost for the construction of a bund on the river flowing near Momidi village, Nellore district to protect the said village from inundation:

(b) whether it is a fact that tenders invited once, have been cancelled;

(c) if so, the reasons therefor;

(d) whether tenders were invited for second time again;

(e) whether it is also a fact that the second tender was withdrawn;

(f) if so, the reasons therefor;

(g) the person to whom the said work was entrusted, and

(h) the higher rate at which it was entrusted?

A.—

(a) The estimated cost is Rs. 2.74 lakhs.

(b) Yes, Sir.

Sri S. Jaipal Reddy:—I have one submission to make that I am afraid the Speaker is mistaking the discussion now for discussion under rule 67. We have so far discussed the rule position only. We have not discussed the issue, Under Rule 67, the Speaker may allow us to express our views and after listening to us he may give a ruling.

Mr. Deputy Speaker:— That is exactly what I am doing.

Sri G Latchanna:—That is not being done. The Chair has wholly restricted the Members not to go into the merits of the issue.

Mr. Deputy Speaker:— Earlier.

Sri G. Latchanna:— Not earlier. That is continuing. Neither myself nor any other member, as far as my knowledge goes, has dealt with the merits of the issue. We are only discussing the possibility of allowing this Motion under Rule 63. We have not gone into the merits of the issue.

Mr. Deputy Speaker:— That is why I wanted to know your views because this cannot be a regular convention here. I am sorry we cannot deviate from the agenda which is already here.

(Many members form the Opposition stood up and interrupted at this stage)

Sri S. Jaipal Reddy:— Rule 63 is meant to enable the House o depart from the main agenda under such circumstance. The questio is whether such circumstance warranting the departure of the agend exists or not. According to us the circumstance that warrant the departure of the agenda exists in abundance. Therefore, we wan the motion to be discussed.

Mr. Deputy Speaker:— I am also equally interested. People also should know about the action taken by the Government. But at the same time, it is very much necessary that instead of going in for adjournment, the samething can be served by some other way. I do not want to create a convention wherein any firing or any lathicharge cannot be a part of the adjournment motion.

Sri M Venkaiah Naidu:— The hon'ble Speaker has set a convention in Ramijabee case.

Mr. Deputy Speaker:— That was not allowed under adjournment motion.

Sri S. Jaipal Reddy:— Let me clarify. The point is this. Earlier under the Rules, whenever a partigular matter warrants urgent discussion we used to have discussion under Rule 67, after detailed discussion in the matter and after eliciting statement from the Government, the Chair used to disallow the motion. The same practice can be resorted to. It is not a convention. It is a rule. It is Rule 67. Sir, here, we have taken an adjournment motion on the matter of police firing which led to the death of one person. What happened on Friday was that Mr. Janardhana Reddy merely wanted to know as to what happened. The Government also did not have full or ready information. No statement could be made by the Government because no motion has been raised. The only motion raised in under rule 53 Therefore, under Rule 44, that motion under Rule 33, discussion must take place before you disallow the adjournment motion. Ultimately you are at liberty to disallow the motion but discussion must precede. That is exactly the point we want to make.

(శ్రీ) గౌతు లచ్చన్న:—నాకు తెలిసినంవరకు తమ దృష్టికి ఒక క్లారిఫికేషన్ మనవిచేస్తాను. ఒకే సబ్జెక్ట్ మీద ఒకరు 329 నోటీసు యిచ్చారు ఒకరు రూలు 53 క్రింద నోటీసు యిచ్చారు. 53 రూలు క్రింద వెంటనే ఆనాటి ఎజండాను వాయిదా వేసి ఫలానా విషయాన్ని చర్చకు తీసుకోవాలి అని. 10.0 a.m.

Mr. Deputy Speaker:—If the Chair premits, than the matter can be raised. The Motion under 329 is pending now.

(శ్రీ) గౌతు లచ్చన్న:—రూలు 53ని డిస్పోజ్ ఆఫ్ చేయకుండా 329 పెండింగ్‌లో వుంది అంటే? 53ని డిస్మిస్ చేశారా? చేయకుండా 329 గురించి మాట్లాడడం సబబు కాదు. రూలు 53ని డిస్మిస్ చేసి 329 పెండింగ్ వుంది అంటే అర్థము వుంది. రూలు 53 నాటి ఎజండాను వాయిదా వేసి ఫలానా విషయాన్ని చర్చించాలనే.

Mr. Deputy Speaker:—The Chair has to give the permission to raise the matter. The consent of the Speaker should be there. There is a saving provision.

శ్రీ గౌతు లచ్చన్న:—రూలు 63 ని డిస్మిస్ చేయకుండా 329 గురించి పర్సంగించడం సబబు కాదని నా మనవి.

Sri S. Jaipal Reddy:—Rule 67 says.... (1) The Speaker, if he gives consent under rule 63 and holds that the motion proposed to be discussed is in order shall, after the questions and before the list of business is entered upon call the member concerned who shall raise in his place and ask for leave to more the adjonrnment of the Assembly. Therefore, it takes clear precedent over Rule 329.

Mr. Deputy Speaker:—Provided if the Speaker permits.

Sri S. Jaipal Reddy:—Let us now discuss about Speaker's consent. It is automatic if the conditions under Rule 65 and 63 are fulfilled all the conditions mentioned under Rule 65.

Mr. Deputy Speaker:—There are also certain other Members in the House. I cannot over ride without the consent of the House. I cannot allow the Adjournment Motion.

Sri S. Jaipal Reddy:—We have tabled the adjournment Motion and it is our right to speak on this.

Mr. Deputy Speaker:—Rights of other Members are also to be seen.

Sri G. Latchanna.—Let them also give notice of adjournment notice.

శ్రీ పి. సుందరయ్య:— ఇష్యూ యొక్క ఇంపార్టెన్స్‌ని బట్టి అడ్జర్న్ మెంటు మోషన్ యిస్తారు. అడ్జర్న మెంటు మోషను అంటే మిగతా బిజినెస్ అంతా ప్రక్కకు పెట్టి దీని ప్రాముఖ్యత యివ్వాలి. ఇది ముందు వస్తుంది. దీనికి ప్రిసిడెన్సు వస్తుంది. ప్రిసిడెన్సు అయినప్పుడు స్పీకర్ గారు దీనికి పెర్మిషను యిస్తారా లేదా అనేది జనరల్ రూల్ వున్నప్పటికికూడ the Speaker is bound by certain other Rules, also. స్పీకర్ గారు తనకు సర్వాధికారాలు వున్నాయి. తన యిష్టము వచ్చినట్లు చేస్తాను అంటే ఈ రూల్సుఆవసరంలేదు. The Speaker is invested with full powers to suspend all the rules of procedure with the consent of the House. నార్మల్ గా ఎక్స్‌ర్‌సైజు చేయవలసినదికాదు. అడ్జర్న మెంటు మోషను మీకు ఇచ్చారు. దానికి వున్న రెస్ట్రిక్షన్సు ఏమిటి? ఇది పబ్లిక్ ఇంపార్టెన్స్ అవునా కాదా, మిగతా బిజినెస్ కంటె ప్రిసిడెన్సు యివ్వాలా లేదా అనేది చూడాలి. మెంబర్స్ ఫీల్ అవుతారు. మీరు అంగీకరించకపోవచ్చు మీరు రూలింగుని బట్టి హౌస్ పోనవసరంలేదు. మెజారిటీ అంగీకరించినా మినిమమ్ నంబర్ ఆఫ్ మెంబర్స్ లేచి నిలబడితే అది కన్సిడర్ చేసినట్లు అవుతుంది అప్పుడు ఆ బాధ్యతను హౌస్ మీద నెట్టివేయవచ్చును. మినిమమ్ నంబర్ ఆఫ్ మెంబర్సు సపోర్టు చేస్తున్నప్పుడు స్పీకర్ గారు రూల్ ఔట్ చేయకూడదు.

Normally, the Speaker should not rule it cut. If the Members ask the Speaker to do in certain fashion, the Speaker is bound to accept అనడం లేదు. డిస్కషన్ మీకు యిచ్చినప్పుడు సభ్యులకు అవకాశము యిచ్చి తరువాత మీరు రూల్ ఔట్ చేయవచ్చు. Even if this is not in order, if you feel that this matter is of urgent public importance and it should have precedence over other things, you have to take vote of the House. ప్రతిపక్ష సభ్యులు 70, 80 లేకపోయినా మినిమమ్ కోరుతున్నప్పుడు సీరియస్ మేటర్ అయినపుడు ఎలా చేయడమనేది సాంప్రదాయంగా వుండాలి. అక్కడ జరిగిన ఫైరింగులో ఒకరే చనిపోయివుండవచ్చు. దానిలో చాల కాంప్లికేషన్సు వున్నాయి. అనేక ఫైరింగ్సు జరుగుతూ వుంటాయి, నలుగురు చస్తారు. ఒక ప్రత్యేక పరిస్థితులలో జరిగింది అని మేము అనుకొంటున్నాము. ప్రభుత్వము దానిని అంగీకరించకపోవచ్చు. ఇన్ఫర్మేషన్ వచ్చినపుడు మైనారిటీ పార్టీల హక్కును కాపాడడానికి ఓటు తీసుకుంటే మేము 80 మంది లేచి నిలబడితే తప్పకుండా మీరు చర్చించడానికి పెర్మిషన్ యివ్వవలసి వస్తుంది. ఒకరు చనిపోయారు కాబట్టి అడ్జర్న్ మెంటు మోషన్‌కి పెర్మిషన్ యివ్వకపోతే ఎంతమంది చనిపోతే అడ్జర్న్ మెంటు మోషన్ మూవ్ చేయవచ్చుననేది చెప్పాలి. అది మా ఫర్దర్ గైడెన్స్ కింద వుంటుంది. లెక్కనుబట్టి కాదు. అందువల్ల దీనిమీద యాజిటేషన్ బిల్డప్ చేయడం కన్న సభ్యులకు అవకాశము యివ్వడం, దానిపైన ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటున్నది చెప్పడం అవసరం. దాన్నిబట్టి ఆఫిసర్స్, ప్రజలు తమ బాధ్యతను తెలుసుకొనడానికి అవకాశం వుంటుంది. ఇది చివరకు తుపాను బాధితులకు సహాయ పడకుండా రాజకీయ సమస్యగా తయారయే ప్రమాదం వుంది కనుక దానిని దృష్టిలో పెట్టుకొని తమరు రెండుగంటలు ఎడ్జర్న్ చేసి ఇది చర్చించటానికి అవకాశం ఇవ్వాలని నా అభిప్రాయం.

(శ్రీ గౌతు లచ్చన్న:— అధ్యక్షా, తమరు అనుమతి స్తే రూల్ 67 క్రింద మెరిట్స్. ది మెరిట్స్ తమకు వివరంగా చెబుతాను. అది విన్న తరువాత తమరు రూలింగ్ ఇవ్వవచ్చును. ప్రత్యేకంగా నెల్లూరు జిల్లాలో ప్రభుత్వం ప్రకటించిన సహాయ కార్యక్రమాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రులు, పార్టిజన్ తత్వాలు మీద జరుగుతున్నాయి రైతాంగాన్ని నిర్లక్ష్యం చేశారు, కనుక రైతుల అసంతృప్తిని ప్రకటించటానికి అన్ని పార్టీలవారు కార్యాచరణ సంఘంగా... 10-20 a.m.

Sri K. Venkatramaiah:— I want to know whether the Adjournment Motion was admitted or not because the leader of the Opposition was allowed to speak on this.

Mr. Deputy Speaker:— I have not admitted the Motion. I am unaware of certain things and for my convenience, he wanted to throw more light on the matter. The Government will also make its statement and then, I will give my ruling after hearing both the sides.

శ్రీ గౌతు లచ్చన్న:— రైతులపట్ల చూపుతున్న నిర్లక్ష్య భావానికి ప్రభుత్వముపై అసమ్మతి ప్రకటించటానికి అన్ని పార్టీల వారూ కార్యాచరణ సంఘాన్ని ఏర్పాటు చేసుకుని మొన్న 15వ తేదీన నెల్లూరు జిల్లాలో బంద్ ప్రకటించిన సంగతి తమకూ, ప్రజానీకానికీ పత్రికల ద్వారా తెలిసినదే. ప్రత్యేకంగా 15 వ తేది మాత్రం చాలా ఉన్నత స్థాయిలో ఉదాత్తమైన పద్ధతిలో అఖిల పక్ష కార్యాచరణ సంఘంవారు శాంతియుతంగా, జయప్రదంగా బంద్ కార్యక్రమం నిర్వహించారు అన్న సంగతి పత్రికల ద్వారా చదువుకున్నాము. కాని దురదృష్టవశాత్తూ కావలిలో దుస్సంఘటన జరిగింది. నేను అక్కడకు వెళ్లి స్వయంగా చూసిన తరువాత, తెలుసుకున్న తరువాత అక్కడ కాల్పులు జరపటానికి ఏవిధంగా పరిశీలించినా సరైన కారణం కనబడలేదు. నేను 16 వ తేదీ రాత్రి పదిన్నర గంటలకు అక్కడకు చేరుకున్నాను. 17 వ తేది ఉదయం సబ్ కలెక్టరును, డి.ఎస్.పి. ని కలుసుకున్నాను రాళ్ళదెబ్బలు తగిలి ఇంట్లోనే వున్న తహసిల్దారు ఇంటికి వెళ్ళి వారిని కూడా చూశాను. స్థానిక నాయకులను కలిసి సంగతులు తెలుసుకుందామనుకున్నాను కాని వారు గ్రామంలో లేరు.

Sri G. Sundara Ramaiah (Alluru):— Hallo Sir, point of order Sir.

Sri M. Venkaiah Naidu:— Point of order over point of order Can anybody address the Chair by "Hallo".

Mr. Dy. Speaker— No. That is improper.

Sri G. Sundararamaiah—You have allowed to throw more light on the subject. But to go in to the merits of the case, is it throwing more light? He is initiating discussion.

Mr. Deputy Speaker:—No discussion is allowed. I want to know the subject matter. I have allowed the Leader of the Opposition to speak for my convenience-

శ్రీ గౌతు లచ్చన్న:— నేను మనవి చేసేది - తరువాత ఆర్. డి. వో. ఆఫీసుకు వెళ్ళాను. అక్కడ జరిగిన సంఘటన పరిస్థితి చూశాను. నాకు తెలిసిన సంగతుల బట్టి ఉదయం 7 గంటలకు అఖిల పక్ష కార్యాచరణ సంఘానికి చెందిన నాయకులు ఎమ్.ఎల్.సి. మాధవరెడ్డిగారు. ఎక్స్ఎమ్.ఎల్.ఎ. కొండలరావు గారు, స్థానిక నాయకులు అయ్యపురెడ్డిగారు, సి.పి.యం.కు చెందిన గడేశంగారు, సి.పి.ఐ. నాయకులు అంతా ఆర్.డి.వో. ఆఫీసుకు వెళ్ళారు. ఆ సమయంలో ఆర్.డి.వో. ఆఫీసులోనే వున్నారు. వారిని స్వయంగా కలుసుకుని మేము బంద్ ప్రకటించాము. మీరు దయచేసి కార్యాలయం మూసివేసే మంచిది అని వీరంతా చెప్పినప్పుడు మూయటానికి వీలులేదని వారు తెల్పారు. మేము గొడవ లేకుండా ప్రశాంతంగా జరపాలని అనుకుంటున్నాము. మీరు కూడా మాతో సహకరిస్తే ప్రశాంతంగా జరుగుతుంది. రెండుప్పావులో ఈ కార్యక్రమం ముగుస్తుంది అంటే గొడవ వస్తే లా అండ్ ఆర్డర్ ఎలా మైన్టైన్ చేయాలో నాకు తెలుసు అని ఆర్.డి.వో. తెల్పారట. చివరకు ఆఫీసులో వున్న వారిని బయటకు రండి అని

మీరు అనకండి, మీరు ప్రశాంతంగా వరండాలో కూర్చుని పికెటింగ్ జరపండి, అంతే చానికి వీరు ఒప్పుకొని లోపలకు మాత్రం ఇక ఎవరు వచ్చినా నంపము అని అన్నారు, అలా ఉభయులూ ఒక అంగీకారానికి వచ్చారు. ఉదయం పదిన్నర వరకూ ప్రశాంతంగా జరిగింది. పదిన్నరవరకూ ఆర్.డి.వో. ఆఫీసు మేనేజరు, క్లర్క్ వచ్చి లోపలకు వెళ్లటానికి ప్రయత్నించినప్పుడు వీరు అడ్డుపడి వెళ్ళటానికి వీలులేదన్నారట. వారిద్దరు వెనుక కాంపౌండ్ గోడ దాటి లోపలకు పరిగెత్తుకుంటూ వెళ్ళారట. వీరంతా ఆర్.డి.ఒ.ను కలసి వారిద్దరూ దొడ్డి త్రోవలో ప్రవేశించారు, వారిద్దరినూ బయటకు పంపండి అంటే వారు ప్రిస్టేజ్‌గా తీసుకుని వారిని బయటకు పంపడానికి వీలు లేదు అన్నారట. మీకు ప్రిస్టేజ్ వుంటే మాకు మాత్రం ప్రిస్టేజ్ లేదా అని 10-30 a.m. వారిద్దరూ బయటకు రావాలని పట్టుపట్టారట. నినాదాలు చేశారు ఆర్.డి.ఓ. ఆఫీసు ప్రక్కనే తహసిల్దారు ఆఫీసు వుంది. వీరు నినాదాలు చేస్తూ వుండగానే ఆర్.డి.ఓ. తహసిల్దారుకు కబురుచేసి పిలిపించారు. తహసిల్దారు ఆర్.డి.ఓ. ఆఫీసుకు రావడం ప్రజలంతా చూశారు. వారు వచ్చిన తరువాత 144 సెక్షను నోటీసు మీద సంతకం పెట్టమన్నారట. వారిచేత సంతకం పెట్టించుకున్నారు. మొత్తం పికెటర్సు అందరు తూర్పు దిశగా వున్న వరండాలో దక్షిణ దిశగా వున్న వరండాలో వున్నారు. వారందరు ఆ యిద్దరిని బయటకు పంపించాలని నినాదాలు యిస్తున్నారు.

Sri M. Venkaiah Naidu:— When the leader of the opposition is submitting the Chief Minister or anybody not hearing at all his submission. They are all discussing something.

Mr. Deputy Speaker: It is for my benefit I have asked him to explain.

(శ్రీ జి లచ్చన్న:— వారు వినవద్దని కూడ చెప్పండి. ముఖ్యమంత్రిగారు మిగతా మంత్రులు వినవలసిన అవసరం లేదని రూలింగు యిస్తే బాగుంటుంది.

Mr. Deputy Speaker:—I am sorry. It is not a ruling.

(శ్రీ జి. లచ్చన్న:— తహసిల్దారుగారు వచ్చిన తరువాత 144 ప్రకటించాము అని డి.ఎస్.పి. గారు చెప్పారు. కాని అక్కడ ఉన్న నాయకులు ఎవరు కూడ 144 ప్రకటించింది మా చెవులతో వినలేదని అంటారు. మొత్తం మీద తహసిల్దారు వచ్చిన తరువాత రెండు మూడు నిమిషాల్లో లాఠీచార్జి ప్రారంభించారు. ఈ విధంగా జరుగుతుందని ప్రజలకు ఎవరికి ఆలోచన లేనందున వారందరు దిగ్భ్రాంతి చెంది పటాపంచలై పరుగిడి వెళ్లారు.

(శ్రీ డి. మునుస్వామి (కొడుమూరు):— పాయింటు ఆఫ్ ఆర్డరు సర్. ఒక విషయం గురించి ఇక్కడ సీరియస్‌గా చర్చ జరుగుతున్నప్పుడు లీడర్ ఆఫ్ ది హౌస్ ఉంటే బాగుంటుంది.

Dr. M. Channa Reddy:—I don't know why they got that wrong impression. I am definitely hearing.

Sri D. Munuswamy:—You are discussing with the colleagues

(శ్రీ జి. లచ్చన్న:— ముఖ్యమంత్రిగారు వినలేని చెప్పడానికి ఎవరికి అవకాశం లేదు ముఖ్యమంత్రిగారు అష్టవధానం చేస్తారని తెలుసు. ఒక ప్రక్క వింటూ వుంటారు, మరో ప్రక్క చూస్తూ వుంటారు.

10-30 a.m. డాక్టరు యస్ చెన్నారెడ్డి :—అది చాలా నిజం.

(శ్రీ జి. లచ్చన్న:—అష్టవధానం చేస్తూ ఏ పని అయినా చేయగలరనేదికూడ నిజం. సభలో ఆర్డర్ మేంటేన్ చేయమని సభ్యులు కోరారు. ముఖ్య మంత్రిగారి ప్రక్కన యిద్దరు నిలబడి మాట్లాడడం సభా సాంప్రదాయం కాదని తమదృష్టికి తెచ్చాను. 144 పెట్టామని అక్కడ డిఫెన్సుగా చెబుతున్నారు. తహసిల్దారును పిలిపించవలసిన అవసరం ఎందుకు వచ్చింది ? తహసిల్దారు తన ఆఫీసువద్ద జరుగుతున్న ధర్నాను ప్రశాంతంగా కాపాడుకుంటున్నారు 144 సెక్షను విధించడానికి లాఠీ ఛార్జి చేయమని చెప్పడానికి, తుపాకులు కాల్పించడానికి ఆర్.డి.ఓ కు అధికారాలు లేవనీ ఎవరూ అనలేరు. ప్రశాంత వాతావరణములో కాపాడుకుంటున్న తహసిల్దారును పిలిపించి వెంటనే లాఠీచార్జి చేశారు. గేట్ అవతలికి జనాన్ని తరిమి కొట్టారు. తరువాత రాళ్ళు, రప్పలు వగైరా వచ్చాయి. రాళ్ళు, రప్పలు వచ్చాయని వెంటనే తుపాకుల కాల్పులు ప్రారంభం అయినాయి. గాలిలోకి కాల్చామని ఒకమాట చెబుతున్నారు. అధ్యక్షా, తమరు వెళ్ళిచూస్తే తెలుస్తుంది ఆ వరండాకు రూఫ్ ఉంది. డి.ఎస్.పి గారు ఆ వరండానుండి కాల్చామంటున్నారు. ఆరు రౌండ్లు కాల్చారు. ఆ వరండాలోనుండి గాలిలోకి కాల్చడానికి వీలు లేదు. నిజంగా గాలిలోకి కాల్చి వుంటే పెంకులు పోయి వుండేవి. చూట్టూ రూఫ్ వుంది. గాలిలోకి కాల్చే సందర్భం లేదు. నిజంగా గాలిలోకి కాల్చి వుంటే పెంకులు పోయి వుండేవి. చుట్టూ రూఫ్ వుంది. గాలిలోకి కాల్చే సందర్భం లేదు. డి.ఎస్.పి నాకు ఒక టెలిఫోను స్థంభాన్ని చూపించారు. ఆ స్థంభానికి రెండు కన్నాలు పడి వున్నవి. వరండానుండి కాల్చిన గుండు ఆ టెలిఫోను స్థంభానికి రెండు రంధ్రాలు చేసుకొని వెళ్ళి స్థంభం వెనకాల నిలబడివున్న రైతు శేషాద్రిరెడ్డికి దెబ్బతగిలి పడిపోయాడు అంటారు. మామూలు జనాన్ని చెదరగొట్టడానికి కాల్పులు చేసేప్పుడు నాకు తెలిసినంతవరకు రవ్వలాంటిదానిని ఉపయోగిస్తారుగాని అడవిలో జంతువులను వేటాడే గుండ్లను, తూటాలను యిక్కడ ఉపయోగించారు. అది నిజమా అబద్ధమా వెరిఫై చేయవలసి వుంది ఒక కన్నం చిన్నదిగా వుంది, రెండవది పెద్దదిగా వుంది. అవి ఎంతవరకు నిజమో, దాని గురించి ఒక కన్నం తయారు చేశారని చెప్పడానికి నాకేమీ ఆధారాలు లేవు కాని గుండు స్థంభాన్ని రెండు ప్రక్కల రంధ్రాలు చేసుకొని మనిషిని చంపింది. ఆ మనిషికి చెంపమీద దెబ్బ తగిలివుంది. పెచ్చు భాగం కూడా క్రింద పడిపోయింది. చనిపోయినవానికి సుమారు 40 నిమిషాల వరకు పట్టు ఎయిడ్ యివ్వాలనే ఆలోచన ఎవరికిరాలేదు. కొండప్పనాయుడు అనే ఎం.ఎల్.సి. కార్యాచరణ సమితి నాయకుడు, ఆయన వెళ్ళి, ఆసుపత్రికి

తీసుకువెళ్ళి మందు యిప్పించండి, తరువాత ఎంతమందిని అయినా చంపండి అంటే అప్పుడు అక్కడ పడివున్న అతనిని 40 నిమిషాల తరువాత తీసుకుపోదామంటే చనిపోయి వున్నాడు. తిన్నగా నెల్లూరు పంపించారు. ఈ విధంగా ప్రిస్టేజ్ అనే సమస్యమీద అక్కడ వున్న ఆఫీసర్లు డి.ఎస్ పి.గాని, ఆర్.డి.ఓ గాని మా ప్రిస్టేజ్ చూపిస్తాం, లా అండ్ ఆర్డరు మేము మేంటేన్ చేయగలము, చూపిస్తాం అనే పంతం మీద జరిగినటువంటి సంఘటన యిది అని మనవి చేస్తున్నాను. అందువల్ల మెజిస్టీరియల్ ఎంక్వయిరీ వల్ల న్యాయం జరుగదు. మరుసటి రోజున అతనికి దహన సంస్కారం చేయడానికి 5 కిలోమీటర్ల దూరములో వున్న దొరవం అనే గ్రామం తీసుకువెడితే—అది చిన్న పల్లెటూరు, అక్కడ గవర్నమెంట్ ఆఫీసు అనేది లేదు, గవర్నమెంటు ప్రతినిధులు అని చెప్పుకుంటే వి. యం.. వి కె. తప్ప ఎవరూ లేరు—అక్కడికి 7 లారీల ఏ. ఆర్, పోలీసును తీసుకువెళ్ళి పహారా వుంచారు. దీనిబట్టి ప్రజలను భయపెట్టి మేము లొంగదీసుకోవాలనే దురుద్దేశము అక్కడి అడ్మినిస్ట్రేషనుకు లేదని చెప్పగలరా అని అడుగుతున్నాను. పల్లెటూళ్ళో దహనసంస్కారం చేసుకుంటుంటే 7 లారీల పోలీసులను పంపి బందోబస్తు చేయవలసిన అవసరం ఎందుకు వచ్చింది? నావద్ద ఆధారాలు లేవు గాని యింకొక విషయం, ఏమైనా సరే మీరు ఆఫీసు మూయడానికి వీలు లేదని స్థానిక ఎం.ఎల్.ఎ. ఆదేశాలు యిచ్చారని ఒక మాట చెబుతున్నారు. నిజానిజాలు విచారణ మీద తెలియాలి తప్ప నావద్ద ఆధారాలు లేవు ఆ ఎం ఎల్ ఎ. ను కలుసుకుందామంటే వూరులో లేరు. దీని మీద జ్యుడీషియల్ ఎంక్వయిరీ చేయాలి. చనిపోయినతను వారం రోజుల క్రింద అన్నదమ్ములతో తగాదాపడి పెండ్లికి పోయి వస్తూ సరాసరి ధర్నా కార్యక్రమం ఎలావుంటుందో చూద్దాము అని వచ్చిన యువకుడు. ఆయనకు యిద్దరు పిల్లలు నేను వెళ్లేవరకు ఎక్స్‌గ్రేషియా పేమెంటు జరుగ లేదు, ఏమి జరుపదలచుకున్నదీ. యీ ప్రభుత్వ వుద్దేశము ఏమిటో తెలియదు మొత్తంమీద అక్కడ వున్న వాతావరణం చూస్తే టెన్షన్‌గా వుంది. ఏ మాత్రం దౌర్జన్య సూచనలు ప్రజలనుండి లేకుండా ప్రజల మీద లారీచార్జి చేసి రెచ్చగొట్టారు. ముఖ్య మంత్రిగారు జిల్లా కలక్టరు నుండి వచ్చిన రిపోర్టు చెప్పవచ్చు. ముఖ్యమంత్రిగారికి వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. తెలంగాణ ఉద్యమములో యిటువంటి సంఘటనల మీద ఆయన చెప్పినటువంటి స్టేటుమెంట్సు, చేసిన వాదన జ్ఞాపకం చేసుకోవాలని మనవి చేస్తున్నాను. అప్పుడు పోలీసు ఫైరింగు జరిగినప్పుడు జ్యుడీషియల్ ఎంక్వయిరీ చేస్తారా లేదా చేయకపోతే గవర్నమెంటు ఆఫీసులను కాల్చండి అని చెప్పగలిగినటువంటి వ్యక్తి యీనాడు మనకు ముఖ్యమంత్రిగా వున్నారు. నేను ఇప్పుడు గవర్నమెంటు ఆఫీసులను కాల్చమని చెప్పడం కాదు ఒక అమాయక రైతు చనిపోవడం జరిగింది. జ్యుడీషియల్ ఎంక్వయిరీ చేయమని కోరుతున్నాను.

Sri A. Veerappa:—You have allowed the discussion. Why he is narrating the whole story.

(Interruption)

Sri M. Venkaiah Naidu:—They forget the past very easily

డాక్టర్ యం. చెన్నారెడ్డి:— అధ్యక్షా, నా నోటిలో ఏదైనా మాట లచ్చన్నగారు పెట్టడానికి అనవసరంగా ప్రయత్నం చేయవద్దు.

శ్రీ జి. లచ్చన్న:— అనవసరంగా కాదు. ఆనాటి పత్రికల కటింగ్సు తీస్తే మీకు కనబడుతుంది. ఒకరి నోటిలో ఒకరు మాట పెడితే వుండదు. ఆనాటి పత్రికలు తీస్తే అర్థము అవుతుంది.

Mr. Deputy Speaker:— Let us not mention the cuttings of the Press here.

Sri G. Latchanna:— Why?

Mr. Deputy Speaker:—I am sorry, I can't permit it.

Sri G. Latchanna:—Why should you not permit? It is my right. జ్యుడీషియల్ ఎంక్వయిరీకి ఒప్పుకోమని చెప్పడానికి యీ మాటలు చెబుతున్నాను. అందువల్ల చెప్పకూడదనే సమస్య లేదు. జ్యుడీషియల్ ఎంక్వయిరీ జరిపించండి జుడీషియల్ ఎంక్వయిరీ జరపండి. ఒక అమాయకుడైన రైతు చనిపోవడం జరిగింది. మేము ఈ అడ్జరన్ మెంట్ మోషనుకు అనుమతి ఇవ్వాలి. జుడీషియల్ ఎంక్వయిరీకి ప్రభుత్వం అంగీకరించి ప్రజలలో శాంతిభద్రతలు పునరుద్ధరించడానికి అవకాశం కల్పించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

Mr, Deputy Speaker:— I request the Chief Minister to make a statement.

Sri M. Venkaiah Naidu :— I am from that place. I am a signatory to the motion.

Sri S. Jaipal Reddy :—We are all signatories to the motion.

(Interruptions)

Mr. Deputy Speaker :—M Jaipal Reddy, you know about it. We have honorably arrived at agreement some time back also in the House. All the opposition party leaders also agreed only to allow one person from each party.

Sri M. Venkaiah Naidu :—This is regarding Rule 329.

Mr. Deputy Speaker :— No. That is regarding adjournment motion.

Sri M. Venkiah Naidu :—You see the records. I was present on that day.

Mr. Deputy Speaker :—I know there are so many people from Nellore, Ongole and Kavali also. They are also asking.

Sri M. Venkaiah Naidu :—They must be given chance.

Mr. Deputy Speaker :—I will allow only one person from each party. Mr. Jaipal Reddy, we have already decided last time. I can't allow every Member to speak.

Sri S. Jaipal Reddy :—That is only in regard to 329. We have a number of precedences in the House where all the signatories have had occasion to speak. Mr. Venkaiah Naidu is asking for an opportunity, because he is a signatory to the motion and not only because he is from Nellore.

Mr. Deputy Speaker :--The Chief Minister was of the view it should be left to the discretion of the Hon. Speaker, the three alternatives outlined by the Hon. Speaker being there. While the issue came up before the House, the Chief Minister felt that only one Member irrespective of the number of Members giving the notice, should be given an opportunity to say what they had got to say. Sri Ch. Rajeswara Rao stated that when the leaders of political parties sign the notice and that too in special circumstances they should be permitted. He elaborated it by saying that if five people signed the notice, only one Member should be given an opportunity and it was for the Members to decide as to who should speak. This is what you have agreed in the same House. This is regarding adjournment motion. You can see these papers afterwords. This is the only consensus arrived at last time.

Sri P. Sundariah :-We would like to get those proceedings.

Mr. Deputy Speaker :-This was agreed last time in the House and also in the Business Advisory Committee. I have not admitted the adjournment. Only for my benefit I want to know from the Leader of the opposition.

(Interruptions)

Sri S. Jaipal Reddy :—What prevents you from listening the other Members ?

(శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :—ముఖ్యమైన సమస్యల మీద కూడా సభ్యులను మాట్లాడనివ్వకపోతే మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు స్టేట్ మెంట్లు ఇస్తున్నారు, వేరేవారు మాట్లాడడం ఎందుకు ?

Mr. Deputy Speaker :—That can't happen. All the Members are equally interested and have the same rights as you have.

(శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :—నేను ఆ జిల్లా నుంచి వచ్చినవాడిని. నాకు ఆ ఉద్యమంతో సంబంధం ఉన్నది. ఆ ఉద్యమంలో పాల్గొన్నవాడిగా నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వడం న్యాయం.

Mr. Deputy Speaker :—You can seek clarification afterwards. Let the Chief Minister make a statement. Let him say what he wants to say.

(శ్రీ) గొతు లచ్చన్న :—వెంకయ్యనాయుడుగారు మాట్లాడడానికి అనుమతి ఎందుకు ఇవ్వాలంటే యీ కార్యాచరణ సమితిలో ఆయన సభ్యుడు. జనతా పార్టీ తరపున సభ్యుడుగావుండి కార్యక్రమం నడిపించిన వ్యక్తి కనుక తప్పకుండా చెప్పడానికి తమరు అవకాశం యివ్వాలి.

(శ్రీ) కె. యానాది రెడ్డి (కావలి):—లచ్చన్నగారు స్థానిక శాసన సభ్యుని మీద ఒక అపవాదు వేసారు. నేను దాని క్లారిఫై చేయవలసి వుంది.

మిస్టరు డిప్యూటీ స్పీకరు :—మీరు సంటకం పెట్టలేదు.

(శ్రీ) సిహెచ్. రాజేశ్వరరావు :—గౌరవనీయులైన ప్రతిపక్షనాయకులు (శ్రీ) లచ్చన్నగారు చెప్పిన వివరణతో నేను ఏకీభవిస్తున్నాను. నేను గౌరవనీయ ప్రతిపక్ష సభ్యులతోపాటు మొత్తం గౌరవ శాసన సభ్యులందరికీ హృదయ పూర్వకంగా మనవి చేస్తున్నాను. ఈ నాడు రాష్ట్రంలో, దేశంలో మొత్తం అంతా రాజకీయ పార్టీలలో వుండి ఉద్యమాలు నిర్వహిస్తున్న సందర్భాలలో కొన్ని సందర్భాలలో అయినా అధికార పక్షానికి లేక అధికారంలో ఉన్నటువంటి ఉద్యోగస్థులతో ఘర్షణ పడవలసిన పరిస్థితులు తప్పకుండా వస్తున్నాయి. రాజకీయాలలో ఉన్న మనం యీ వాస్తవాన్ని ఎప్పుడూ ఎక్కడా మరవడానికి వీలులేదు. అయితే దానితోబాటు రాజకీయ బాధ్యత గలవారం కనుక ఉద్యమాలు నిర్వహించినప్పుడు సర్వ ప్రయత్నాలు చేసి ఇది సంఘర్షణకు దారి తీయకుండా, రక్తపాతానికి దారి తీయకుండా ప్రజాస్వామ్య అభిప్రాయాలకు విలువను పెంచడానికి ఉద్దేశించిందే కాని రక్తపాతాన్ని ఉద్దేశించి చేయడం అనేది జరుగలేదు. ఒకప్పుడు ప్రతిపక్షంలో ఉన్నవారు యీ నాడు అధికారంలో ఉండవచ్చు. ఈనాడు అధికారంలోఉన్నవారు వెంటనే ప్రతిపక్షంగామారిపోవచ్చు.

10-40 a.m. కానిఅధికార బృందంతోవారు అనుసరించే పద్ధతి అంతా తమ రాజకీయ ప్రత్యర్థులపైన కక్ష సాధించుకోవాలని వారిని పాచికలలాగ, పావులలాగ ఉపయోగించుకునే ఉద్దేశం కూడా ఎన్నడూ జరుగకూడదని, జరుగవద్దని, జరిగితే అన్యాయం జరుగుతుందని మనకు జాతీయ ఉద్యమంలో, మన రాష్ట్రంలో అనేక గుణపాఠాలు వచ్చాయి. ఈనాడు నెల్లూరులో, ఒంగోలులో సంభవించిన తుఫాను వల్ల కలిగిన నష్టాలను గురించి, వివరాలను గురించి మనం చర్చించబోతున్నాము. చాలా పెద్ద తుఫాను వచ్చింది. చాలా పెద్ద కష్టాలు వచ్చాయి. కనీవినీ ఎరుగని నష్టాలకు రైతులు గురి అయినారు. ఆ భాధలో ప్రభుత్వం యిస్తున్నటువంటి సౌకర్యాలు, అందజేస్తున్న రిహాబిలిటేషను సౌకర్యాలు సరిపోవని అక్కడి రైతులు ప్రధానంగా అన్ని పార్టీలవారు అఖిలపక్ష సంఘాన్ని ఏర్పాటు చేసుకొని తమ యొక్క కోరికలు ఏమిటో తెలుపుతూ ఉద్యమం నిర్వహిస్తున్నారు. ఆ సందర్భంగా 15వ తేదీన బంద్ పెట్టుకున్నారు, బంద్ జరిగింది. ఈ రాష్ట్రంలో నాకు తెలిసినంతవరకు కనీసం 5, 6 సందర్భాలలో రాష్ట్ర వ్యాపితంగా బందులు నిర్వహించాము. బందు జరిగినప్పుడు ప్రభుత్వోద్యోగులు కూడా పాల్గొనడం చట్టబద్ధం కాదు కనుక బందును వ్యతిరేకించడం అక్కడి శాంతి భద్రతలకు మంచిది

కాదు. కనుక చాలా యుక్తిగా, సమయోచితమైన పరిజ్ఞానంతో, మెలుకువతో వారు నడిచి ఆ బందును ఏదో విధంగా సాగిస్తున్నారు. కాని దానితో ఫీకొనడం జరుగలేదు. అదే విధంగా అన్ని తాలూకాలలోను బందు జరిగింది. నెల్లూరులో పెద్దఎత్తున బందు జరిగింది. అక్కడ కలెక్టరు, అధికారులు చాలా చాకచక్యంగా వ్యవహరించారు. లచ్చన్నగారు అక్కడికి వెళ్ళిన తరువాత నేను నిన్న అక్కడికి వెళ్లాను, సాయంకాలంవరకు కావలిలో పరిశీలన చేశాను అక్కడ కూడా బందు బాగా జరిగిపోయేది. తహశీల్దారు ఆఫీసులో తహసిల్దారు ఉండి హుందాతనంగా మీ పని మీరు చేసుకోండీ, మా పని మేము చేసుకుంటాము అని ఉభయులు ఒక అండర్ స్టాండింగుకు వచ్చారు. దానితో బందు జరిగిపోయింది. కాని డిప్యూటీ కలెక్టరు మాత్రం ఇది నా ప్రిస్టయిజ్ సమస్యగా తీసుకుంటాను, నా హెడ్ క్లర్కును పంపించండని పోలీసు హెడ్ కానిస్టేబులుతో చెప్పి బందు నిర్వహిస్తున్న నాయకులకు కబురు పంపించాడు. అలాగ పంపించము, అలాగ పంపించడానికి మేము ఇక్కడ లేము, ఇక్కడ ధర్నా చేస్తున్నాము అని చెబితే అది వీలు లేదని చెప్పారు. ఇంతలో ఆ ఇద్దరు వెంకటగిరినుంచి గోడ ఉరికి డెప్యూటీ కలెక్టరు ఆఫీసుకు వెళ్ళారు. ఈ ఘటన జనాన్ని రెచ్చగొట్టింది. మేము వద్దు అంటే డిప్యూటీ కలెక్టరు పిలిపించుకున్నాడు అని చెప్పి ఆ ఇద్దరిని బైటకు పంపించండని కాంపౌండు లోపలకు ఊరేగింపుగా వెళ్ళారు. డిప్యూటీ కలెక్టరు కార్యాలయం ముందు నిలబడి బైటకు రావాలని కోరారు. ఆ ఊరేగింపు నినాదాలు జరుగుతున్న సందర్భంలో మిమ్ములను అణచిపారవేస్తామని రెచ్చగొట్టే పద్ధతిలో డి ఎస్.పి. గారు మాట్లాడటం, డిప్యూటీ కలెక్టరుగారు ఖచ్చితంగా నాకు వాళ్ళు కావాలని నా ప్రిస్టయిజు సమస్య అవి చెప్పడంవల్ల ఆర్.డి.ఓ. ఆఫీసు ముందు ధర్నా చేస్తున్న వారిలో కోపం, ఉద్రేకం పెరిగింది. అప్పుడు తహశీల్దారును డి.ఎస్.పి. గారు పిలిపించుకొని చెవులో ఏదో చెప్పి వెంటనే నిర్ణయం తీసుకోండి, ఇప్పుడే తీసుకోండని చెప్పడం, 144 సెక్షను ప్రకటించడం జరిగింది. అది చేస్తేనే లాటీ చార్జికి ఆర్డరు ఇచ్చారు, లచ్చన్నగారు చెప్పినట్లు అక్కడ వరండా ఉంది. పంచ అంటారు. ఆ వరండా వాకిలికి కాంపౌండుకి 200 గజాలకంటే మించి దూరము ఉంది. అక్కడ లాటీ చార్జి చేస్తే చాలమంది దెబ్బలు తిన్న తరువాత. ముఖ్యమైన నాయకులు ఎక్స్-ఎమ్.ఎల్.ఎ. గారు మిగతావారు అంతా దెబ్బలు తిన్నతరువాత జనం అంతా పరుగెత్తారు. పరుగెత్తి కాంపౌండు దాటి వెళ్ళిపోయారు. అంటే ఏమిటి ? డిప్యూటీ కలెక్టరుగారు, తాసిల్దారుగారు, డి.ఎస్ పి. గారు పోలీసు కానిస్టేబులు ఉన్న స్థలానికి లాటీ చార్జి తరువాత 250 గజాలుదాటి జనం గోడదూకి బయటకు వెళ్ళారు. అప్పుడు పరిస్థితి ఎలా ఉంటుంది ? అధ్యక్షా, పరిస్థితి ఏమిటంటే ఏ ఉద్దేశంతో లాటీచార్జి చేసినారో పోలీసు పరిభాషలో, పోలీసు ఉద్దేశంతో ఆ ఉద్దేశం ఫలించింది. జనం అక్కడ లేరు. జనం చెదిరి పోయారు. గోడ దాటి పోయారు. ఆ తరువాత గోడ బయటనుంచి రాళ్లు వచ్చినాయి. గోడ అవతల కంకర ఉన్నాయి. రాళ్ళి ముక్కలు ఉన్నాయి. రాళ్లు విసిరారు. విసిరినట్లు మాకు తెలిసింది. కొంతమంది

200 గజాలు బయటనుంచి రాళ్ళు విసిరితే డిప్యూటీ కలెక్టరుగారు, లేకపోతే డి.ఎస్.పి.గారు, పోలీసువారికి ప్రాణభయమా? దానితో చచ్చిపోతారా? డిప్యూటీ కలెక్టరు ఆఫీసు అంతా మండిపోతుందా? తగలబడి పోతుందా? ఏమి ప్రమాదము ఆ డిప్యూటీ కలెక్టరు ఆఫీసుకి, అధికారులకు, ఆ పోలీసు బృందానికి వచ్చింది? ఏమీ రావడానికీ వీలు లేదు అనేది వాస్తవ పరిస్థితి రుజువు చేసింది. కొన్ని రాళ్ళు అక్కడ పడినాయి. ఆ రాళ్ళు విసురుతున్నది అదునుగా తీసుకొని వెంటనే ఈ పోలీసులు, డి.ఎస్.పి.ఆర్.డి,ఓ. గారు గదిలోనికి వెళ్ళిపోయారు. పరుగెత్తారు. లోపలికి వెళ్ళారు. గదిలో కిటికీనుండి పైరు చేశారు. దర్వాజాలు కిటికీలు పాత పద్ధతిలో ఉన్నవి. ఎప్పుడో 50 సంవత్సర ములనాటి పద్ధతిలో ఉన్నాయి. అక్కడనుంచి తుపాకులు గురిపెట్టి కాల్చారు. లచ్చన్నగారు చెప్పినట్లు డిప్యూటీ కలెక్టరు ఆఫీసు ముఖము తూర్పుకి ఉంది. జనం అంతా తూర్పు దిశలో ఉన్నారు, వారు అంతా పరుగెత్తి కాంపౌండు బయటికి వెళ్లారు. ఈ ఉత్తర దిశలో తాసీల్‌దారు కార్యాలయము ఉంది. తాసీల్‌దారు కార్యాలయము, డిప్యూటీ కలెక్టరు కార్యాలయము మధ్యన దాదాపు 800 నుంచి 900 గజాలు నడిచిపోవాలి. రెండిటి మధ్య సన్నగోడ, ఉంది. ఒకే ఒక మనిషి నడవడానికి వీలుగల ద్వారం ఉంది. అక్కడనుండి డిప్యూటీ కలెక్టరు కూర్చున్న గది ముందునుంచి 500 గజాలు తహశీలు ఆఫీసువరకు మనిషి లేడు. ఈ చింతల శేషారెడ్డి అనే అతను యువకుడు. అంతకుముందు డిప్యూటీ కలెక్టరు ఆఫీసులో కొంతమంది గుమాస్తాలు ఉన్నారు. వారు బయటికి రావాలి అని కోరినాడే ఆ సందర్భంగా వెళ్ళి అక్కడ నిలబడ్డ వాడు. ఆయన పరుగెత్తలేదు. వారు ఉన్నారు, బయటికి వచ్చేదాకా నేను పోను అని ధైర్యంగా నిలబడ్డాడు. ఒకే ఒకడు. ఉత్తర దిశలో డిప్యూటీ కలెక్టరు ఆఫీసుకి ఎదురుగా ఉత్తర దిశలో ఉన్నాడు, తూర్పు దిశలోనే వేల మంది ఉన్నారు. వారు అంతా కాంపౌండు దాటి పోయారు. కాల్పులు కాల్చారు. ఉత్తర దిశలో ఒకే మనిషి ఉంచే ఆ ఒక్క మనిషిని, పోవడానికి నిరాకరించాడో, లేక గట్టిగా అరిచాడో ఏమి చేసినాడో అతనిని గురిపెట్టి కాల్చినారు. గురిపెట్టినారో లేక తగిలినదో. అక్కడ ఒక
10-50 a.m. టెలిఫోను స్థంభం ఉంది. ఆ గుండు అందులోనుంచి వెళ్లి ఆ మనిషి నిలబడితే అతనికి తగిలినది, మనిషి కాల్చలేదు అంటున్నారు. ఆ మనిషిని కాల్చడానికి గురి పెట్టినారో లేక అతనికి తగిలిందో నేను దానిలోనికి పోదలచుకోలేదు. స్థంభాన్ని కాల్చే మగవారు ఉండరు కదా. కాబట్టి ఆ మనిషిని కాల్చేప్పుడు స్థంభమే అడ్డు రావచ్చు, లేదా స్థంభాన్ని కాలుస్తుంటే మనిషికే తగిలి ఉండవచ్చు. మనకు తెలుసు. 303 తూటా వెళ్లేప్పుడు సన్నని రంధ్రము చేస్తుంది. బయటకు పోయే ప్పుడు పెద్ద రంధ్రము చేసుకొని పోతుంది. ఈ తూటా వేరు అయి ఉండవచ్చు. లేదా మరొక తూటా ఆయనకు తగిలి ఉండవచ్చు. నా చార్జి ఏమిటంటే డిప్యూటీ కలెక్టరు ఆఫీసుకి ఉత్తర దిశలో మనుషులు లేని సందర్భంలో, ఈ ఊరేగింపు జరిగినా ధారణా చేసేవారు అంతా తూర్పు దిశలో ఉన్నప్పుడు ఒకే ఒక మనిషి, యువకుడు, బండగా ధైర్యముతో రైతుల సమస్యలు నినాదాలు ద్వారా ప్రకటన

చేస్తూ లోపల ఉన్నవారు బయటికి రావాలి అని చెబుతూ ఉంటే అతనిని గురిపెట్టి కాల్చడం లేక ఏ విధంగా అయినా కాల్చడం అంతటి అమానుషమైనదానిని నిర్వహించడం, పోలీసువారి లేక డి. ఎస్. పి. ఆర్డర్సు ఫలితంగా ఒక దమన కాండ, దౌర్జన్యం, హింసలు చేసి రెచ్చకొట్టే దృష్టి తప్ప ఇంకొకటి కాదు అనేది ఎవరైనా చూస్తే అర్థము అవుతుంది. లేకపోతే ఇంత స్పష్టంగా లాటీ చార్జి, తూర్పున జనం అంతా బయటికి వెళ్లిన తరువాత నాలుగు రాళ్ళు మాత్రము పడిన తరువాత ఫైరింగుకి ఆర్డరు ఇవ్వవలసిన అవసరం? తాసీల్ దారుని పట్టుకొచ్చి జబర్దస్తీగా నిర్ణయం చేయండి, ఇప్పటికిప్పుడు చేయండి అని డి ఎస్.పి.గారు ఒత్తిడి చేసి వద్దో వద్దో అన్న తాసీల్ దారుతో ఆర్డరు వేయించుకొని తలుపులు లోపల పెట్టుకొని కిటికీలోపలనుండి పిరికి పందలు లాగ ఫైరింగు చేయడం ఇది నిజంగా ప్రజాస్వామ్యంలో ఏ ప్రభుత్వం ఉన్నా ఏ పార్టీ ఉన్నా ఏ ఊరేగింపు జరిగినప్పటికి దానిని ఎవరు వ్యతిరేకించినప్పటికి నెల్లూరు జిల్లా రాజకీయంలో నేమి ఉప్పనప్పటికి లేకపోయినప్పటికి చింతల శేషారెడ్డి ప్రాణాలను బలిగొన్న దౌర్జన్యకాండను అందరూ కూడా ఖండించాలని మనవి చేస్తున్నాను. ఈ హింసా కాండనీ ఈ దౌర్జన్యకాండని సమర్థించకుండా వెంటనే ఎంక్వయిరీ చేయించాలి ఈ వేళ మాకు జరగవచ్చు. రేపు మీకు జరగవచ్చు. ఇంకా కొన్నాళ్ళు ఇక్కడ ఉండవలసిన వాళ్లము. రాజకీయాలలో ఉండవలసిన వాళ్లము ఆర్.డి.ఓ ఎంక్వయిరీ కాదు. పి.ఏ టు కలెక్టరు ఎంక్వరీ కాదు. ఇంకో ఎంక్వయిరీ కాదు. జుడీషియల్ ఎంక్వయిరీ తప్ప ఇంకో మార్గము లేదు. కాల్పులలో ఎక్కడైతే మనిషి చనిపోతాడో ఎక్కడైతే మనిషి ప్రాణం పోతుందో అటువంటి సందర్భాలు అన్నిటిలోను కూడా జుడీషియల్ ఎంక్వయిరీ కంటే తక్కువ స్థాయిలో ఎంక్వయిరీ చేయడం న్యాయం కానే కాదు. ఇందులో మరీ ఘోరము. ఇది తుమించరాని ఘోరము, అక్కడ జనం చెప్పిన వాగ్మూలం ప్రకారం, మిగతా వ్యక్తులు చెప్పిన ప్రకారం, డి ఎస్.పి. గారు, డిప్యూటి కలక్టరుగారు ప్రజా స్వామ్యంలో ప్రజలతో కూడిన ఉద్యమం సంబంధించి కార్యక్రమం సాగుతూ ఉంటే ప్రజల పట్ల దురుసు తనంతో రెచ్చగొట్టే భాషతో చూసుకుందాం, తేల్చుకుందాం మీ రంగు అన్న పద్ధతిలో మొదటినుంచి రెచ్చగొడుతున్నారు వీరిద్దరు. అందులో డి.ఎస్.పి. ప్రధానం కాబట్టి న్యాయ విచారణ జరగాలి అంటే ఆ డి.ఎస్.పి. ని ఆ డిప్యూటి కలెక్టరుని వెంటనే సస్పెండు చేస్తేనే తప్ప న్యాయ విచారణ జరగదు. అవసరమైతే కొంత కష్టం కావచ్చు కాని ప్రజల కొరకు, ప్రజాస్వామ్యం కొరకు శాంతి భద్రతల కొరకు భవిష్యత్తు కొరకు పాత సాంప్రదాయాలు కాపాడేందుకు మంచి సాంప్రదాయాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వము వెంటనే వీరిద్దరిని సస్పెండు చేసి జుడీషియల్ ఎంక్వయిరీ చేయాలని కోరుతూ నేను శలవు తీసుకుంటున్నాను.

Sri Ch. Parasuram Naidu:— Sir, I have a Point of Order.

Mr. Deputy Speaker:— Yes..

Sri Ch. Parasuram Naidu (Parvathipuram):—Sir, the discussion now going on is about the amplitude of the necessity, regarding the

merits of the whole thing that had happened. Whereas it is now for this House, only for the purpose of decision as to whether a discussion has to be permitted or not. Now I have heard that my good friends and old friends Mr. Latchanna and Mr. Ch. Rajeswara Rao, have elaborated discussions on the merits of the entire case, and so, my submission is that no such discussion had to take place. The only discussion permissible is whether the conditions under Rule 63, 4 and 65.... I need not enlighten the Hon'ble Chair, who is much more learned than myself. Then how without studying the conditions necessary the discussion is permitted? We are aware that a Magisterial enquiry was instituted and so I invite the attention of the Hon'ble Chair to Rule 66 of the Rules of Procedure and Conduct of the Business of this House,

"No motion which seeks to raise discussion on a matter pending before any statutory tribunal or statutory authority performing any judicial or quasi-Judicial functions or any commission or court of enquiry or a competent authority appointed to enquire into or investigate any matter shall ordinarily be permitted to be moved",.....

So here is a competent authority and....

Mr. Deputy Speaker:— I am sorry Mr. Naidu we have not yet agreed the Motion neither we have allowed to speak. It is only for my benefit. That is all. There is no question of Point of Order. I appreciate your point. I will take note of that rule also.....

(శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా, ఈ సమస్య మీద లచ్చన్నగారు, రాజేశ్వరరావుగారు కొన్ని సంగతులు చెప్పారు. ఎందుకంటే ఎడ్జర్న్మెంట్ మోషన్ మీద సాకల్యంగా చర్చ జరిగితే యిం కా లోతుగా వెళ్లడానికి అవకాశం వుంది. ఇటువంటి ఇంపార్టెంట్ విషయానికి హౌస్‌లో అన్నింటికన్నా ప్రిఫరన్స్ యిచ్చి అడ్జర్న్మెంట్ మోషన్‌గా చర్చించవలసిన అవసరం వుంది. మీరు గనుక రూల్స్ ఆఫ్ ప్రొసిజర్ చూసినట్లయితే అందులో డిస్కస్ చేసారు. అడ్జర్న్మెంట్ మోషన్‌ని హవుస్‌లో బోట్ ఆఫ్ ఆర్డర్‌గా రూల్ చేయకండి అని చెప్పాము. స్పీకర్‌గారు చెప్పినవి మూడు పద్ధతులు. హవుస్‌లో కన్సర్న్డ్ మెంబర్స్ పిలిచి రూలౌట్ చేస్తారు, అని చెప్పాలి. హవుస్‌లోకి వచ్చిన తరువాత అవసరం అయితే చర్చ అవసరం లేదు అని మీరు రూలింగు యివ్వండి. దానిపల్ల ప్రజలకు ఫోకస్ అవుతుంది అన్నారు. అలా యిస్తే గంటో అరగంటో అవుతుందని లేదు. ఆ యిస్యూనుబట్టి ఈ చర్చ లేకుండానే ఎడ్జర్న్మెంట్ పెడితే పెద్ద చిక్కులేదు. ఈ ఎడ్జర్న్మెంట్ మోషన్ చర్చ అప్పుడు వుంది, యిప్పుడూ వుంది, భవిష్యత్తులో కూడా వుంటుంది. రూల్ తీసివేయనైనా తీసివేయాలి. లేకపోతే ఈ చర్చ వస్తూనే వుంటుంది. మిగతా బిజినెస్ అంతా అడ్వాన్స్‌గా చేయాలి అని చెప్పినప్పుడు మిగతా రూల్స్ ఆఫ్ ప్రొసీజర్ అడ్వాన్స్

చేయాలని యిప్పుడు ఆ రకంగా వారు 67 లో చదివారు. కాంపిటెంట్ అథారిటి అనే పేరుతో కాల్పు జరిగింది. కాంపిటెంట్ అథారిటి కలెక్టర్, డిప్యూటి కలెక్టర్-జుడిషియల్ ఎంక్వయిరీ చేస్తే ఆ కాంపిటెన్స్-జుడిషియల్ ఎంక్వయిరీ లేక జుడిషియల్ పవర్ ఎక్సిడ్ చేసే దాని కోసమే తప్ప పోలీస్ ఎంక్వయిరీ అని, మెజిస్టీరియల్ ఎంక్వయిరీ అని, కాంపిటెంట్ అథారిటీ అంటే రూల్ యొక్క అర్థం ఏమిటి? పోలీసు ఎంక్వయిరీ డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ చేస్తే ఇది ఎంక్వయిరి కాబట్టి ఉయ్ కెనాట్ డిస్కస్ అంటే మన శాసన సభను ఆగౌరవపరచడం తప్ప రూల్ యొక్క అర్థం కూడా లేదు. ఆర్.డి.ఓ. చేసారు అంటే that is not the competent authority, even if the rule has to be taken into consideration. ఆటువంటిది వుందను కున్నా, no Government Official can be put for enquiry.

ప్రతి పర్యాయం ఒక పనికిమాలిన రూల్ తీసుకువచ్చి ఈ హవుస్ చర్చించ 11-00 a.m.
లేదు అని చెప్పి అక్కడ కాపాడేందుకు వీలు వుంది. మీ దృష్టికి, హవుస్ దృష్టికి లచ్చన్నగారు తీసుకువచ్చారు. దీనిని ఖచ్చితంగా ఎడ్జర్న్మెంట్ మోషన్ క్రింద యివ్వాలి, రెండు గంటలు చర్చించే ప్రామిసెస్ యివ్వాలన్నారు, నాకు కావలసిన మెటీరియల్ వుంది-మాపార్టీ వారు వున్నారు, ప్రత్యేకంగా వచ్చి రిపోర్టు ఇచ్చారు. లచ్చన్నగారు చెప్పిందే మాకు వచ్చిన రిపోర్టు. లా అండ్ ఆర్డర్ గురించి భయం వుంటే ఈ బంద్ కార్యక్రమానికి ముందే ఆర్.డి.ఓ. 144వ సెక్షన్ డిక్లేర్ చేయవలసింది. బంద్ జరుగుతుందని వారికి తెలుసు తహసిల్దారు, who is the competent authority with the Magisterial powers to issue the Section 144, ఆయన ఇవ్వలేదు. వీళ్ళకు ఒక భారం చెప్పాలనే వుద్దేశంతో ఇది ఆర్.డి.ఓ. అనుకున్నది. ఆర్ డి.ఓ. నోట్‌ను నేను క్వశ్చన్ చేస్తున్నాను. ఏడు గంటలకు ఆఫీసు అంటే లా అండ్ ఆర్డర్ శాంతియుతంగా వుందని 10 గంటల దాకావూరుకున్న పెద్దమనిషి, అక్కడ వున్న కాంగ్రెస్ ఎం.ఎల్.ఏ. ప్రివిలేజో, మంత్రి యొక్క ప్రివిలేజో, వారి ప్రివిలేజ్ కాపాడడానికి చేసారు. ఆయన ప్రివిలేజ్ అయితే ఏడు గంటలనుండే చేయవలసింది. ఇక్కడ ఒక కుంభకోణం వుంది. పది గంటలదాకా ఒక విధంగా బిహేవ్ చేసిన పెద్ద మనిషి. ఆ తర్వాత యింకొక విధంగా బిహేవ్ చేసాడంటే what is the material position to take that? At whose insistance he did it? అదే మాకు కావలసిన ఎంక్వయిరీ. జుడిషియల్ ఎంక్వయిరీ చేయమని ఛార్జి చేస్తున్నాను. రూలింగ్ పార్టీకి, మంత్రిగా కార్యత వుందేమో నాకు తెలియదు. వాళ్లు చెప్పింది ఆర్.డి.ఓ. పదింటికి ఈ పని చేసారని. అప్పటికప్పుడే 144 సెక్షన్ పెట్టి ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చారు. Collector was the Administrative Officer, వెల్లూరు కలెక్టర్ ఆఫీసులో పని జరిగింది? ఈ చిన్న దానిని పెద్దదిగా చేయ కూడదు అని డిస్కషన్ ఉపయోగించి-లా అండ్ ఆర్డర్ కోసం పిస్టేజి సమస్య

కాకుండా జిల్లా ఆఫీసు మూసి వేసారు. జిల్లా పరిషత్ ఆఫీసు మూసివేసారు. ఆర్.డి.ఓ. ఆఫీసు 10 గంటలదాకా గందరగోళం లేకుండా శాంతియుతంగా జరిగిన తర్వాత, ఇంకో రెండు గంటల్లో పోయేదానికి ఏం కొంప మునిగిపోయింది. అక్కడ మామూలుగా డిస్పర్స్ చేయడానికి గాలిలో కాల్చలేదని కనబడుతోంది. గాలిలో నైనా కాల్చాలి. అప్పటికీ డిస్పర్స్ కాకుంటే కాళ్లక్రిందనైనా కాల్చాలి. అది లేదు. టియర్ గ్యాస్ లేదు. గబగబా 144 వ సెక్షన్ ధిక్కరించారని ప్రకటించిన పెద్ద మనిషి పోలీసులు టియర్ గ్యాస్ తెచ్చుకున్నారా లేదా అని ఎంక్వయిరీ చేయాలికదా? టియర్ గ్యాస్ లేకుండా వీళ్ళ మీద పడి ప్రాణాలు తీస్తూవుంటే ఇదేమిటో అర్థంకాదు. సెల్ఫ్ డిఫెన్స్‌కోసం చేసారా అంటే ఆ ఘటనలూ లేవు. 144 వ సెక్షన్ డిక్లేర్ చేసి, ఆ తర్వాత వెంటనే టియర్ గ్యాస్ లేకుండా మనిషిని చంపారంటే దానిని గురించి డిస్కస్ చేయకపోతే ఈ శాసనసభ గౌరవం ఏమిటి? మాకు గౌరవం ఏమిటి? గవర్నమెంట్‌కు గౌరవం ఏమిటి? శాంతి భద్రతలు ఎట్లా కాపాడుతారు? మిలటరీ, పోలీసు బలగంతో కాపాడుతారా? ఇక్కడ ఇంతమంది వున్నారు, మేం చెప్పింది లెక్కలేదు అంటే రాష్ట్రంలో ఏ రకంగా కాపాడుతారు? పోలీసులు మీతోనే వుంటారా? సామాన్య ప్రజల్లో వుండే అసంతృప్తి పోలీసుల్లో కూడా వచ్చింది. మిలిటరీ వచ్చినా ఆశ్చర్యం లేదు. శాంతి భద్రతలు కాపాడవలసిన పద్ధతి యిది కాదు. 10 గంటల వరకు ఒక రకంగా వున్న పెద్ద మనిషి అలా చేయడానికి వెనుక వున్న కారణం ఏమిటి? యానాదిరెడ్డి, జనార్దనరెడ్డిగార్లు ఎక్స్‌ప్లనేషన్ కూడా వినవచ్చు. ప్రభుత్వం ఆ తర్వాత చర్యతీసుకుంటే అది ఏ రకంగా వస్తుందో కాని అసలు ఈ చర్చే తీసిపారేస్తామంటే ఎట్లా? ఇది కంటిన్యూస్ ఎజిటేషన్స్. గవర్నమెంట్ తప్పకుండా పోలీసు వెనకాల వుంటుంది కాబట్టి చర్చ జరగాలి. గవర్నమెంట్, ఆపోజిషన్ అందరూ కూడా పాఠాలు నేర్చుకుని, ఎటువంటి కార్యక్రమాలు ఎట్లా ఏర్పాటు చేయాలో, ఎట్లా పోవాలో అని చూసుకోవడానికి వీలుంటుంది కాబట్టి ఈ సమస్య మీద సాకల్యంగా చర్చించడానికి అవకాశం యివ్వాలి. అంతే కాక గవర్నమెంట్ మంచి మంచి వాగ్దానాలు చేసింది. మా ఆశయం ఇది అని చెబుతున్నారు. కొన్ని కేంద్రం చేసింది. మీరు ఏమి చేస్తారో దానిని గురించి చర్చించాలి. దానిని గురించి మనం చర్చించాలి. అటువంటి విషయాలు పోనిచ్చి లా అండ్ ఆర్డర్, పెర్సెప్షన్ సమస్య రానివ్వకూడదు. నెల్లూరు జిల్లా రాజకీయాలలో నాకు తెలిసినంతవరకు ప్రతిపక్షంలో ఉన్న అన్ని పార్టీలు ఈ రిలీఫ్ కార్యక్రమం కన్న అందోళన కార్యక్రమం ఎందుకు తీసుకోవచ్చినది అంటే-అక్కడున్నటువంటి, అధికారంలో ఉన్న పార్టీ ఇదంతా మేమే చేస్తున్నాము. మరెవ్వరు లేరు. మీ సహకారం అవసరం లేదు అనే రీతిగా ప్రవర్తించడం బట్టి, గవర్నమెంట్ డబ్బు మేమే యిస్తున్నాము. మేమే చేయగలము వేరెవ్వరు లేరు అని బహిరంగంగా ప్రచారం, ప్రవర్తన ఉండడం బట్టి మేము న్యాయం కోసం ప్రజాకంగానికి పోక తప్పదు అని మొదలు చెప్పాము. చర్చకూడ లేకుండా సవాల్ క్రింద తీసుకుంటే 26 వ తారీఖున సవాల్ క్రింద మీటింగ్ పెడుతున్నారు. మా తరఫున, మా పార్టీల తరఫున

అక్కడ ఉన్నాము. ఏమి చేయాలి. మీరు దెబ్బలాడండి. శాసనసభలో కూర్చుని తియ్యని కబుర్లు చెప్పుకుంటూ మంత్రుల చట్టూ ఆ పని చేయి, ఈ పని చేయి అని తిరుగుతూ ఉంటామా ? లేదు. మేము అక్కడకు పోతాము. ఈ రోజు ఎమ్ ఎల్.ఎ. కొండపనాయుడుగారిని బాదారు సిటింగ్ ఎమ్.ఎల్.సి.ని బాదారు. మాజీ పంచాయితీ ప్రెసిడెంట్‌ను దెబ్బలు కొట్టారు. వందమందికి చాకా చిన్న చిన్న దెబ్బలు తగిలినాయి. క్రింద పడిపోయే దెబ్బలు తగల లేదు అనుకోండి. ఇది పవాల్ క్రింద తీసుకుంటూ మేము వెడతాము. ప్రజలను శాంతపరచి యింత చేస్తున్నాము, యింకా ఎక్కువ చేయడానికి గవర్న్‌మెంట్‌తో దెబ్బలాడుతున్నాము. టపిక పట్టండి, మీరు కోరినది కొంతవరకు చేస్తాము అని యివన్నీ చేస్తే వారు సంతోషిస్తారు. ముఖ్యమంత్రి గారు దీనిలో చెప్పినది, శాసనసభలో చెప్పినది మేము యివన్నీ చేయాలి అనుకుంటున్నాము అంటే కేంద్ర ప్రభుత్వం సహకారం చేస్తుంది, రిజర్వ్ బ్యాంక్ సహాయం చేస్తుంది అంటే చేయకపోతే మనం ఏమి చేయాలి ? ముఖ్యమంత్రి ప్రతిపక్షాలు కూర్చుని ఆలోచించడానికి మేము తయారు. ఈలోగా రిజర్వ్ బ్యాంక్ నుంచి సాధించేదానికి, కేంద్ర ప్రభుత్వం నుంచి సాధించే దానికి అన్ని పార్టీలు రూలింగ్ పార్టీతో ఏమి చేయాలి అని చర్చించే దానికి బదులు ప్రెస్టేజ్ అని ఈ రకంగా చేస్తూ ఎంతమందిని లాఠీ చార్జ్ చేస్తారో, ఎంత మందిని కాలుస్తారో, ఎంత మందిని జైలులో వెడతారో చూస్తాము: అవతల దేశంలో శాంతి భద్రతలు కాపాడుతారా ? అందుచేత యిటువంటి ముఖ్యమైన సమస్యలు నచ్చినప్పుడు రూల్స్ ఆఫ్ ప్రొసీజర్ కాదు. ప్రతిపక్షంతో ఉన్న అన్ని పార్టీలు అడుగుతున్నాము. ఈ రోజుకు కూడ మా స్ట్రెన్త్ 60,70 మంది చాకా ఉన్నప్పుడు 30 మంది చాకా అడుగుకున్నాము. విపరీతంగా జరిగిన సంఘటనపైన అడ్జర్న్‌మెంట్ మోషన్ అడుగుతున్నాము. 10 గంటల చాకా శాంతంగా ప్రవర్తించిన ఆర్.డి.ఒ. యింకో రకంగా ప్రవర్తించడానికి కారణాలు తెలుసుకోండి అనుమానాలు, ప్రెస్టేజ్‌లకు వెడితే దీనికి మార్గం కాదు. ఈ దృష్టితో కూడ చర్చించాలి అని మేము చెపుతున్నాము. ఇంపార్టెన్స్ యిచ్చే దానికి మేము కొంత చెప్పాము. మా కథ కూడ వినండి. మీ యొక్క ఎక్స్‌ప్లనేషన్ యివ్వమని చెప్పడం వారికి న్యాయం. అనవసరంగా అడ్జర్న్‌మెంట్ మోషన్ తీసుకోవడం కాదుగదా: ఈ రూల్స్ ఎందుకు? మన కాళ్లకు మనం బంధం వేసుకొనేటట్లుగా ఉన్నాయి. అడ్జర్న్‌మెంట్ మోషన్ డీల్ చేసే పద్ధతి వేరే ఉండాలి. ఆ రూల్స్ మీద ఈ సమస్య తెస్తే మరింత విషమం అవుతుంది. అడ్జర్న్‌మెంట్ మోషన్ తీసుకోండి. దానిలో వున్నది. మీరు పర్మిషన్ యిచ్చి కావలసిన మెంబర్స్ వస్తే ఎయిదర్ ఆన్ దట్ డే ఆర్ నెక్స్ట్ డే. నాట్ మోర్ దేన్ దట్. ఇప్పుడు 11 1/2 గంటలు అయింది. ఇంకో పావు గంటలో తీసుకోండి. దానికి అది జస్టీస్ కాదు అనుకుంటే— యింకా వారు తయారు కావాలి అనుకొంటే రేపు తీసుకోండి. లేదు, అంతా జరిగింది కాబట్టి let another two hours be spent అని ఫార్ములా తీసుకోవడం సరైనదిగాని దానిని ఈ రకంగా పోస్ట్‌పోన్

చేసి ఏ డిబెట్ మీద అయితే కేంద్రీకరించాలి అనుకొన్నామో దానిని డైవర్ట్ చేసి ప్రక్కకు నెట్టే పద్ధతిలో చేయవద్దని నా విజ్ఞప్తి. ఎప్పకుండా పర్మిషన్ యివ్వాలని నా కోరిక.

(Interruptions)

Mr. Deputy Speaker:—Sri M. Venkaiah Naidu is a signatory to the motion. Let us hear him.

(శ్రీ) ఎమ్. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, 18వ తారీఖు.....

11-10 a.m.

(శ్రీ) కె. రంగారావు :— ప్రతిపక్ష సభ్యులు ఆ ఉద్యమంలో ఉన్నారు కనుక వారికి అవకాశం యివ్వాలి అన్నారు. అక్కడున్న స్థానిక శాసన సభ్యుల పైన అనేకమైన ఆరోపణలు చేసినారు. ఆయన వాటిని క్లారిఫై చేసుకోటానికి అవకాశం ఇవ్వాలి. ప్రతిపక్ష నాయకులు మాట్లాడినారు కనుక ప్రస్తుతం అవకాశం యివ్వవలసింది స్థానిక శాసనసభ్యులు యానాదిరెడ్డి గారికి. వారికి యివ్వడం ధర్మం.

Sri Venkaiah Naidu :— Either we go by rules or by some agreement— రూల్స్ లేకుండా మాకు అవసరం వచ్చినప్పుడు న్యాయం చెప్పాలి మిగతా అప్పుడు న్యాయం కాదు అంటే అర్థం ఏమిటి? వారి మీద ఆ ఆరోపణలు చేసి ఉంటే వారు తప్పని సరిగా సమాధానం చెప్పవచ్చు. మీరు అవకాశం యివ్వండి అని కోరుతున్నాను. ఈ మొత్తం సంఘటన అంతా కూడ పరిశీలిస్తే జరిగిన విషయాలు లచ్చన్నగారు, రాజేశ్వరరావుగారు పెద్దలు అంతా చెప్పారు. వివరాల జోలికి పోకుండా.....

(శ్రీ) సి హెచ్. శ్యామలరావు (చీపురుపల్లి) :—తమరు పార్టీకి ఒక్కొక్కరి నుంచి వివరాలు తెలుసుకుంటామని అన్నారు. అంత మేరకు మేము అంగీకరించాము. లచ్చన్నగారు చెప్పిన తరువాత వెంకయ్యనాయుడుగారికి అవకాశం యిచ్చి రూలింగ్ పార్టీలో ఉన్న సభ్యులు అదే జిల్లా నుంచి వచ్చిన వారు మాట్లాడుతామని అన్నప్పుడు మీరు అన్నట్లే యివ్వాలి. తమరే అన్నారు. పార్టీకి ఒక్కొక్కరు అని.

(శ్రీ) ఎమ్. వెంకయ్యనాయుడు :— అధ్యక్షా, మెర్సీ మీద అవకాశం యిస్తున్నారనే పద్ధతిలో అవకాశం అనవసరం. నేను దానికి సిగ్నటరీని. రూల్ 68 ప్రకారం సంతకం పెట్టడానికి హక్కు వున్నది. అవకాశం వున్నది, తప్పని సరిగా మాట్లాడుతాను.

Mr. Deputy Speaker :—If that is the case, I do not allow such things. I have not allowed the adjournment motion; I have not admitted it. I wanted to have further clarification.

(శ్రీ) ఎమ్. వెంకయ్యనాయుడు :— ఎడ్జర్న మెంట్ మోషన్ అడ్మిట్ చేయమని కోరుతున్నాము, చేసిన తరువాత డిస్కషన్‌లో పాల్గొనవద్దని కోరడం లేదు.

(Interruptions from Treasury Benches).

Mr. Deputy Speaker :—I have allowed him to speak. Please allow him (Sri Venkayya Naidu) to speak.

(శ్రీ) ఎమ్. వెంకయ్యనాయుడు :—ఈ మొత్తం సంఘటనలో జరిగిన అవకతవకలు పరిశీలిస్తే అక్కడ ఉండే ఆర్.డి.ఓ. యొక్క ineffective హాండ్లింగ్ వల్లనే జరిగింది. బ్యాక్ సీట్ డ్రైవింగ్ లేకపోతే మరేదైనా ఇన్వెస్టిగేషన్స్ జరిగిందా అనే విషయం యిప్పుడు బైటకు రావలసిన అవసరం వున్నది. ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో.....

(శ్రీ) సిహెచ్. శ్యామలరావు:—చైర్‌ను డిక్టేట్ చేస్తే పర్మిట్ చేస్తున్నారు

Mr. Deputy Speaker:—No, no; there is no dictation here. I have permitted him only to speak.

(శ్రీ) సిహెచ్. శ్యామలరావు:—వెంకయ్యనాయుడు చైర్‌ను డిక్టేట్ చేస్తూ.....

Mr. Deputy Speaker:—He is a signatory for the adjournment motion. He wants to explain why it should be admitted. I have not admitted it so far.

(శ్రీ) సిహెచ్. శ్యామలరావు:—Not on the mercy అని వారు అన్నప్పుడు I am not going to allow అన్నారు. ఆయన డిక్టేట్ చేస్తే ఎలా చేసినారా?

Mr. Deputy Speaker:—That is not the case. There is no question of his dictating or being dictated by him.

(శ్రీ) ఎమ్. వెంకయ్యనాయుడు :— నాకు ఉండే హక్కును ఎసర్ట్ చేశాను. మీరు ఒక నిర్ణయము చెప్పారు. దాని ప్రకారము మాట్లాడాను. చైర్‌ను డిక్టేట్ చేసే అజ్ఞానుడిని కాదు. వారి రాత్రి పాఠశాలలో చదువుకోలేదు. ఈ సంఘటనలు 10 గంటల నుంచి 11 గంటల మధ్య జరిగినాయి. మొట్టమొదటిసారిగా ఆంధ్రరాష్ట్ర చరిత్రలో కని విని ఎరుగని రీతిలో ఎక్కడా ఎవరూ ఊహించని విధంగా వారుకూడా పెద్దగా ప్రయత్నం చేయవలసిన అవసరం లేకుండా నెల్లూరు జిల్లా రైతాంగం— the worst affected and the worst sufferer is the farmer, the most neglected person also is the farmer – అందుకని ఈ ఫార్మర్స్ యొక్క గ్రీవెన్సెస్‌ను హైలైట్ చేయడం కోసం, రాష్ట్రప్రభుత్వం యొక్క కళ్ళు తెరిపించి రైతాంగానికి సహాయం చేయాలనే విషయాన్ని హైలైట్ చేయడం కోసం నెల్లూరు జిల్లాలో ఉండే అఖిలపక్ష కమిటి బంద్‌ను నిర్వహించింది. అటువంటి సందర్భంగా యిచ్చిన కాల్‌ను వివిధ అసోసియేషన్స్ వారు, రిక్షావారి దగ్గర నుంచి షాప్ ఓనర్స్, లారీలు, ప్రైవేట్ వెహికల్స్, ఆర్.టి.సి.వారు అన్ని యూనియన్స్‌లో ఉండే ఉద్యోగస్థులు తమ మద్దతును ప్రకటించడం, ఎవరంతట వారే ఆ రోజు డ్యూటీస్‌కు అబ్‌స్టెయిన్ చేయడం, ఎవరంతట వారే షాప్స్ మూసివేయడం జరిగింది. పేపర్‌లో చూశాము. ఎక్కడా జరగని రీతిలో కని విని

ఎఱుగని రీతిలో రైతాంగం మిగతా ప్రజానీకం తమ సాలిడారిటీని ఎక్స్‌ప్రెస్ చేశారు. నెల్లూరులో సబ్ కలెక్టరు ఉంటే వారు చాల జాగ్రత్తగా సిట్యుయేషన్ డీల్ చేశారు. కావలిలో కన్న నెల్లూరులో జనం ఎక్కువగా ఉన్నప్పుడు, కావలిలో కన్న నెల్లూరులో యింకా ఎక్కువ ఉద్రిక్తత కనబడినప్పటికి కావలిలో ఉన్న పరిస్థితి కన్న నెల్లూరులో ఉన్న పరిస్థితి భిన్నంగా ఉన్నప్పటికి కూడ వివిధ వర్గాల ప్రజలు రైతాంగంతో తరువాత చేరినప్పటికి అక్కడ జాయింట్ కలెక్టరు నేర్పరితనం వల్ల, స్థానిక అధికారులు, పోలీసు అధికారులు చూపిన నేర్పరితనం వల్ల సిట్యుయేషన్‌ను ఎవర్ట్ చేయగలిగాము. కాని మాకు ఎందుకు అనుమానం వస్తున్నది? ఆర్.డి.ఓ. గారికి ఆదేశాలువచ్చి వుంటాయనే అనుమానం ఎందుకు వస్తున్నదంటే—చెన్నారెడ్డిగారి పుణ్యమా అని యిప్పుడు ఆఫీసులు 7-30 గంటలకు తెరుస్తున్నాగా 7-30 గంటకు తెరుస్తున్నప్పుడు, ఆఫీసుకు రాదలచుకున్న వ్యక్తి ఎన్ని గంటలకురావాలి? నెల్లూరు జిల్లా కలెక్టరుగారు 11 గంటకు సైన కలెక్టరేట్ కు వచ్చారు. వచ్చి. నేను ఆఫీసులోకి వెడుతున్నాను అన్నారు. మేము-వెళ్లడానికి వీల్లేదు అన్నాం. మేము బంద్ చేస్తున్నాం మేముపొగ్రెస్ట్‌గా కూర్చున్నాం అయితే మిమ్మల్ని అరెస్టు చేస్తున్నాం అన్నారు. సరే, మంచిది అరెస్టు చెయండి, అన్నాం వాన్‌లో ఎక్కించారు కొంతమందివి, దాదాపు 200 మందిదాకా ఎక్కించిన తరువాత, వాకి యింకా ఎక్కించడానికి మెన్ లేకనో మెటీరియల్ లేకనో, లేక ఈ విధంగా వస్తుందని పూహించకపోవడంవల్లనో ఏ కారణంచేతనో తక్కిన వాళ్ని వదిలేశారు. నా పాయింట్ ఏమిటంటే ఇక్కడ ఆర్.డి.ఓ. గారికి 10 గంటలకు యీ బుద్ధి పుట్టింది. అక్కడ కలెక్టరు గారికి 11 గంటలకు ఆ బుద్ధి పుట్టింది ఆఫీసుకు రావాలనే విషయం. ఆర్.టి.సి. డిపో మేనేజరుకి 1' గంటకు తన డిపో వర్క్‌షాప్ పని చేయించాలనే ఆలోచన వచ్చింది. ఆఫీసులకు వెళ్లాలనే ఆలోచన కొన్ని చోట్ల పది గంటలకు కొన్నిచోట్ల పదకొండు గంటకు యీ విధంగా వచ్చింది. పది ఏమైనా పద కొండు గంటల తరువాతనే యీ ప్రయత్నాలు కొనసాగుతాయి. దీనిని బట్టి ఒక విషయం స్పష్టమవుతున్నది. • నేను ఆరోపిస్తున్నాను కూడా, 7-30 గంటలకు బంద్ టోటల్‌గా సెక్సెస్ అయింది, గవర్నమెంటు ఆఫీసులన్నీ క్లోజ్ చేశారు. రైతాంగం అడ్డు వచ్చి అధికారులను పోనివ్వడం లేదనే విషయం హైదరాబాద్‌లో తెలిసిన తరువాత ప్రభుత్వం ఏదో ఒక రకమైన ఇన్‌స్ట్రక్షన్ క్రింద వున్న అధికారులకు యివ్వకపోతే వారి బంద్‌ను మనం వ్యతిరేకించాలి. మనం ఆఫీసులకు వెళ్ళాలి అనే ఆలోచన, ప్రయత్నం చేసే అవకాశమే లేదని నేనుస్పష్టంగా ఆరోపిస్తున్నాను. ఈ విషయం బయటపడాలంటే — ఆర్.డి.ఓ ఇనెఫెక్టివ్ హాండ్లింగ్ వల్ల ఈ సిట్యుయేషన్ వచ్చిందా? లేక ఆర్. డి. ఓ గారికి ఎవరయినా పై నుండి ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చారా? అనేది బయటపడాలంటే - యీ రాష్ట్రప్రభుత్వం రైతాంగంపై - రైతాంగం మొట్టమొదటిసారిగా, ఎప్పుడూ అలవాటు లేక పోయినప్పటికి, కలిసికట్టుగా బయటకు వచ్చి రాష్ట్రప్రభుత్వాన్ని నిలదియ్యడానికి సిద్ధమైన రైతాంగం యీవిధంగా ఉద్యమం, ఆందోళన ఎక్కువైపోతే యింకా

ప్రమాదం వస్తుందనే భయంతో ఈ చర్యకు పూనుకున్నా రని నేను చెబుతున్నాను. ఏ కారణం లేకుండా అక్కడ ఒక రైతు యువకుణ్ణి చంపడం ద్వారా అక్కడ భీతావహం కల్పించి, అక్కడ రైతాంగంలో భయం కల్పించి, మళ్ళీ రైతులు ఈ విధంగా వీధుల్లోకి రాకుండా చెయ్యడానికి, యీ రాష్ట్ర ప్రభుత్వం పథకం పన్ని రైతాంగాన్ని దెబ్బతియ్యడానికి ప్రయత్నం చేసిందని నేను ఆరోపిస్తున్నాను. ఈ విషయమై నిజానిజాలు బయటకు తియ్యడానికి న్యాయ విచారణకు ప్రయత్నిస్తారా లేక వారు పంపిన రిపోర్టే మళ్ళీ చదువుతారా? వారే చెప్పారు ప్రెస్‌కు మరు నాటి రోజున – ఆర్.డి.ఓ ఆఫీసులో, ఫైల్సు తగలబెట్టడానికి పోతే, కొన్ని ఫైల్సు తీసి బయటవేసిన తరువాత, మేము ఫైరింగ్ ఓపెన్ చేశాను అని, నేను చాలా బాధ్యతాయుతంగా మనవిచేస్తున్నాను. ఆ ఫైల్సును తగులబెట్టింది. యీ తుపాను సందర్భంగా నిధులు దుర్వినియోగం చేసిన ఉద్యోగస్తుల పట్టాకత్తి యింకొకరు కాదని, యిది జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేస్తే తప్పకుండా రుజువవుతుందని నేను మనవిచేస్తున్నాను. మీరు చూసే వుంటారు, అధికారపక్ష పత్రికలలో కూడా వచ్చింది; శాంక్షన్ అయిన ఎమౌంట్ కొంత, డిస్బర్స్‌మెంట్ అయిన ఎమౌంట్ కొంత, మిగతా వాటికి లెక్కా జమా లేదు. ఇలాంటి పరిస్థితులు నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో కోకొల్లలుగా వున్నాయి. ఈ విషయాలు బయటకు రాకుండా వుండడం కొరకు ఆ ఫైల్సు వారే తగులబెట్టి, దానిని ప్రజలపై రుద్ది కాల్పులు జరిపించి, తద్వారా రైతు యువకుడు శేషారెడ్డి ప్రాణాలు బలిగొన్నారు. ఇంకొక విషయం కూడా వుంది, 200 గజాలకు పైన, ట్రక్కుకు రోడ్డుకు అవతల వున్న కిటికి అద్దాలు పోలీసువారు కాల్చిన ఆరు రౌండ్లలో కొన్ని రౌండ్స్ దానికి తగిలాయి. వీరు మేము గాలిలో పేల్చాము అంటున్నారు, ఇంకా ఎక్కడ నుంచో పేల్చాము అంటున్నారు. గాలిలో పేలిస్తే ఎదురుగా వున్న ఇంటికి, చేతికి అందే ఎత్తులో వున్నవాటికి తగులుతాయా? పోతే కాల్పులు ఎక్కడ కాలుస్తారు? కాలిపై కాలుస్తారు, క్రింది భాగంలో కాలుస్తారు. ఇక్కడ గురి పెట్టి ఆ వ్యక్తి పురై పగిలిపోయేటట్లుగా పురైపై కాల్చారు. అక్కడ వున్న డి.యస్.పి అక్కడ వున్న మిగతా ఆఫీసర్సుతో కుమ్మక్కయి, వచ్చిన ఇన్‌స్ట్రక్షన్స్‌ను దృష్టిలో పెట్టుకొని చేసినపనితప్ప యిది మరొకటికాదని మనవిచేస్తున్నాను. అసలు ఫైరింగ్ జరగడానికిగాని, లాఠీచార్జి జరగడానికి గాని అక్కడ ప్రభుత్వ ఆస్తికి ఎవరయినా నష్టం కలిగించారా? మనకు బురాయిటర్ ఏమిటంటే ఫైరింగ్ చేయవలసిన పరిస్థితి వచ్చింది అంటే, దాని అర్థమేమిటంటే – ఏదయినా ఒక ఉద్యమంలో ఫైరింగ్ చేయవలసి వచ్చింది అని అంటే – అక్కడ వారు రైల్వే స్టేషన్ తగులబడుతుంటేనో, పోస్టాఫీసు తగులబడుతుంటేనో, అధికారులను చంపడానికి ప్రయత్నిస్తేనో అప్పుడు మాత్రమే ఫైరింగు మొదలుపెడతారు. దాదాపు ఎనిమిది లక్షల రు.లు విలువగల రైల్వే ఆస్తిని ఇందిరాగాంధి గారిని అరెస్టుకు యీ రాష్ట్రంలో వున్న ఇందిరా కాంగ్రెస్ కార్యకర్తలు ధ్వంసం చేసినప్పుడు యీ ప్రభుత్వం అప్పుడు ఫైరింగుకు పూనుకోలేదు. కాని, యీనాడు ప్రశాంతంగా న్యాయమైన హక్కులకొరకు ఆందోళన జరుపుతుంటే, ఫైరింగ్ జరుపుతారు.

ఇది రాజకీయ కక్షతో, దురుద్దేశంతో చేసిన చర్య అని నేను మనవిచేస్తున్నాను. If the Chief Minister is sincere and wants to show to the people that his intentions are good, let him order a judicial enquiry. The entire truth will come out. If the truth is against our version we will bow. Otherwise as the judicial enquiry is not ordered. అధ్యక్షా, ఆ ప్రాంతంలో ప్రశాంత పరిస్థితి ఏర్పడదని నేను మనవిచేస్తున్నాను. లేక, మేము రెండు రోజులు మాజిస్ట్రేట్ ఎంక్వయిరీ వేశాము, లేక యింకేదో చేశాము అని చెప్పినందువలన మాత్రం ప్రశాంత పరిస్థితి ఏర్పడదని నేను చెబుతున్నాను. 28వ తారీకున వేలాది రైతాంగం తిరిగి, వీరు నిషేధాజ్ఞలు పెట్టినప్పటికి, ఆ నిషేధాజ్ఞలు ధిక్కరించి రైతాంగంయొక్క కోర్కెలు నెరవేర్చేంతవరకు న్యాయ విచారణ జరిపేంతవరకూ పోరాటం సాగించాలని రైతాంగం నిర్ణయం తీసుకున్నది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రిగారు న్యాయ విచారణకు తప్పకుండా ఒప్పుకోమని, ఇటువంటి పరిస్థితులు కల్పించవద్దని మీ ద్వారా వారిని కోరుతున్నాను.

11-20 a. m

శ్రీ కె. యానాదిరెడ్డి :—అధ్యక్షా, 15వ తేదీన కావలిలో జరిగిన కాల్పుల సందర్భంగా లచ్చన్నగారు నాపైన ఒక అపవాదు వేశారు. అనుభవపరుడు, వయసువున్నవారు, నా విషయం వారికి పూర్తిగా తెలుసు. యీ తుఫాను విషయంలో కూడ వారు మూడు దఫాలు వచ్చారు. నాతో మాట్లాడడం కూడ జరిగింది. అయితే వారికి ఎవరు చెప్పారోగాని, ఎం. ఎల్. ఏ. ఆఫీసులు మూయవద్దన్నాడు, అందువలన ఆఫీసులు మూయలేదు అనడం పొరబాటని మనవి చేస్తున్నాను. అలాగే, సుందరయ్యగారు కూడ పెద్ద అపవాదు వేశారు. వారు చాలా పెద్దమనిషి, నిజాయితీపరుడు అని పేరు. కాని, వారు యీ విషయంలో ఆలోచించినట్లు లేదు. ఎంతవరకు చెప్పి వుంటాడు ? అసలు ఎంఎల్ఏ చెబితే జరుగుతుందా ? సుందరయ్య గారు గాని, లచ్చన్నగారు గాని వారి నియోజకవర్గాలలో యీ విధంగా ఆఫీసర్సుకు తెప్పి మూయించడమో, తెరిపించడమో చేయగలరా ? ఆనేది ఒకసారి ఆలోచించి మాట్లాడడం మంచిది.

పోతే, ఒక మనవి, కేసు మెరిట్స్, డిమెరిట్స్‌తో నాకు పనిలేదు. అది గవర్నమెంటు వారు విచారిస్తారు. ఉదయం పది గంటల వరకు ప్రశాంతంగా వున్నది అన్నారు. టెలిఫోన్ తీగలు తెగ్గొట్టారు, ఎలక్ట్రిసిటీ కట్ చేశారు, ఆఫీసు ఫెన్సు తగలబెట్టారు. ఆర్.డి.ఓ. ఆఫీసు ఓల్డ్ డేప్‌లో గట్టిగా నిర్మించినది. తలుపులు ఓ రకంగా పగులగొట్టింది వెళ్ళి చూస్తే కనబడుతుంది. రాళ్లు కదిలి పోయినవి, తవాసిల్దారు ముక్కు ఎడంపక్క పగిలింది. పోలీసు వారిని కొట్టారు, డి.యస్.పి.ని కొట్టారు. ఆర్.డి.ఓ గారిపై వేసిన రాళ్ళు, అదృష్టవశాత్తూ, ఒక గుమాస్తా పక్కకు రాబట్టి తప్పించుకున్నాడు. తుఫానులో రాత్రింబవళ్ళు విపరీతంగా కష్టపడి, గవర్నమెంటు వున్నది అని నిరూపించి, ప్రజలకు సేవ చేసినప్పుడు, ప్రజలలో గవర్నమెంటు బాగా పనిచేస్తున్నదని భావం కలిగింది, దానిని చూడలేక, యిటువంటి పరిస్థితి నెల్లూరు జిల్లాలో పదవులుపోయినవారు, పదవులు కావాలనుకునేవారు, ఒక పొలిటికల్ ఎడ్వాంటేజి తీసుకుని, యీ విధంగా ప్రయత్నం చేశారు. అంతేగాని, అధికారులు చేశారు, ఎం. ఎల్. ఏ. చేశాడు

అనడం మాత్రం అన్యాయం. ఇది రాజకీయోద్దేశంతో, రెచ్చగొట్టే వ్యవహారం తప్ప మరొకటి కాదు. వాస్తవం వారికి కూడా తెలుసు. వెంకయ్య నాయుడు గారికి బాగా తెలుసు. ఎం.ఎల్.ఏ. అయినప్పటి నుండి వెంకయ్య నాయుడు గారు చేస్తున్న దేమిటంటే అధికారులను బెదిరించి పనిచేయించుకోవడమే..

(ఇంటరప్షన్స్)

ఇంతవరకు వారు మాట్లాడుతున్నప్పుడు మేము సహించి విన్నాం, మేము మాట్లాడుతున్నప్పుడు వారు కూడ వినాలి.

(శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్— నుందరయ్య గారు లచ్చన్న గారు లోకల్ ఎమ్ ఎల్ ఏ ఇట్టా అన్నారని అనుకుంటున్నారని అన్నారు. దానిపై క్లారిఫికేషను అడిగారు ఆవిధంగా వారు అడిగే అధికారం ఉంది Instead of clarifying matters he has chosen to justify firing. Not only that; he has also chosen to level allegations against other members. Is it not a matter of shame for a public representative to justify firing ? 11-30 a.m.

(శ్రీ కె. యాదగిరి రెడ్డి :—పనులు చేయించుకోడానికి అధికారులను డబాయించడం వెంకయ్య నాయుడు గారికి సరిపోయింది. అధికారులకు ఇన్స్ట్రక్షన్స్ ఇచ్చారని చెప్పడం అవమానకరమని మనవిచేస్తున్నాను. శాసన సభలో చెప్పడానికి హక్కు ఉంది కనుక చెప్పడమే కాని రైతులు కాని ప్రజలు కాని అక్కడ ప్రశాంత వాతావరణంలో ఉన్నారు. ప్రభుత్వం రైతులకు సహాయం చేస్తున్నారు. నియోజకవర్గంలో విషయాలు నాకు తెలుసు. నేను రైతునే. రాజకీయ దురుద్దేశంతో ఈర్ష్యా ద్వేషాలతో ఈ రకంగా చెబుతున్నారు తప్ప మరేమీ కాదు. ఇటువంటిది మంచిది కాదని చెబుతున్నాను.

(Interruptions from Opposition Benches)

Sri M. Venkaiah Naidu :—I did not mention the hon. Member's name. But he has made serious allegations against me now.

Mr. Deputy Speaker :—If there is anything, I will expunge. Now, I requet the Chief Minister to make a statement.

Sri G. Sundarramaiah :—Gouravaram is in my constituency and the dead man belongs to my constituency. ప్రతిపక్ష నాయకులు ఒక మాట చెప్పారు. నావద్ద ఆధారాలు లేవు కాని లోకల్ ఎం.ఎల్.ఏ. ఆఫీసులు అన్నీ తెరిచి ఉంచాలనిఅన్నారనే ధోరణిలో మాటలు చెప్పారు. ఈ విధంగా చెప్పడం The Leader of the Opposition to talk about things and to say that he is throwing light on the issue cannot be taken as throwning light.

Mr S. Jaipal Reddy :—Lachanna threw light and he is trying to throw mud.

Sri G Sundararamaiah :—I know, you take it worse, నలుగురు మాట్లాడితే ఒకరు కిటికీలోనుంచి కాల్చారని ఒకరు వరండాలో నుంచి కాల్చారని ఎవరికి తోచినట్లు వారు చెబుతూ వచ్చారు, మన ప్రతిపక్ష నాయకులు కావలి వచ్చినప్పుడు యస్.నాదిరెడ్డిగారు అక్కడే ఉన్నారు నేను అయన కోసం వెతికాను, ఆయన లేరు, నేను విన్నది చెబుతున్నారు అనడం సరయినది కాదని ఆ విధంగా చెప్పడం లైట్ థ్రో చేయడం కాదని చెబుతున్నాను.

Dr. M. Channa Reddy :—In pursuance of a call given by the All Party Action Committee demanding several liberal relief measures to the cyclone victims a bundh was observed on 15th June, 1979 in Nellore district. Servasri Anam Baktava sal Reddy, Anam Venkat Reddy, Jakka Venku Reddy, P. Ramakotaiah and L. B. Krishna Reddy organised a bundh on behalf of All Party Action Committee. Though the bundh was total and by and large peaceful all over the district, it took a violent turn in Kavali town. On the morning of 15th June, 1979, the Revenue Divisional Officer and his staff were attending to their work as usual. At 8-30 a. m. about 300 picketeers gathered in front of RDO's Office and started shouting slogans with a view to get it closed. The mob soon grew in strength in about 500 and the members of the mob trespassed into the office and squattered in the verandah and demanded the RDO and his staff come out of the office and close it. At about 9-30 a m two clerks entered the office by the back door. The agitators observing this demanded that the clerks should be handed over to them The leftist element in the mob instigated the members to resort to stone pelting. The agitators turned voilent and pelted stones causing injuries to the Tahsildar, DSP Kavali and 17 other police personnel. The mob also damaged furniture broke window planks and set fire to 12 files. Of these 12, four files relate to village officials and the remaining eight files relating to the references received from the Registration Department for fixation of proper value for the purpose of stampt duty. In view of the grave situation, the Tahsildar promulgated orders under section 144 Cr P.C. and the riotous mob was warned to disperse. As the warning had no effect, the Tahsildar ordered lathi-charge but in vain. The riotous mob intensified brickbating and they were in a menacing mood threatening the safety of the Police and the revenue personnel on duty and the Government records and Government property. The verandahs in the RDO's chamber were littered with stones. On acconnt of pelting of stones, the Tahsildar received stone hit, became giddy, fell down and bleed profusely through the nose. The stone throwing also resulted in an injurty to 15 police constables, one head-constable and one sub-inspector of the police. As the situation was getting out of control.

the Tahsildar ordered opening of fire after due warning. The police fired two rounds in which Mr. Chinthamreddy Sesha Reddy of Gouravaram village received a bullet injury. After this the mob dispersed. The injured Seshareddy was immediately taken to Kavali hospital. On the advice of the Medical Officer of Kavali Hospital, he was sent to headquarters Hospital Nellore for expert treatment, but he succumbed to the injuries on his way to Nellore. Inquest on the dead body was held by the Tahsildar, Nellore and the post mortem was conducted by the Medical Officer, Nellore. The dead body was handed over to his relative at Gouravaram village five kilo metres away from Kavali at 6.30 A.M. on 16-6-1979 by the Police. The body was cremated at 6.00 P.M the same day at Gouravaram. On the information that the fire was opened at Kavali and that the reinforcements were necessary to maintain law and order, two platoons of A.R. and two sections of APSP with gas section were despatched to Kavali at 12.30 P.M. the same day from Nellore with Sub-Inspector of Police No. 4 town Police Station, Nellore town. Road blocks were put at Inmadugu road junction near Pennar bridge to prevent the police party from going to Kavali. When the Police party started clearing road obstacle to go to Kavali, a mob of 1500 villagers, mostly Marxist sympathisers and some leftist elements subjected the police party and the vehicles to heavy stone pelting. After due warning the Sub-Inspector accompanying the platoons ordered the A.P. party to burst teargas shells to disperse the mob. They dispersed only after 28 tear gas shells and six hand grenades were used. Intensive road patrolling was arranged and protective guards were posted at the residences of the RDO and the Tahsildar Kavali. On learning about the death of Sesha Reddy a mob of 200 burnt the effige of RDO Kavali in front of his office at 4.30 P.M. on 15-6-1979. In connection with the acts of trespass, brick bating, burning of files, assault of public servants who were on duty by the members of riotous mob at the office of RDO Kavali on 15-6-1979 a case in Cr. No. 80/79 under sections 144, 148, 149, 436, 442, 427 and 307 IPC have been registered by Kavali Police and is under investigation Prohibitive orders under section 144 Cr PC. were promulgated on 15th June effective for seven days in Kavali The Collector and District Magistrate ordered a magisterial enquiry into the police firing and the P.A. to Collector and the addl, District Magistrate was appointed as Enquiry Officer. The situation is now under control.

(శ్రీ నల్లపరెడ్డి (శ్రీనివాసుల్ రెడ్డి :—ఇది పార్టీ దృక్పథముతో కాకుండా 11-40 a.m.
మానవతా దృష్టితో ఆలోచించవలసిన విషయం. అక్కడ మనిషి చనిపోవడం జరిగింది. ఫైరింగ్ చేయవలసిన పరిస్థితి కల్పించబడిందా లేదా అనేది ఉన్నత న్యాయస్థానములో వున్న వ్యక్తికి అర్హత ఉంటుంది. ఆర్.డి.ఒ, స్థాయిలోవున్న ఆఫీసరు పి.ఎ. టు కలెక్టరు ఇన్వెస్టిగేషన్స్ యిచ్చిన అధికారిని సమర్థించకుండా

వేరే విధంగా చేసే అవకాశం లేదు. ఈ ప్రభుత్వం నిజాయితీతో వ్యవహరిస్తూ వుంటే దానిని ముందుకు చేసుకొనవలసిన బాధ్యత దానిపై వుంది. పార్టీ ప్రతిష్టను కాపాడవలసిన బాధ్యత వుంది. న్యాయ విచారణకు ఏర్పాటుచేసి అధికారుల తప్పులేదని నిరూపించుకొనవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వుంది. హైకోర్టు జడ్జిచేత ప్రోబ్ చేయించవలసిన అవసరం వుంది, ఆర్.డి.ఓ. కార్యాలయములో జరిగిన సంఘటనలో టియర్ గ్యాస్ షెల్స్ ఏదలలేదు పెంటనే లారీ ఛార్జి చేశారు. ఇక్కడ ఒక డిబేటు కొరకు కాదు జరుగుతున్నది. బయట ప్రజలు వున్నారు. కసాయివాని మాదిరి చేయడం ప్రజాస్వామ్యములో న్యాయము కాదని చెప్పవలసిన అవసరం ఏర్పడింది. ఎలాంటి సంకోచము లేకుండా న్యాయ విచారణ జరిపించాలి. న్యాయ విచారణకు హైకోర్టు జడ్జిని నియమిస్తే ప్రజలు హర్షిస్తారు. వెనుకంజ వేస్తే ఎక్కడో, ఏదో వుండని అనుమానపడే పరిస్థితిని కల్పించవద్దు. అందువల్ల న్యాయ విచారణకు ఉత్తర్వులు యివ్వాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ) యం. వెంకయ్యనాయుడు :—కావలిలో ఫైరింగ్ అని తెలిసిన వెంటనే నెల్లూరునుంచి రెండు ప్లెటూన్స్ ఎ.ఆర్.పి.ని తెప్పించారు, దారిలో ఇనుమలూరు జంక్షన్‌లో బ్లాక్స్ పెడితే వాటిని మార్క్సిస్టులు, కమ్యూనిస్టుపార్టీ వారు పెట్టారని అక్కడి వారిని వారు ఎట్లా గర్తు పెట్టారో తెలియదు. బంద్ అన్ని పార్టీలకు సంబంధించినది. ఎడ్ల బండిని అడ్డముగా పెట్టిన మాట చాస్తవమే. ట్రాఫిక్‌కి అడ్డముగా పెట్టారని అక్కడున్న ఎడ్లబండిని ఛిన్నాభిన్నము చేశారు. ఈ దృశ్యము చూస్తే కడుపు తరుగుకు పోతున్నది ఆ సమయానికి అక్కడకు ఆనం సంజీవరెడ్డిగారు కనుక వెళ్లకపోతే అక్కడ భీభత్స పరిస్థితులు ఏర్పడి వుండేవి, పోలీసులు వారి యిష్టము వచ్చినట్లు కాలువలోకి, గుంటలలోకి త్రోసివేశారు. ఎడ్లను కొట్టారు. భాష్పవాయువును ప్రయోగించారు. మాకు 15, 20 గళ్లు దొరికాయి. 70 కుటుంబాలవరకు పరిశీలించడం జరిగింది. వారి యిష్టము వచ్చినట్లు గుళ్లను వదలడం జరిగింది. సీనియర్ నాయకులను పిలిచి మాట్లాడనయినా లేదు. 12 గంటల తరువాత మాత్రమే జరిగింది. పోలీసులు విచ్చలవిడిగా ప్రవర్తించడం జరిగింది. అందువల్ల ఈ సంఘటన మీద న్యాయ విచారణ జరిపించవలసిన అవసరం వుంది. డైరక్టుగా ఫైరింగ్ చేశారు. న్యాయ విచారణ వేయకపోతే వారి ఇన్‌వెస్టిగేషన్స్‌ని డౌట్ చేయడానికి అవకాశం ఏర్పడుతుంది. పోలీసు డిపార్టుమెంటుకాని, రెవిన్యూ డిపార్టుమెంటు కాని తప్పుచేసినట్లు ఒప్పుకోరు. ముఖ్యమంత్రి గారికి వేరే విధంగా రిపోర్టు వచ్చే అవకాశం లేదు. న్యాయ విచారణ కావాలని కోరుతున్నాము. అన్ని పార్టీల సభ్యుల కోరుతున్నారు. ముఖ్యమంత్రిగారు దానికి సమాధానం చెప్పకుండా మామూలు సిచ్యుయేషనే అని అనుకొంటే పరిస్థితి అదుపు తప్పి పోతుంది. ఈ ప్రమాదాన్ని నివారించవలసినదని కోరుతున్నాను.

(శ్రీ) గౌతు లచ్చన్న :—ముఖ్యమంత్రి గారు అధికారులు పంపిన స్టేట్‌మెంట్‌ని చదవడం తప్పనిసరి కనుక చదివారు. బాగానే వుంది, అది కంక్లూడ్ స్టేటుమెంట్ అని మా ఎలిగేషన్. సరియైనది కాదు, తప్పు అని మా అభి

అభిప్రాయం. తప్పు అనడానికి నిదర్శనములు చూపిస్తున్నాము. చనిపోయిన వ్యక్తి శేషారెడ్డి చాలా అమాయకుడు. అతడు ఉన్నదిగా ఓబుళమ్మంకే గురి పెట్టి కాల్చి చంపారు. తూటాతో – ల్చి చంపాము అని డి యస్. పి. ఒప్పు కుంటున్నారు. టెలిఫోన్ స్తంభాన్ని కూడ రంధ్రము చేసుకుని పై పంపిన సంఘటన అది. గాలిలో పేల్చలేదు. వార్నింగ్ యివ్వలేదు. డిమాన్స్ట్రేటర్స్ ఆర్ డి ఓ ఆఫీసులో చొరబడ్డారనేది పచ్చి అబద్ధము డెలిబరేట్ గా తయారు చేసుకుని చుట్టూ అర్థము. పోలీసును కావాలా వెట్టుకుంటే కిటికీలలోంచి కాల్పులు కాలుస్తూవుంటే ఆఫీసులోకి చొరబడ్డారనేది వచ్చి అబద్ధము

Sri K Venkataramaiah :—The Hon'ble Member is using "Pachhi Abaddalu" as unparliamentary word.

Mr Deputy Speaker :—That is not parliamentary.

(శ్రీ) గౌతు లచ్చన్న :—నాలుగవ ఛాన్స్ అరెస్టు అయిన వెంటనే లారీ చార్జి, వెంటనే తుపాకీ కాల్పులు.

(శ్రీ) సిహెచ్. శ్యామలరావు :—జరిగిన సంఘటనలపైన వాడు చెప్పింది కాదనడం లేదు. అన్ పార్లమెంటరీ పదాలు ఉపయోగించిన మాట వాస్తవమే లోని ప్రతిపక్ష నాయకులకు మిరహాయింపు యిచ్చారా ?

(శ్రీ) గౌతు లచ్చన్న :—డెప్యూటీ స్పీకర్ గారిని సెట్ స్క్రూలుపు పిలిపించి అన్ పార్లమెంటరీ పదాలు ఏమి వుంటాయో చెప్పవలసిందిగా కోరడం జరిగింది. ఆర్. డి. ఓ. ఆఫీసులోకి మనుష్యులు వెళ్ళారని చెబుతున్నాము. అలా వెళ్ళలేదు. కాల్పులు చాలా ఇన్ డిస్క్రిమినేట్ గా జరిగాయి. మనుష్యులను పట్టుకోడానికి కాల్పులు జరిగాయి. వార్నింగ్ కాని, గాలిలో పేల్చడం గాని జరగలేదు. నిజానిజాలు తెలుసుకొనడానికి న్యాయ విచారణ అడుగుతూ వుంటే లేదని చెప్పడం ప్రజలను మరికొంత అవమానపరచడమే అవుతుంది. ఇప్పటికి సత్యాగ్రహులు సత్యాగ్రహము చేసి 87 మంది అరెస్టు అయినారు 4వ జట్టు అరెస్టు చేయడం, వెంటనే తుపాకీ కాల్పులు జరపడం జరిగింది ఒకరిద్దరి తరువాత ఒకటి జరిగాయి. ముఖ్యమంత్రిగారు దూరదృష్టితో, విశాల భావముతో ఆలోచించి న్యాయ విచారణకు అంగీకరించాలి. మేజిస్టీరియల్ ఎంక్వయిరీ చేశాము. సరిపోతుంది. ఇంకేమీ అక్కర్లేదు, అంటే వారికి మెజారిటీ వుంది కాబట్టి ఆత్మ సంతృప్తి తప్ప ప్రజలు హర్షించరు. చాలా దూరము పోతుంది, మంచిది కాదు. న్యాయ విచారణ జరిపించి వారు చేసినది రైటు అంటే మేము సిగ్గు పడతాము. మేము పొరపాటు పడ్డామని మేము సిగ్గుపడేలా చేయండి. దాచిపెట్టారనే అపవాదును తెచ్చుకోవద్దు అని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

Sri S. Jaipal Reddy:—This House has just now witnessed two diametrically different versions on the same incident. Therefore, the opposition leaders have taken up for the Judical Enquiry. The Chief Minister must make some statement. He must have also explained as to why he does not consider the institution of Judical Enquiry proper and just. 11-50 a.m.

శ్రీ సిహెచ్. శ్యామల రావు: —అధ్యక్షా, సభలోకి సభ్యులు మారణాయుధాలతో ప్రవేశింపవచ్చునా ? వెంకయ్యనాయుడుగారి చేతిలో ఏదో మారణాయుధం కన్పిస్తోంది.

(నవ్వులు)

Mr. Deputy Speaker :—Don't bother. We are here to protect you.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి:—ఇది ఆర్ డి.వో. ఆఫీసులో జరిగింది. దీనిని సమాన హోదా గల మరో ఆర్.డి.వో. చేత విచారణ జరిపిస్తే అది నామ కార్థం విచారణ అవుతుంది. అది న్యాయమైనది కాదు. ముఖ్యమంత్రిగారు జ్యుడిషియల్ ఎంక్వైరి జరిపిస్తే ప్రజల కా హర్షిస్తా కనుక వారు ఇప్పటికైనా ఆ మాట చెబితే బాగుంటుంది.

Sri S. Jaipal Reddy :—When the Government is very clear in its conscience and the circumstances warranted, why should you hesitate to order Judicial Enquiry, unless it is something to hide.

Mr. Deputy Speaker :—It is for the Government.

Sri S. Jaipal Reddy :—Grave silence has deseended on the House, Sir.

Mr. Deputy Speaker :—The situation is such.

Dr. M. Chenna Reddy :—I do not want to add anything. But the hon. M mbers seem to feel while the opposition is very unhappy with the Congress-I, they have been able to give courage to two of my members Sri Sanjiva Reddy and Sri Srinivasul Reddy who have also spoke on the prestige of democracy Anyhow, let me say that the question of every such incident is not followed by Judicial Enquiry. Judicial Enquiry is not automatic. If it is automatic, for example, yesterday there was a similar firing in Poona where three people died. Even last time, when this question was raised, if there is some kind of an All India convention that after every such incident, there should be Judicial Enquiry, this State Government will have no objection. We believe that the Magisterial Enquiry should be given the status and the confidence it deserves. It has been the practice in the administration to adopt such methods. Therefore, it is nothing like going back nor any showing of disrespect to democratic functioning.

Sri S. Jaipal Reddy :—Firing took place in the office of the RDO. This is the voice of the people — Vox Populi.

Mr. Deputy Speaker :—After having made the statement by the Chief Minister — We have received an Adjournment Motion and also notices under 329— I disallow the adjournment motion and also the Notices under Rule 329. Now we will go to the next item of the Agenda.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు చదివిన రాతలు తప్పుల తడకలు. మేము న్యాయ విచారణ జరిపించాలని కోరుతున్నాము. బయట ప్రజలు కూడా కోరుతున్నారు. అలా జరగకపోతే రైతాంగంలో అలజడి వస్తుంది. మేము న్యాయవిచారణ జరిపించాలని కోరుతున్నాము. దాని కొరకే పోట్లాడతాము.

శ్రీ గౌతు లచ్చన్న :—అధ్యక్షా, మీ రూలింగుకు అభ్యంతరం చెప్పే అధికారం మాకు లేదు. మాకు చెప్పాలని కూడా లేదు. జ్యుడిషియల్ ఎంక్వయిరీకి ముఖ్యమంత్రిగారు అంగీకరించనప్పుడు కనీసం మీరైనా ఎడ్జరన్‌మెంట్ మోషన్‌ను ఎలౌచేసి మంచిచెడ్డలు చర్చించే అవకాశం అయినా ఇవ్వకపోవడంతో శాసనసభ్యులయొక్క హక్కును రక్షించలేకపోయారని మనవిచేయవలసి వుంది. తమ రూలింగ్ పట్ల అసమ్మతి తెల్పుతూ ప్రభుత్వం జ్యుడిషియల్ ఎంక్వయిరీ అంగీకరించనందుకు అసమ్మతిగా వాకౌట్ చేస్తున్నాము.

(The Leader of the Opposition Sri Gouthu Lachanna along with his party members then staged a walk out.)

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా, మేము రూల్ 329 క్రింద ఇచ్చాము. మాకు అవకాశం ఇవ్వాలి కదా, ఎడ్జరన్‌మెంట్ మోషన్‌ను, రూల్ 329 ను కలసి తీసుకోవడం ఎప్పుడూ జరగలేదు.

Mr. Deputy Speaker :—I will examine that separately.

Announcement regarding the Demise of Sri Prabhakarji, Bhoodan Leader.

Mr. Deputy Speaker :—It is unfortunate that a sad news has been received just now by the Office. The Great Sarvodaya leader and also the Bhoodan Leader Sri Prabhakarji was ailing all these days. He was critical in the Hospital and died this morning. His body was being brought from Guntur and expected to reach at 12 noon, which will be kept at Gandhi Gyan Mandir till 4 P.M At 4 P.M. it will be taken to Sivarampalli for cremation.

Dr. M. Channa Reddy:—The At-Home for the President also has been postponed.

MATTER UNDER RULE-329

(1) The Dispute between the Workers' Union and the I.D.L. Chemicals Ltd. Management.

* Sri G. Venkata Swamy :—There was an agreement on wages etc. between the Management and the Union of I.D.L. Chemical Limited, the period of operation of which was over by 31st December, 1978. The I.D L. Chemicals worker's union served a Charter of

Demands on 2nd December, 1978 on the Management. A series of discussions were held jointly before the Conciliation Officer and also before me. There was an understanding on the 11th May, 1979 between the Management and Union regarding the increase in total emoluments of the workers. According to this understanding every worker who is getting Rs. 411 will be given an increase of Rs. 89 per month from 1st January, 1979. But however, when the above understanding is put into a memorandum of settlement to be signed by both the parties, there was difference of opinion on the interpretation of draft terms of agreement.

Sri A. Narendra, President of I.D.L. Karmika Sangham started an indefinite hunger strike from 5th June, 1979. The Management however declared the lock out from 12th June, 1979. As there are no prospects of immediate resolution of the dispute Government referred the issues like attendance allowance, free meal supply leave travel concessions and job evaluation on a scientific basis for adjudication and also prohibited the continuance of lock out Orders were issued on 15th June, 1979. The Management lifted the lock out with effect from first shift on the 16th June, 1979. The hunger strike of Sri A. Narendra is still continuing as there was no settlement on the agreed conclusions even after six months of the expiry of the earlier settlement. The Labour Commissioner is still making efforts to bring about an amicable settlement.

Sri S. Jaipal Reddy :—The Hon'ble labour Minister has given just now an elaborate statement of the situation obtaining in the I.D.L. premises. Sir, the I.D.L. Management has been particularly intransignet in regard to the every legitimate and reasonable demands of the Union. I must say Sir, that our Labour Minister has been taking constructive interest in the problem, as a consequence of which some settlement was reached even before Mr. Narendra embarked on an indefinite fast. But the Management, after having entered in to an agreement and before formally signing the agreement, went back on the entire understanding and created the situation. On 2nd of this month, the Labour Commissioner called the Management for talks. The Management arrogantly and steadfastly refused to participate in the talks. So, Mr. Narendra the President of the Union was compelled to go on indefinite fast from 5th of this month.

Even you were good enough to call on Mr. Narendra and saw the situation for yourself. Sir, the I.D.L. Management conveniently and without any warrant whatsoever, declared the lock out. The Government promptly, was good enough, to prohibit the lock out. The Management, though it lifted the lock out continues to resist the legitimate demands of the Union.

Yesterday I happend to go to the I.D.L. Factroy myself. The Management agreed to have discussions in the immediate presence of the Labour Minister in a final attempt to resovle the outstanding issues confronting their factory. But what did the Managemnnt do? The Minister was away at Zhengirpet. The Police Commissioner was good enough to send the Minister. The I.D.L. Managing Director Mr. Varadarajan, who lives in an Ivory Tower, went to the Labour Minister before one of us could reach and told the Labour Minister that he has nothing to discuss and his decision was unalterable, irrevocable and final. Therefore, there is no point in continuing the discussions and went away before some of us could reach the place, that he was to meet the Chief Minister. I also learnt that he did not or could not meet the Chief Minister. The I.D.L. Managemnnt has not merely been able to disrespect the legitimate aspirations of the people but also has been able to defy the directives of the State Government with perfect impunity, Therefore, it is a question of prestige of Government. The Managemnt is able to disrespect not only the Union but also the Governmnt. Therefore, I would like to draw the attention of the Chief Minister to this issue. I would request the Chief Minister to intervene in the matter personally and warn the Management. The Government should take all such steps that are necessary to get rond this intransigent Management.

12-00 noon

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు స్వయంగా యీ విషయములో జోక్యం కల్పించుకుంటే తప్ప సమన్య పరిష్కారం కాదు. నరేంద్రగారు ఫాస్టు మొదలు పెట్టి 18 రోజులు అయింది. పరిస్థితి భయంకరంగా వుంది, వారు బలహీనపడి వారి పరిస్థితి అందోళనకరంగా వుంది. వారు స్వయంగా వెంటనే జోక్యం కల్పించుకోవాలి, లేబరు మినిస్టరుగారిని కూడ లెక్క చేయడం లేదు. లేబరు మినిష్టరుగారి పిర్టేజ్‌గా యీ విషయాన్ని ట్రీట్ చేయవలసిన అవసరముంది. ముఖ్యమంత్రి గారు వెంటనే జోక్యం కలిగించుకోవాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ సి హెచ్. కాళయ్య:—అధ్యక్షా, రాజధాని నగరమైన హైదరాబాదు పట్టణములోనే ఎక్కడైతే ప్రభుత్వం హెడ్ క్వార్టర్సు వున్నాయో – అక్కడే 16 రోజుల నుండి ఒక కార్మిక నాయకుడు నిరాహారదీక్ష చేస్తుంటే, ప్రభుత్వం కూడ కోరికలలో న్యాయం వుందని భావించిన తరువాత లేబరు మినిష్టరు, లేబరు కమిషనరు ఎఫర్టు చేస్తున్నప్పటికి కూడ ఒక ప్రయివేటు మేనేజ్‌మెంటు రాష్ట్ర ప్రభుత్వాన్ని, కార్మిక శక్తిని, కోరికలలో వున్న న్యాయాన్ని ధిక్కరించే సాహసం చేసిందంటే వారు ఎంత డిక్టటోరియల్‌గా వ్యవహరిస్తున్నారో ఆలోచించండి. వారికి వున్నటువంటి మొనాపలీ ఏమిటి? రాజధాని నగరములో వారు ఎదురులేనటువంటి యింత ధీమాతో వ్యవహరిస్తున్నారంటే మనందరికి అవమానం, సిగ్గుచేటు. ఇది కేవలము రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారికి,

లేబరు మంత్రిగారికి, శాసనసభ్యులకు, కార్మిక నాయకుడు నరేంద్రగారికి మాత్రమే కాదు. మొత్తం ఆంధ్ర దేశములో వున్న ప్రజలను ప్రజాశక్తిని, కార్మిక శక్తిని వారు సవాలు చేస్తున్నారనే విషయముగా మనము చాలా తీవ్రంగా తీసుకోవలసిన అవసరము వుంది. ఈనాటికి, కార్మిక శాఖ మంత్రిగారు చెప్పినప్పటికి రాష్ట్ర శాసనసభ దృష్టికి యీ విషయం వచ్చిందని తెలిసిన్పటికి, మేనేజింగు డైరెక్టరు వరదరాజన్ యింత అవివేకంగా, పొగరుపోతుతనంగా వ్యవహరిస్తున్నాడంటే ఇతనికి యింత బలం ఎక్కడినుండి వచ్చింది? ఈ పొగరు పోతుతనానికి ఒకసారి బుద్ధి చెప్పవలసిన అవసరము ది. అందువల్ల ముఖ్యమంత్రి గారు వెంటనే కల్పించుకొని ఉత్తర్వులు చేసి లేబరు కమీషనరు ముందు జరిగిన ఎగ్రిమెంటును అమలు జరపవలసిన అవసరము ది దానికి ముందు అతను ఏ పోలీసు బలగముతో అయితే యీ విధంగా వ్యవహరిస్తున్నాడో ఆ పోలీసు బలగాన్ని వెంటనే విత్‌డ్రా చేయవలసిన అవసరముంది రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఉత్తర్వులను ఆమోదించడానికి సిద్ధం కాకపోతే వెంటనే ఎంక్వయిరీని డిస్‌కనక్ట్ చేయాలని అడుగుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలతో అతను వెత్తనం సాగిస్తున్నాడు. భోగభాగ్యములు అన్నీ అనుభవిస్తున్నాడు. ప్రజలను కార్మికులను తిరస్కరిస్తున్నాడు చివరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని తిరస్కరిస్తున్నాడుగా బట్టి దీనిని సవాలుగా తీసుకొని వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కల్పించుకొని ఈ రోజు సాయంత్రానికల్లా మేనేజ్‌మెంటు లొంగి వచ్చేట్లు చేయవలసిన అవసరముంది. చావుబతుకుల్లో వున్న కార్మిక నాయకుడు నరేంద్ర గారి ప్రాణాన్ని కాపాడవలసిన అవసరము వుంది. ఆ విధంగా చేయకపోతే యీ రాష్ట్రములో నెత్తురు ప్రవహిస్తాయనే మాటను మనము అర్థం చేసుకోవలసిన అవసరం వుంది రాష్ట్ర ముఖ్యమంత్రిగారు వెంటనే జోక్యం కల్పించుకొని మేనేజ్‌మెంటు అంగీకరించేట్లు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి :—అధ్యక్షా, ఐ.డి.ఎల్. లో నరేంద్రగారు నిరాహారదీక్ష సాగిస్తున్న పాయింటానికి నేను జయపాల్ రెడ్డిగారు వెళ్ళాము. చాలా ప్రశాంతంగా జరుగుతోంది ముగ్గురు పోలీసు డిప్యూటీ కమీషనర్లు వచ్చారు. వాతావరణం చాలా ప్రశాంతంగా వుంది. మేమంతా నెగోషియేట్ చేస్తామంటే రాత్రి ఏడు గంటలకు లేబరు మినిస్టరుగారి ఇంటికి మేనేజింగు డైరక్టరు వస్తామని చెప్పడం మినిస్టరుగారి ఇంటికి మేము వెళ్ళేసరికి అంతకుముందే వెళ్ళిపోయాడు. ఎందుకు యీ మాయ చేశాడంటే అక్కడ వర్కర్సు ఆఫీసర్సును గెరావో చేస్తే వారి కంట్రోలులో వుంటే వారినుండి విడిపించుకోడానికి యీ మాయచేసి వెళ్ళిపోయాడు. నెగోషియేషన్సుకు వస్తామన్న పెద్ద మనిషి అక్కడ వుండకుండా మాయచేసి దగాచేసి ముఖ్యమంత్రిగారి ఇంటికి వెడుతున్నానని చెప్పి వెళ్ళాడట. అక్కడ వర్కర్సును కంట్రోలు చేయడం కష్టంగా వుంది 14 వ రోజు పరిస్థితి వుంది. చావు బతుకుల్లో ఒక నాయకుడు వుంటే పోలీసు బలగాన్ని పెట్టుకొని మంత్రిగారి మాటలను కమీషనరు మాటను వినడం లేదు. 89 రూపాయలు యిస్తామని అగ్రిమెంటులో సంతకంచేసి ఇ

ఎవరిని లెక్క చేయడం లేదు. ఆ మేనేజ్ మెంటు కోట్ల రూపాయలు సంపాదిస్తున్నది. రేపోమాపో చచ్చే కంపెనీ ఇండోనిప్పాన్ 680 రూపాయలు యిస్తూ వుంటే కోట్ల రూపాయలు సంపాదిస్తున్న యీ కంపెనీ 500 రూపాయలు యివ్వడానికి అంగీకరించి వెనక్కు పోతూ వుంటే, వెంకటస్వామిగారిని ధిక్కరించే పరిస్థితి వుంటే వారికి రక్షణ కల్పిస్తున్న ఆ పోలీసు బలగాన్ని వెంటనే ముఖ్యమంత్రి గారు విత్ డ్రా చేసి ఆ నాయకుడు చనిపోకుండా రక్షించాలని కోరుతున్నాను.

శ్రీ యం, ఓంకార్ :—అధ్యక్షా, ఈ సమస్య మీద మొన్న శుక్రవారము నాడు లేబరు మినిస్టరుగారు ఒక హామీ యిచ్చిన ప్రకారం ఒకటి మాత్రం నెరవేరింది. లాకౌటు ఎత్తేశారు. కాని మిగతా సమస్యలు పరిష్కారం కాలేదు.

ఆ రోజున మేము ఒక విషయం కూడా చెప్పాము. మేనేజిమెంటును ప్రాసిక్యూట్ చేయమని చెప్పాము. ఖచ్చితంగా ఈ కార్మికుల సమస్యలను కార్మికులకు అనుకూలంగా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినా శ్రీ నరేంద్రను నిరాహారదీక్ష నుంచి లేపుతామని చెప్పాము. కనీసం ఈ సాయంత్రానికయినా పరిష్కరిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పాలి. కార్మికులకు అనుకూలంగా పరిష్కరిస్తాము. నిరాహారదీక్ష బూనవలసిన అవసరం లేదని అయినా ఖచ్చితంగా చెప్పాలి. 12-10 p.m.

పెంచ్ సి ఎల్ లో లాకౌట్ కొనసాగుతున్నది. నేను దీని మీద 239 కింద్చాను. అచ్చట లాకౌట్ చాలాకాలం నుంచి కొనసాగుతున్నది. అక్కడ మేనేజిమెంట్ ఏకపక్షంగా ఉద్యోగులను తొలగించడం, 7 రోజుల పని ప్రవేశ పెట్టడం, ఇంకా కొన్ని ఆక్రమాలు చేస్తూ ఉండడం వల్ల సమస్య విషమించింది. కార్మికులు ఉద్యోగాలు లేకుండా బజారులో తిరుగుతున్నారు. మంత్రిగారు ఆ పెంచ్ సి ఎల్ లో లాకౌట్ ఎత్తివేసేటట్లు చూడాలి. అక్కడి కార్మికుల సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం కలుగజేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి (ఖమ్మం):—అధ్యక్షా, ఐ.డి.ఎల్.లో ఈ విధంగా జరగడం మొదటిసారి కాదు. ప్రతి ఎగ్రిమెంటు సమయంలోను ఈ విధంగా కార్మికులకు అన్యాయం జరుగుతున్నది కార్మికులకు అన్యాయం చేయడానికి ఇంకొక కొత్త యూనియన్ సృష్టించి తగాదాలు పెట్టి లాకౌట్ చేయడం పరిపాటి. ఈ సందర్భంలో కార్మికశాఖమంత్రి అయిన శ్రీ వెంకటస్వామి గారు చాలా చొరవ తీసుకొని లాకౌట్ ఎత్తివేయడానికి కృషి చేసారు. కార్మికులకు 89 రూపాయలు ఇప్పించుటకు ప్రయత్నం చేసారు. ఇచ్చట కార్మికులకు అన్యాయం జరుగుతూ ఉంటే మేనేజిమెంటుకు ప్రొటెక్షను ఇస్తున్నారు. శ్రీ నరేంద్ర నిరాహారదీక్ష చేస్తూ ఉంటే కార్మికులు చాలా ప్రశాంతంగా ఉంటున్నారు. అయినా మేనేజిమెంటుకు పోలీసు ప్రొటెక్షను ఇస్తున్నారు. మేనేజిమెంటు అన్యాయం చేస్తున్నది కనుక కార్మికులకు ప్రొటెక్షను కావాలి. అక్కడ పోలీసు బలగాన్ని ఎత్తివేయాలి. ఆ ఫ్యాక్టరీకి ఇచ్చే ఎలక్ట్రిసిటీ, వాటర్

కనెక్షన్స్‌ను డిస్‌కనెక్ట్ చేస్తే వారు ఎగ్రిమెంటుకు వస్తారు. కాబట్టి రాష్ట్రప్రభుత్వం వెంటనే ఈ పని చేయాలని కోరుతున్నాను. శ్రీ నరేంద్ర నిరాహార దీక్ష ప్రారంభించి ఈనాటికి 15 రోజులు అయింది. అతని పరిస్థితి సీరియస్‌గా ఉన్నది. కాబట్టి తక్షణమే కార్మికమంత్రిగారు, ముఖ్యమంత్రిగారు ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను

శ్రీ గౌతు లచ్చన్న:—ముఖ్యమంత్రిగారు, కార్మిక శాఖ మంత్రిగారు మొన్నచేసిన స్టేట్‌మెంటువల్ల కాని ఈవేళ చేసిన స్టేట్‌మెంటువల్ల కాని కార్మికులు చెబుతున్న విషయాలవల్ల కాని వారియొక్క ప్రయత్నం లోపం ఏ మాత్రమూ లేదని తేలిపోయింది. కార్మిక శాఖా మంత్రిగారు చాలా పట్టుదలగా కార్మికుల హక్కులను సాధించడానికి ప్రయత్నం చేశారు నిన్నటి పరిస్థితి చూసి ఈ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఛాలెంజి చేసిన సంఘటనగా ముఖ్యమంత్రి గారు ఎందుకు గమనించలేదో అర్థం కావడంలేదు ఇందులో ముఖ్యమంత్రిగారి జోక్యం అవసరం శ్రీ నరేంద్ర 15 రోజుల నుంచి నిరాహార దీక్షలో ఉన్నాడు నేను మాట్లాడవలసింది ఏమీ లేదు మేనేజింగు డైరెక్టరు వెళ్ళిపోయాడంట్లే, ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంటు ఏమిటని మేనేజింగు డైరెక్టరు అన్నాడని రుజువు అయింది. ఈ పరిస్థితిలో వాటర్, ఎలక్ట్రిసిటి కట్ చేయమని చెప్పడం కాదు. ప్రభుత్వానికి ఏ అధికారం ఉందో ఆ అధికారం వినియోగించి మేనేజింగు డైరెక్టరుకు ఏ రకంగా చేస్తే బుద్ధి వస్తుందో ఆ పద్ధతులు ముఖ్యమంత్రి గారు చెప్పాలి. అందువల్ల ముఖ్యమంత్రిగారు కార్మిక నాయకుని ప్రాణ రక్షణకు, కార్మికుల హక్కుల రక్షణకు ఏమి చర్య తీసుకోబోతున్నారో చెప్పాలని కోరుతున్నాను.

*శ్రీ జి. వెంకటస్వామి:— ఇందులో కొన్ని ముఖ్యమయిన ఫాక్ట్స్ ఉన్నాయి. అని నేను చెబుతాను తరువాత కావాలంటే ముఖ్యమంత్రి గారు చెబుతారు. డిశంబరులో వేజ్ అగ్రిమెంటు కాలం పూర్తి అయింది. ఆ తరువాత యూనియన్ తరపు నుంచి నోటీస ఇచ్చారు. నోటీసు యిచ్చిన తరువాత వేజ్ ఇంక్రీజు కోసం ప్రయత్నం చేయడం జరిగింది. దానిలో ఏమీ అనుమానం లేదు. యూనియన్ వారు చాలా పీసుఫుల్‌గా యాజిటేషన్ చేస్తున్నారు. వయోలెన్స్ యాక్టివిటీసు ఏమీలేవు. అక్కడ నిరాహారదీక్ష చేస్తున్నారు.చాలా రోజులనుంచి నిరాహారదీక్ష చేస్తున్నారు. మేనేజుమెంటు నిన్నటివరకు టైము అడిగారు. నిన్న వారు వస్తామంటే లేబరు కమీషనరును, యూనియన్ వారిని పిలిచాను, ఇందులో ఎక్కువ డిస్‌కస్ చేసింది ఏమీ లేదు. ఏదైతే 89 రూపాయలు ఇస్తామని చెప్పామో అదే ఆఖరి మాట అని వారు స్పష్టంగా చెప్పారు, డాఫ్టు అగ్రిమెంటులో ఉన్న ఇంటర్‌ప్రిటేషనే వర్కింగ్ సెటిల్‌మెంట్ చేయటకు ఎవరికయినా అప్పగించుటకు ఒప్పుకుంటారా అని నేను అడిగాను. హైకోర్టు జడ్జి అయినా, రిటైర్డు జడ్జి అయినా పరవాలేదు, ఒప్పుకుంటామని అన్నారు. నేను ఆ విషయంలో యూనియన్ నాయకులతో డిస్‌కస్ చేశాను. ఒక్క 5 నిమిషాలలో అగ్రిమెంటు చదువుకొని చేయవలసినదానిని హైకోర్టు జడ్జికి అప్పగించి వారి అభిప్రాయం చెప్పేవరకు ఉండము అని, దానికోసం చూస్తే చాలా ప్రాబ్లాంగు

అవుతుందని, లేబరు కమిషనరుకు కాని అప్పగించమని యూనియన్ వారుచెప్పారు ఈవేళ ఫ్యాక్టరీకి సెలవు. 8289 కింద ఇచ్చిన నోటీసుకు వారితో సంప్రదించుట కుదరలేదు, యూనియన్ వారు లేబర్ మినిష్టరును కాని కమిషనరును కాని చేయమని అంటున్నారు. కనుక ఇది మేనేజిమెంటు వారితో చెప్పి కాంప్రమైజు చేస్తామని హామీ ఇస్తున్నాను ఇందులో ముఖ్యమంత్రిగారు చెప్పింది ఏమి వుంది. వారిని పిలిపించి సెటిల్ మెంటు చేసుకోమని ఆయన చెబుతారు. చట్టంలో అమెండుమెంటు వచ్చేవరకు మేనేజిమెంటుమీద ఫోర్సు చేసి సంతకం పెట్టమని చెప్పడం కష్టం, మేము ప్రయత్నం చేస్తున్నాము, 18 రోజుల నుంచి నేను ఇ. ఎస్. ఐ. హాస్పిటల్ నుంచి నరేందర్ గారి మెడికల్ చెకప్ కోసం డాక్టరును పంపిస్తున్నాను. రిపోర్టులు బాగానే వస్తున్నాయి, ఫిక్ గా ఉందని చెప్పారు. మేము చూస్తున్నాము 1, 2 రోజులలోపల సెటిల్ మెంటు అవుతుందనే విశ్వాసం వుంది.

శ్రీ గౌతు లచ్చన్న :—బాగా ఉన్నది అని వస్తోంది కాబట్టి బాగా లేదు అని వచ్చేంత వరకు ఆలోచిస్తాము అంటారా ?

శ్రీ పి జనార్దనరెడ్డి :—ఇల్లీగల్ లాకౌట్ విషయంలో ఏమి పత్రను తీసుకున్నారు ? ఎందుకు అరెస్టు చేయలేదు ? మీరు ప్రాసిక్యూట్ చేశాము అని చెప్పడం సరిపోదు. దయచేసి ఇమిడియట్ గా వారిని అరెస్టు చేసి మాకు తెలియజేస్తారా ?

* శ్రీ జి. వెంకటస్వామి :—అధ్యక్షా, నేను మొదటిరోజే మనవి చేశాను. షోకాజు నోటీసు ఇవ్వడం జరిగింది. తరువాత వెంటనే నోటీసు ముట్టగానే నోటీసు బోర్డుమీద వేసేశాడు. లాకౌట్ ఓపెన్ చేసేశాడు. లీగలు ప్రాసీజరు చూస్తాము. మేము అన్నీ నడిపిస్తూ ఉంటామని మనవి చేస్తున్నాను. ఓంకారుగారు ఎస్. ఇ. ఎల్. లాకౌట్ విషయం మనవి చేశారు. నేను ఇందాక మరచిపోయాను. వారు పత్రికలలో చదవలేదేమో. నిన్న హాలిడే ఉన్నా గాని వారినందరినీ మేనేజిమెంటుని పిలిపించి లేబరు కమిషనరుగారి దగ్గర సెటిల్ మెంటు చేయడం జరిగింది. లాకౌట్ విప్పడం జరిగింది. పని స్టార్టు అయింది. 12-20a.m.

(2) Opening of Fire at Kepol Factory, Chirala.

శ్రీ గౌతు లచ్చన్న :— నేను కావలి మొన్న రాత్రికి వెళ్లే నరికల్లా చీరాలలో కాల్పులు జరిగాయట అని తెలిసింది. అప్పుడు నాకు ప్రయివేటుగా వార్త తెలిసింది. ఒక మనిషి చనిపోయినాడు అని తెలిసింది. అది ఏదో ఏల్. టి. డి. కంపెనీలో ఏదో స్ట్రయికు జరిగింది కాల్పులు జరిగాయి అన్నవార్తగా మొట్టమొదట తెలియడం జరిగింది. కాని నిన్న ఉదయం స్పష్టంగా కోరమాండల్ ఎగ్రో ఆయిల్ ప్రొడక్ట్సు కంపెనీ లిమిటెడ్ వారి ఫ్యాక్టరీలో జరిగిన సందర్భం ఇది అని తెలిసింది. అక్కడ జరిగిన పరిస్థితి ఏమిటంటే వారు ఇదివరలో లేబరు యూనియన్ తరపున ఇచ్చిన డిమాండ్సులో లేబరు యూనియన్ ఇదివరకు పరిష్కారం చేసుకోడానికి జరిగిన ఒక ఎగ్రిమెంటు ఉన్నది. ఆ ఎగ్రిమెంటు జరుగుతున్న

సందర్భంలో యూనియన్ కాకుండా అదనంగా ఒక కొత్త వ్యక్తిని మేనేజి మెంటువారు లేబరు లీడరుగా ఒకరిని వేసుకొని వారి చేత కంపెనీకి మద్దత్తు ఇవ్వ డానికి వీలైనటువంటి కొంతమందిని రిక్రూట్ మెంటుని అకస్మాత్తుగా ఎంప్లాయిమెంటు ద్వారాకాక మరి ఏ తీరుగా కాక వారు స్వ తంగా కొంతమందిని ఏంటీ లేబర్ యూనియన్ ఉద్యమాన్ని నడిపించడానికి వీలుగా కొంతమందిని వేసుకున్నారని చెప్పి వారు చెప్పారు. నేను కావలి నుండి ని న్న మధ్యాహ్నం సుమారు 3 గంటల ప్రాంతానికి చీరాల చేరడం జరిగింది అక్కడ ఫ్యాక్టరీకి వెళాను. అక్కడ ఎం.డి.ని. మేనేజరుని లేబరు ఆఫీసరుని యావన్మందిని కలుసుకున్నాను అక్కడ లేబరు అంతా చెబుతున్న వెర్షన్ ఏమిటంటే మేము చేసుకున్న ఎగ్రిమెంటు ప్రకారంగా అన్ని అమలు చేశాము అంటున్నారు కాని లేబరు యూనియన్‌కి వ్యతిరేకంగా రిక్రూట్ చేసిన వారిని అందరినీ వెంటనే ఫ్యాక్టరీ నుంచి తొలగించమని ఒకడిమాండు ఉన్నది ఆ తొలగింపు చేయలేదు అని అంటున్నారు. లేబరు యూనియన్ ప్రెసిడెంటు రాజీనామా ఇస్తే లేబరు యూని యన్‌కి మరొక వ్యక్తిని అధ్యక్షునిగా చేసుకోడానికి మేనేజిమెంటువారు ఇంటర్ ఫియర్ అయి పోటీ యూనియన్ పెట్టి అక్కడ కలత తెచ్చారు అన్నది ఈ సమ్మె చేసిన లేబరు యూనియన్ వారి వాదన వీరందరూ కూడా నిరసన వ్రతం 14 వ తేదినుండి ప్రారంభించారు ఆ యూనియన్‌కి ప్రెసిడెంటుగా ఉన్న రామారావు గారు. తరువాత సెక్యూరిటీ డిపార్టుమెంటు వారు లేబరు యూనియనుకి పోటీగా ఒక ఆసామీని, ఆనందరావు అనే ఆయనని ఒక లేబరు ఆఫీసరుగా హోదా లేక పోయినా వారికి ఒక హోదా కల్పిస్తూ వారికి అన్ని సౌకర్యాలు, ట్రాన్స్‌పోర్టు ఫెసిలిటీసు అన్నీ ఇచ్చి లేబరు యూనియను వర్కర్సుతో ఘర్షణ పడేట్లు చేశాగు. ఈ సంఘర్షణవల్ల వారికి వెరే మార్గం లేదని పరిస్థితిలోనికి దిగడం జరిగింది. ఉపవాసము కూడా జరుగుతూ ఉంది వారు బేచ్‌లు బేచిలుగా 16 వ తేదీన సత్యాగ్రహం చేసి అరెస్టు అవడానికి గేటు దగ్గరకు బేచెస్ బేచెస్‌గా వెళ్లడం ఆ సందర్భంలో పోలీసువారు మేము 144 వ సెక్షను డిక్లేరు చేసి ఉన్నాము మీరు ఇక్కడకు రాకూడదు అని మేము చెప్పినప్పటికి వారు వచ్చారు అని పోలీసువారి వాదన. 144 డిక్లేరు చేయలేదు అని ఈ లేబరు లీడర్ల వాదన. మొత్తం మీద వారు అరెస్టు అవడానికి వెళారు. వారు జట్లు జట్లుగా అరెస్టు అవుతూ ఉంటే మరొక ప్రక్క లాటీ చార్జి చేయడం జనం చిందరవందర కావడం దాని తరువాత రాళ్ళు రప్పలు రావడం, పోలీసు ఫైరింగు జరగడం జరిగింది. నేను డి.ఎస్.పి.ని సబ్ కలెక్టరుగారిని కలుసుకున్నాను, మొత్తముమీద పోలీసువారి వాదన ఎట్లా ఉంది అంటే మేము ఫైరింగు ఓపెను చేయకపోతే వారికి ప్రాణాపాయ పరిస్థితి వస్తుందని కాబట్టి వారు చేశారని వాదన చెబుతూ ఉన్నారు. నోటీసు ఇచ్చి మేము చేశామని మాత్రం వారు కూడా చెప్పడం లేదు. సరాసరిగా ఎక్కడ జరిగిన కాల్పులు అయినా కూడా మనుషుల మీదనే గురిపెట్టి జరిగిన కాల్పులు: అందువల్ల ఈ పరిస్థితిని మాత్రం ప్రభుత్వం ఆలోచన చేసి వెంటనే వారికి తగిన న్యాయం కల్పించడానికి పూనుకోవలసిందని మనవి చేస్తున్నాను.

(శ్రీ ఎం. ఓంకార్ :— ఇది ట్రేడు యూనియను హక్కులకు సంబంధించిన విషయం. మన రాష్ట్రంలో కార్మికులకు ట్రేడు యూనియను హక్కులు యజమానులు కాల రాస్తూ ఉన్నారు. చాల సందర్భాలలో ప్రభుత్వం యజమానులకు మద్దత్తుగా ఉంటూనే కార్మికులమీద కఠిన పాధింపు చర్యలు తీసుకుంటూ ఉంది.

శ్రీ గౌతు లచ్చన్న :— వారిమీద అక్కడ ఇప్పుడు రెండు కేసులు రిజిష్టరుచేసి ఉన్నారు. 22 మంది నేరస్థులుగా అరెస్టుచేసి పోలీసు సర్కిల్ ఇన్స్‌పెక్టరు ఇప్పుడు కేసులు బనాయించి రిజిష్టరు చేసి ఉన్నారు. అన్ బెయిలబుల్ పద్ధతిలో బనాయించి ఉన్నారు. ఇంకా ఎవరూకూడా అరెస్టుకి దొరకలేదు. నేను నిన్న కలెక్టరు, డి.ఎస్ పి, సర్కిల్ ఇన్స్‌పెక్టర్లతో మాట్లాడాను. మీరు ఏ పరిస్థితిలో అయినా రాజీ చేయడానికి ప్రయత్నించడం మంచిదని ఈ కేసులు ఆనే ప్రిస్టేజి పెట్టుకొని అరెస్టులు చేయవద్దని చెప్పడం జరిగింది మేము ఆలోచిస్తున్నాము అని వారు అన్నారు. కాబట్టి ప్రభుత్వం, హోం మంత్రిగారు ఈ విషయంలో చాల జాగ్రత్త వహించి ఉండాలి. ఇక్కడ అరెస్టులు అవి చేస్తే మిగతా లేబరు యూనియన్‌లోకూడా అందోళన వచ్చే అవకాశం ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్ :— ఇది ఫండమెంటల్‌గా ఒక వర్గ స్వభావానికి సంబంధించిన సమస్యగా మన ముందుకి వస్తున్నది. నిజంగా కార్మికుల న్యాయమైన హక్కులను రక్షించాలి అనే దృష్టితో కనుక అధికారులు వ్యవహరిస్తే సమస్య ఒక విధంగా శాంతియుతంగా పరిష్కారం అవుతుంది. పైగా కార్మికుడికి న్యాయం జరుగుతుంది. పెద్ద ఆందోళన ఉండవలసిన అవసరం లేదు. అట్లా కాకుండా కార్మికులను దోచుకోవడమే ప్రధాన వృత్తిగా పెట్టుకొన్న మేనేజిమెంటుకి ఏదోవిధంగా సపోర్టు చేయాలి అనే ఒక దృక్పథంతో మీరు పోయినట్లయితే ఆందోళన రావడమేకాకుండా చివరకు ప్రాణాలు తీసే వైరింగు రకు వెళ్ళడం జరుగుతూవుంది. ఇక్కడ మొత్తంమీద మనం చూసినట్లయితే అధికారులుఎవరైతే అక్కడ రంగంమీద ఉన్నారో వారు కాస్త ఓపికగా జాగ్రత్తగా వ్యవహరించి సమస్యను పరిష్కరించినట్లయితే లేదా ఆ రకంగా అక్కడ యూనియన్ నాయకులతో సంప్రదించి కార్మికులతో సత్ సంబంధాలు కలిగి ఉన్నట్లయితే వైరింగులవరకు వచ్చేది కాదు. ఇంతకూ తీవ్రమైన ఆందోళన జరిగిన చోటు కూడ వైరింగులు జరుగలేదు. ఉదాహరణకు ఐ. డి. ఎల్ లో ఏమీ సంఘటనలు జరగలేదు. సాణ్యం సిమెంటు ఫ్యాక్టరీలో దాదాపు 60,70 రోజులు ఆందోళన జరిగినా అక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగలేదు. ఇక్కడ ఎందుకు జరుగుతూ ఉన్నాయి ? అంటే అక్కడ ఉన్న అధికారులు మనస్తత్వం ముఖ్యంగా మేనేజిమెంటుని బలపరచాలి అన్న వైఖరి తీసుకోవడం మూలంగా వస్తూఉంది. కాబట్టి ముఖ్యమంత్రిగారిని కోరేది ఏమిటంటే ఇక్కడకూడా న్యాయ విచారణకోసం ప్రభుత్వం పూనుకోవడం మంచిది. మెజార్టీరియల్ ఎక్వయిరీ కాదు. ఎందుకంటే ఇది ఫండమెంటల్ సమస్య ట్రేడు యూనియన్ హక్కులను కాపాడే సమస్య. అధికారులు ప్రభుత్వము కార్మికుల న్యాయమైన కోరికలను సపోర్టు చేయడానికి కంకణము కట్టుకోడానికి వీలుగా

మనం చేయవలసిన సమస్య. కార్మికులకు వ్యతిరేకంగా దోపిడీనే ప్రధాన వృత్తిగా పెట్టుకొన్న మేనేజిమెంటుకి సహాయం ఇవ్వకూడదనే సమస్య దీనిలో ఇమిడిఉన్నది కనుక ఈ కాల్పుల సమస్యలోకూడా-ఈ చీరాల పైరింగులోకూడా న్యాయవిచారణ జరపాలని కోరుతూ ఉన్నాను. వారి మీద పెట్టబడిన కేసులు అన్నీ ఉపసంహరించాలి. బోగస్ యూనియన్ హక్కులు కాపాడాలి.

Dr M. Chenna Reddy:—Sir, on 16-6-1979 at about 5-45 hours nearly 150 muta workers of Kepole factory who belongs to un-recognised Union and form minority and who are on strike demanding the removal of newly appointed additional security guards by the Kepole management from 14-6-1979 formed into an unlawful assembly near Kepole factory gate inspite of prohibitory orders promulgated under Section 144 Cr. P.C. One Ramarao was on hunger-stike in front of the factory from 8.45 hours 16.6.1676. They tried to enter the factory premises forcibly demanding additional security guards recently appointed by the management should be removed. They further wanted that the workers who are working in the factory should stop work. These persons pelted stones on the police party which prevented them from entering the factory due to which the Circle Inspector of Police and two Sub Inspectors of Police and two local police constables and ten A R.P.Cs and two guards of Kepole factory were injured. One A.R. L.N K. 1039 Naik received head injury and was shifted to Government hospital, Chirala. As lathi-charge and ten geargas shells proved futile the Circle Inspector of Police ordered of opening of fire at about 5-50 hours and five rounds were fired. Three persons received bullet injuries and were admitted in Government Hospital, Chirala by the striking workers. One Asirvadam of Chirala who is aged 25 years and who is a helper in Kepole factory received a bullet injury and later died in Government Hospital, Chirala about 7 hours on 16 th June 1979. The other two workers injured in the firing were shifted to the Govenment General Hospital, Guntur. After receiving the information about the opening of fire by police the District Magistrate, Prakasam visited the scene of offence. The Collector, Prakasam ordered Sub Divisional Magistrate. Ongole to conduct magesterial enquiry to the opening of fire by Police The situation is under contral at present.

12-30 p.m.

శ్రీ యం. వెంకయ్య నాయుడు :—నిన్న సాయంత్రం లచ్చన్నగారితో పాటు నేనుకూడా అక్కడికి వెళ్ళాను. చీఫ్ మినిస్టరుగారు యిచ్చిన రిపోర్టు ప్రకారం సిట్యుయేషన్ కంట్రోల్‌లో వుంది. చూడడానికి సిట్యుయేషన్ కంట్రోల్‌లో వుందేమోగాని అది యింకా వెరిగి పెద్దయ్యే ప్రమాదం కనపడుతున్నది. మీగతా ట్రేడ్ యూనియన్స్ అన్నీ ప్లాన్ చేస్తున్నాయి. వీళ్ళకు సంబంధంగా వున్న అన్ని సర్వీసెస్‌ను పారలైజ్ చేయాలని వారు ప్లాన్ చేస్తున్నారు. మేము అక్కడికి వెళ్ళిన తరువాత ఫాక్టరీ యాజమాన్యంతో, పోలీసు

అధికారులతోను, కార్మికులతోను మాట్లాడాము. కొద్దిగా చాకచక్యంగా వ్యవ రించి వుంటే ఈ ఫైరింగ్‌ను ఎవాయిడ్ చేసే అవకాశం వుంది. ఇక్కడ ముఖ్య మంత్రిగారు కూడా తమ స్టేట్‌మెంట్‌లో ఒప్పుకున్నారు. 150 మంది మాబ్ అన్నారు. 150 మందిని కంట్రోల్ చేయడం, 144 వ సెక్షన్ పెట్టి వాళ్ళను అరెస్టు చేయడం పెద్ద సమస్య కాదు. లాఠీచార్జి చేయడం కూడా పెద్ద సమస్య కాదు. ఉన్న జనం కూడా 107 వాళ్ళ ముఠా. పోలీస్ ఫోర్స్‌కూడా అంత ఎక్కువగా లేదు ఎడిషనల్ పోలీస్ ఫోర్స్‌ను తీసుకువచ్చి వాళ్ళందరిని అరెస్టు చేసి వుంటే ఒక పేద కార్మికుని ప్రాణాలను కాపాడగలిగే అవకాశం వుండేది. ఎక్కడికక్కడ కాల్పులు జరిపించడం, ఆ తర్వాత మెజిస్టీరియల్ ఎంక్వయిరీ అవడం మన పాలిట మన బాధ్యత పదులుకున్నాం అనుకుంటే మాత్రం చాలా ప్రమాదానికి దారితీస్తుంది. ఈనాడు కూడా ప్రతిదానికి మరణమే పరిష్కార మార్గమయితే ఇది చాలా అన్యాయం అవుతుంది. ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. భవిష్యత్‌లో యిలాంటి సంఘటనలు జరగకుండా, యిలాంటివి- వచ్చినప్పుడు-లా ప్రకారం కార్మికులు సమ్మె చేసినప్పుడు. చట్ట ప్రకారం 144 వ సెక్షన్ పెడుతున్నాం, మిమ్ములను అరెస్టు చేస్తున్నాం అని వారిని లారీ ఎక్కించినప్పటికి కాదని ఎవరూ కూడా బయటికి రారు. పోయే ప్రసక్తి లేదు. పోయినాకూడా దానికి కావలసినటువంటి చర్యలు మనం తీసుకోవచ్చు. ఇప్పుడు జరిగిపోయిన సంఘటనలో మాత్రం నాన్-బెయిల్ బుల్ వారంట్ యిస్యూ చేసి వారందరిమీదా చార్జిషీట్ పెట్టాలనేది పోలీసు దృక్పథంగా కనిపిస్తుంది. మా కోర్కెలు న్యాయమయినవే కాబట్టి, మేనేజ్‌మెంట్ కొంతమంది బయటివాళ్ళ సపోర్టు తీసుకుని మమ్ములను కొట్టింది కాబట్టి మేము ఫైట్ చేయాలనే ఉద్దేశంతో వారు వున్నారు. అందుకని ముఖ్యమంత్రిగారికి మనవి చేసేది ఏమిటంటే లేబర్ కమిషనర్ ద్వారా గాని, డిప్యూటీ లేబర్ కమిషనర్ ద్వారాగాని ప్రకాశం జిల్లా కలెక్టర్ గారితో చెప్పి యాజమాన్యానికి వర్కర్స్‌ను కూర్చోబెట్టి వారి మధ్య సెటిల్‌మెంటు అయ్యేట్లు చూడడం మంచిది రెండు దెబ్బలు తగిలితే తగిలి యుండవచ్చు పోలీసు వాళ్ళకి. మేము కూడా చూసాం. కాని కార్మికులలో చాలా మందిని నిర్దాక్షిణ్యంగా కొట్టారు. పోలీసులకు దెబ్బలు తగిలాయి కాబట్టి దీనిపైన ఏ విధమైన చర్య తీసుకోవాలి అనే ఉద్దేశం ఉండకూడదు. ఎందుకంటే చీరాలలో ఐ.ఎల్.టి.డి. వుంది. ఆర్టీసీ వుంది. అక్కడకూడా ఇది స్ప్రెడ్ అయితే సెట్యురేషన్ అటోమెటిక్‌గా కౌంట్ ఆఫ్ ఆర్డర్ అవుతుంది. అందువల్ల అలాంటి పరిస్థితి కల్పించకుండా కావలసిన చర్యలు తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రిగారికి కోరుతున్నాను. ఏ వేల రూపాయలు నష్టపరిహారాన్ని ఫిక్సెడ్ డిపాటిట్‌లో వేసి దానిపై వచ్చిన వడ్డీని మాత్రమే ఆ కుటుంబానికి యిస్తామని చెప్పడం జరిగింది. ఒక సంవత్సరం, రెండు సంవత్సరాల చిన్న బిడ్డలు వున్నారు. వాళ్ళ తల్లిదండ్రులు చాలా పెద్ద వాళ్లు వున్నారు. ఈ నష్ట పరిహారం చాలదు. ప్రభుత్వం తరపున యింకేదైనా నష్టపరిహారాన్ని యిచ్చే మార్గాన్ని చూడవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గొతు లచ్చన్న :—అధ్యక్షా, చీఫ్ మినిస్టర్ గారి స్టేట్ మెంటులో నేను చెప్పినటువంటి కేసుల రిజిస్ట్రేషన్ పాయింట్ రాలేదు. 22 మందిపై కేసులు రిజిస్టర్ చేసినారు. ఆ 22 మందికూడా అరెస్టుకు దొరకడం లేదు. అక్కడ పీస్ రెస్టోర్ కావాలంటే ఆ 22 మంది కార్మిక నాయకులు బైపార్టైట్ చర్చల్లో పాల్గొనాలి. అక్కడ డిప్యూటీ లెబర్ కమీషనర్ గారు అందరిని కలిసి ఒక రాజీ కుదుర్చాలనే ప్రయత్నంలో వున్నారు. డిప్యూటీ లెబర్ కమీషనర్ ఫ్రంట్ గుంటూరు క్యాంపు వేసారు. జాయింట్ కలెక్టరు కూడా క్యాంపులో వున్నారు. కేసుల విషయంలో గవర్నమెంటు ఏదైనా డైరెక్షన్ యివ్వకపోయినట్లయితే వాళ్ళను అరెస్టు చేయాలని పోలీసువాళ్ళు వున్నారు. పరిస్థితి మరింత వర్సన్ అవుతుంది కాబట్టి ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు వారి అభిప్రాయాన్ని సెలవివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పెాచ్. విఠల్ రెడ్డి :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు అక్కడి అధికారుల యొక్క రిపోర్టు సైన స్టేట్ మెంట్ యిచ్చారు. కాని అట్లా కాకుండా వారు యిక్కడి నుంచి ఒక ఉన్నతాధికారిని పంపించి వివరాలు సేకరించి, సరైన సక్రమమైన స్టేట్ మెంట్ యిస్తే బాగుండేది. అక్కడ ఒంగోలు, చీరాలకు 8 కిలోమీటర్ల దూరంలో వున్న జాండ్రపేటలో కేపాల్ ఫ్యాక్టరీ వద్ద 120 మంది శాంతియుతంగా తమ ఆందోళనను కొనసాగిస్తుంటే ఉద్రిక్త పరిస్థితి ఏర్పడి ఫైరింగ్ జరిగింది అందులో ఆశీర్వాదం అనే కార్మికుడు మరణించాడు. శాంతియుతంగా జరుగుతున్న దానిని రెచ్చగొట్టేందుకు— మొదట ఏ విధమైన చర్యలు తీసుకోకుండా— మొదటనే పోలీసులు ఫైరింగ్‌కు పూనుకోవటం సరైన పద్ధతి కాదు. దీనితోపాటు ఆ కార్మికులపై కేసులు పెట్టేందుకు కూడా పూనుకుంటున్నారు. ఒక ప్రాణం పోయింది ఐదు వేల రూపాయలు నష్టపరిహారమిచ్చామని చెప్పారు. అది సరిపోదు. ఇంకా అదనంగా కేటాయించాలి. దానితోపాటు ఈ తప్పు ఎవరిది అని తేలుసుకునేందుకు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని కోరుతున్నాను. ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ఈ ఫైరింగ్‌లు జరుగుతున్నాయి. కాబట్టి న్యాయమూర్తి చేత విచారణ జరిపిస్తే తప్పు ఎవరిదో తెలిసిపోతుంది. కార్మికులు అతిక్రమించారా లేక పోలీసులు అతిక్రమించారా? ఎవరి వల్ల ఇది జరిగింది అనేది తేలిపోతుంది కాబట్టి ముఖ్యమంత్రిగారినిన్యాయమూర్తితో విచారణ జరిపించాని కోరుతున్నాను. ఇందులో పార్టీ బేధాలు లేవు. కాంగ్రెస్ (ఐ) వారు కాని, ఇతరులు కాని అందరూ కూడా న్యాయ విచారణ గురించి అంగీకరించాలి. అట్లాగే ముఖ్యమంత్రిగారు కూడా అంగీకరించాలని నేను మనవి చేస్తున్నాను.

డాక్టర్ యం. చెన్నా రెడ్డి :—అధ్యక్షా, ఇందులోని విషయాలు గౌరవ ప్రతిపక్ష నాయకులు చెప్పినదానికి, దీనికి పెద్ద తేడా లేదు. అక్కడ డిప్యూటీ కమీషనర్ (లేబర్) ను తొందరగా పరిష్కారం చేసి రిపోర్టు పంపమని కోరుతాను. ఒక విషయం నేను యిదివరకే చెప్పాను. అది అన్‌రికగ్నైజ్‌డ్ యూనియన్. మైనారిటీ వాళ్లు చేసినటువంటిది. దీనివల్ల లేబర్ సాంప్రదాయాలు దెబ్బతిన

కుండా వారు చూసుకుంటారని నాకు తెలుసు. అయితే డిప్యూటీ కమీషనర్ (లేబర్) నుంచి త్వరలో రిపోర్టు తెప్పించి వాళ్ళపైన కఠినంగా చర్య తీసుకోవాలని కాకుండా వీలైనంత వరకు సామరస్యంగా వ్యవహారం చేయడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ గొతు లచ్చన్న :—ఆ లీడర్స్ కూడా చర్చలలో పాల్గొనాలి కదా? వాళ్ళు కాంగ్రెస్ (ఐ) వాళ్ళే. కాంగ్రెస్ (ఐ) కి వ్యతిరేకులు కారు. వాళ్ళను అరెస్టు చేస్తారనే భయంతో చర్చలకు రాకుండా దూరంగా వున్నారు. కాబట్టి వారు చర్చలను సాగించడానికి తగిన అవకాశం కల్పించాలి.

MOTION

re : Extension of Time Limit for the presentation of eport of the House Committee.

Sri N Ganapathi Rao :—Sir, I beg to move :

" That the time limit for the presentation of the Report of the House to enquire into the allegations made by Sri M. Eranna, MLA regarding his entry into the Math at Mantralayam, be extended upto the last day of the present meeting of the Andhra Pradesh Legislative Assembly. " 12-40 p. m.

Mr. Deputy Speaker :—Motion moved. The question is :

" That the time limit for the presentation of the Report of the Committee of the House to enquire into the allegations made by Sri M.Erranna, MLA regarding his entry into the Math at Mantralayam be extended upto the last day of the present meeting of he Andhra Pradesh Legislative Assembly. "

The motion was adopted and the time extended.

Government' Bills.

(1) The Hyderabad Municipal Corporations (Amendment) Amending Bill, 1979.

Sri P. V. Chowdary :—Sir, I beg to move for leave to introduce the Hyderabad Municipal Corporations (Amendment) Amending Bill, 1979.

Mr. Deputy Speaker :—Motion moved.

Sri P. Sundariah :—I am opposing it.

రూల్స్ ఆఫ్ ప్రొసీజర్ పరికారం మొన్న ఒక పర్యాయం చెప్పాము కాననసభను తృణీకరించి ఆర్డినెన్స్ ద్వారా తెచ్చే ప్రతి బిల్లును మేము యింట్రడక్షన్ స్టేజ్‌లోనే వ్యతిరేకిస్తామని.

See Rule 90 (4). "The period of a notice for a motion for leave to introduce a Bill under this rule shall be ten days expiring on the day previous to the day on which the motion is made, unless the Speaker allows the motion to be made at shorter notice." స్పీకరు గారికి సర్వాధికారాలు ఉన్నాయని యిదివరకు చెప్పాను. అది సమస్య కాదు. నోటీస్ అంటే మెంబర్స్‌కు నోటీసు గవర్నమెంటు డిపార్ట్‌మెంట్‌కు మంత్రికి, స్పీకర్‌కు రహస్యంగా యిచ్చినది కాదు. ఇటువంటి బిల్లు శాసనసభలో పెడుతున్నామని పోర్ మీద తీసుకురాకుండా సర్కులేట్ చేయవచ్చు ఏరోజు తీసుకోబోతారో సర్కులేట్ చేసినవాటికి దీనికి మధ్యన 7 రోజులు గాప్ ఉంటుంది. నోటీసు అంటే ఎవరికి నోటీసు? దానిని యింటర్‌ప్రిట్ చేయాలి. అదరం కలిసి పోతున్నాము అనేగాని రూల్స్ ఆఫ్ ప్రొసీజర్ గా లేదు. I want to know the period for leave to introduce a Bill. Under this Rule it shall be ten days expiring on the day previous to the day on which the motion is made unless the Speaker allows the motion to be made at shorter notice నోటీసు ఎవరికి యివ్వాలి? అధ్యక్షులకు యివ్వాలనా? పార్లమెంటరి సాంప్రదాయం ప్రకారం బిల్స్ మాకు ఎందుకు వారం రోజులు నోటీసులో యివ్వాలని చెప్పినది కారణం ఏమంటే మేము స్టడీ చేసుకొని కావలసిన అమెండ్‌మెంట్స్ వ్రాసుకొని సాధకబాధకాలు తెలుసుకొనేదానికోసం, యితర పనుల బట్టి ఈ బిల్లు అవసరం అనుకుంటే ఆ బిల్లుకు హాజరు చేసే దానికి మాకు 7 రోజుల నోటీసు కావాలి. కన్సరన్ మినిస్టర్‌కు, కన్సరన్ట్ డిపార్ట్‌మెంటుకు నోటీసు కాదు. స్పీకరు పర్మిషన్ లేకుండా యిక్కడికి రాదు. కాబట్టి మాకు నోటీసు యివ్వడం తప్పనిసరి. అది చేయాలి. మీ ద్వారా శాసనసభ ద్వారా మాకు రావాలి Notice means notice for members అని ఉండాలి. ఆర్డినెన్స్, ఆర్డినెన్స్‌లు ఉన్నాయి అనుకోండి. ఆర్డినెన్స్ మొదటి రోజు తెస్తారు అని ఏమి వున్నది? టేబుల్ మీద పెట్టడం కాన్‌స్టిట్యూషన్‌గాని అవతల ఆరు వారాల లోపల ఎప్పుడైనా పెట్టుకోవచ్చు. ఇప్పుడు మేజారిటీ వున్నది కాబట్టి నాలుగవ తారీఖు ఎడ్జర్న్ అయ్యేట్లయితే లివ తారీఖు అన్ని బిల్స్ పెడితే—ఎక్‌స్ట్రీమ్ కేస్. పెడ తారని కాదు-ఆర్డినెన్స్ ఆరు వారములు అయిపోయింది. ఈ రోజు పాస్ చేయకపోతే వీలు లేదు. చేయమంటే యాక్చువల్‌గా చేయవచ్చు ఆ యింటర్‌ప్రిటేషన్ లేకుండా Notice means notice for the members. అది వారం రోజుల ముందర యిస్తే తీసుకోవాలి. అంత కొంప మునిగి అర్జంట్ అయి ప్రజలకు అవసరం ఉండి అన్ని చేయవలసిన పని ఏమైనా వున్నదా? ఈ రోజు బిజినెస్ సైక్లోన్, నెక్స్ట్ రెండు బిల్లులకు నిన్న లీన్ యిచ్చాము. వారం రోజులు ఉన్నా లేక పోయినా ఎజెండా బట్టి మీరు ప్రతిపాదించిన బిల్స్ కాదు రాబోయేది. బిజినెస్ ఎడ్వయిజరి కమిటిలో మనం అంగీకరించాము. 20-6-79 తిరుమల తిరుపతి దేవస్థానం బిల్లు. అది అవసరమైనా కాకపోయినా బిజినెస్ అడ్వయిజరీ కమిటిలో

దానికి ప్రయారిటి యిచ్చాము. I am not raising it వి ఖమ్మట్లం మున్సిపల్ కార్పొరేషన్ బిల్, 1979 21-6-79 నాటికి యిచ్చాము ఈ రెండు పూర్తి అయితే - అంత ఫ్లోర్ గా స్పూర్తి అవుతుందని అనుకోవడం పొరపాటు హైదరాబాద్ లో యిన్ క్లూడ్ చేసినది - ఆంధ్రప్రదేశ్ ఆంధ్ర పరియా ఎస్టేట్ ఎబాలిషన్ అండ్ కన్వర్షన్ యిన్టు రైత్వారీ ఎమెండ్ మెంట్ బిల్. దీనికి న్యాయంగా కావలసిన సమయం తో ప్రయారిటి యివ్వడం అవసరం. లాంక్ ఎక్విజిషన్ యాక్టు, 1989 రివైవల్ కు ఒక ఆర్డర్ లో యిచ్చాము. 2 వ తేదీ తరువాత బిజినెస్ అడ్వైజరీ కమిటీ ఏమి చేస్తుందనేది నిర్ణయించకపోయినా ఆఫీస్ ఈ రకంగా యిస్తున్నది Where is the urgency to waive the rule 7 రోజులు నోటీసు కావాలి. ఆర్డినెన్స్ బిల్స్ అన్నిటిని శాసనం చేసే దానికి 7 రోజులు నోటీసు లేకుండా స్పెషల్ పర్మిషన్ తీసుకొని ఈ రోజు యిట్రడ్యూస్ చేయవలసిన అవసరం ఏమి వచ్చినది? బిజినెస్ అడ్వయిజరీ కమిటి డిసైడ్ చేయాలి. అసెంబ్లీలో చర్చకు పెట్టుకునే దానికి తప్ప ఈ రోజు లిస్ట్ కు పెట్టడానికి అవసరం లేదు unless the Speaker permits. మీరు పర్మిట్ చేసి ఉండవచ్చు ఉండకపోవచ్చు. మాకు తెలియదు మీరు చేసే ఇంటాన్ని ప్రిజ్యూమ్ చేయాలి యిక్కడికి వచ్చింది కాబట్టి. It is the function of the Speaker to waive that thing without going into these things and without knowing whether urgency is there or not? అదేమి లేకుండా చేసినప్పుడు This is not the proper way. Government forced the Speaker అర్జంట్ అర్జంట్ అని చెపితే ప్రతిదీ స్పీకర్ సూపర్ సీటిసైజ్ చేసి యిది అర్జంట్ కాదు. వారం రోజుల తరువాత తీసుకోవాలి అనేది It embarasses the Speaker every time to oppose the Government Speaker is the custodian. After all he is elected by majority which is th ruling party అందుచేత ఈ చిక్కులు ఉన్నాయి. స్పెషల్ రూల్ యిచ్చినప్పుడు కనీసం మాకు యింటిమేట్ చేయాలి. ప్రిజంప్షన్ కాదు. మొన్న ఆర్డినెన్స్ తెచ్చినప్పుడు స్పీకర్ గారు అన్నారు, ఆర్డినెన్స్ తేబోతున్నారని నాకు చెప్పారా? అది తెలిసి ఉండి నేను సైన్ చేస్తే నన్ను విమర్శించడం సరైనది గాని, నన్ను మాత్రం కాన్ఫిడెన్స్ లోకి తీసుకున్నారా? వారు బిల్లు తెచ్చారు. అడ్జర్న్ అయిన తరువాత చేశారు అన్నారు. స్పీకర్ గారు చెప్పారు కాబట్టి నమ్ముతున్నాను. వారికి చెప్పి ఉండకపోవచ్చు. నేమ స్పీకర్ గారికి మనవి చేస్తున్నాను. వారు యిక్కడ లేకపోయినా ప్రొసిడింగ్స్ అన్నీ వారి దగ్గరకు పోతాయి కాబట్టి చెపుతున్నాను ఆర్డినెన్స్ ఫైల్స్ అన్నీ తెప్పించుకొని ఏ తారీకున ఆర్డినెన్స్ ప్రపోజల్ పెట్టిడిపార్టుమెంట్ ఫైల్ లో ఏ రోజున ఏ సెక్రటరీ ఏ మినిస్టర్ సంతకం చేశారో ఆ ఫైల్ తెప్పించుకొని చూసినట్లయితే తెలుస్తుంది. కావాలని శాసనసభను, స్పీకర్ ను యిద్దరిని మధ్య పెట్టి గవర్నమెంట్ ఆర్డినెన్స్ తేవాలి అనుకొన్న విషయం చెప్పకుండా Behind the back of the Speaker యివన్నీ చేస్తున్నారని చెప్పాల్సి వస్తున్నది. ఆ ఫైల్ వారికి రాకపోతే I apologise. I want the Speaker

to see the files and show to the opposition leaders. ఈ క్వశ్చన్ వచ్చినప్పుడు యిది యిన్‌ప్రాపర్ ప్రొపోజర్. స్పీకర్ పర్మిషన్ యిచ్చారని ప్రెజ్యూమ్ చేసుకుంటున్నాము. ఏకాన్‌ను ఎట్లా వైని డైండర్స్ చేశారో అదే రీతిగా దీనికి కూడ సంతకం ఏమైనా వచ్చినదో నాకు తెలియదు. ఇది అర్జుమెంట్ లేదు: ఇదివరకు స్పీకర్ రూలింగ్ యిస్తే You can't go back on the ruling, That is the unfortunate situation. మంత్రిగారు యిది వాయిదా వేసుకొని వారం రోజులు చూసిన తరువాత ఆ రోజు వెడితే ఈ కాంట్రొవర్సీ లేకుండా పోతుంది. I request the Minister through you Sir, to withdraw the motion asking for leave for introduction for seven days more. Nothing is going to happen. The heavens are not going to fall. అంత అర్జన్సీ లేదు. అదే నేను వారికి చెప్పేది. ఇది యిన్‌ప్రాపర్. ఆర్డినెన్స్ లీగలైజ్ చేసే పద్ధతి తప్పు. ఈ రెండింటిని బట్టి we have to oppose it.

Mr. Deputy Speaker:—It is only in regard to Speaker seven days notice is required. Same is the case even according to provision of Parliament. Seven days notice should be given to Speaker to introdnce the Bill in the House, whereas 24 hours is enough to circulate the draft Bill to the Members. That will serve the purpose of the Rules.

Sri P. Sundarayya:— That may be the practice in the Lok Sabha.

Mr. Deputy Speaker:— That is correct. I agree with yon, but it may be followed as a convention here also.

Sri P. Sundarayya:— But our rules does not specifically mention. Notice means, it is notice to the Speaker.

Mr Deputy Speaker:— Naturally Notice means, to the Speaker only.

(శ్రీ గౌతు లచ్చన్న:—మీ అనుమతి తీసుకున్నారా, లేదా అని పాయింటు వున్నది. 'నోటీసు' అంటే స్పీకరుకు యిచ్చేదే నోటీసు అని స్పష్టపరచారు, కాని, సుందరయ్యగారు చెప్పినదానినిబట్టి, ఒక సందేహం వస్తున్నది. స్పీకరు గారికి 7 రోజుల నోటీసు యిచ్చే దీనిని ప్రవేశపెట్టడం జరిగిందా?

Mr. Deputy Speaker:— It was done. Seven days notice was given to the Speaker and having permitted to introduce the Bill in the House, let it be introduced.

(శ్రీ గౌతు లచ్చన్న:—అంటే మన సెషన్ కాకముందే మీకు నోటీసు ఇచ్చారా?

Mr. Deputy Speaker:— Naturally, without permission how can it come to the House? I am sorry, I cannot give you off had information, without getting the full particulars

(శ్రీ) గొతులచ్చన్న:— నోటీసు ఉన్నదా? లేక అనుకోమంటారా? మీకు ఏ లేదీన నోటీసు వచ్చింది?

Sri P.Sundarayya:—Sir, I may presume that 7 days notice was given to the Hon'ble Speaker and if the Speaker had permitted. For even shorter notice also, I have only to presume. But unless I see the files, I cannot say anything.

(శ్రీ) గొతు లచ్చన్న:— దీనిని బట్టి 7 రోజుల నోటీసు లేదనుకోవచ్చునా?

(శ్రీ) పి. సుందరయ్య:— అది వున్నదని ప్రెజ్యూమ్ చేసుకున్నప్పటికి, Is it not the responsibility of the Hon'ble Speaker to ask the office to circulate that such and such notices were given for introduction of such and such Bills? There is no rule barring the Hon'ble Speaker and whether a notice was given atleast to the Hon'ble Speaker స్పీకర్ స్పెషల్ పర్మిషన్ యిచ్చినప్పటికి, మెంబర్సును ఇగ్నొరెన్స్‌లో పెట్టి మేము యీ రోజున మొదలుపెడతాం అనడం ఎంతవరకు సమంజసం?

Mr. Deputy Speaker:— See, as per rule 35, The Speaker may in his discretion, dispence with provisions of this Chapter regarding notice and period of notice.

Sri P. Sundarayya— We know that, unless the Speaker allows the motion, apart from the General powers of the Speaker. షార్ట్ నోటీసు—అంటే అది అరగంట కావచ్చు, పది నిమిషాలు కూడా కావచ్చు. అది పాయింట్ కాదు, పాయింట్ ఏమిటంటే - స్పీకరుకు తెలియజేయకపోయినప్పటికి, పర్మిషన్ ఇవ్వవచ్చు, కాని మెంబర్సు గతి ఏమిటి?

Mr. Deputy Speaker :— You will get atleast 24 hours notice before introcution of the Bill. That has to be ensured by the Office. You will get 24 hours notice in advance for any Bill. That has been the practice.

Sri P. Sundarayya :— There is technical provision here. The job of the Hon'ble Speaker and the job of the office becomes more onerous. When the Business Advisory Committee itself did not give priority to take up two Bills,.... మాజీ స్పీకర్ గారు, దశరధరామిరెడ్డిగారు అటువంటి రూలింగుగాని, అబ్జర్వేషన్‌గాని చేసి వుంటే, దానిని చూసి యిదముందు ఆ విధంగా చేస్తామని ముఖ్యమంత్రి గారన్నారు. అటువంటిది లేనప్పుడు, ముఖ్యమంత్రిగారు అసెంబ్లీని పిలవవచ్చు, సభ్యాంప్రదాయాన్ని నెలకొల్పవచ్చు, లేదూ, చాలా ముఖ్యం అనుకుంటే అపోజిషన్ లీడర్సును కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని, కన్‌సల్టు చేసి చేయవచ్చు. సాధ్యమైనంతవరకు యీవిధంగా ఆర్డినెన్సులు తీసుకురాము, శాసనసభను పిలుస్తాము, అంతగా అవసరమైతే అపోజిషన్ లీడర్సును తప్పకుండా కన్‌సల్టు చేస్తాము అవే హామీ ముఖ్యమంత్రిగారు ఇవ్వాలి- ఇంతకుముందు స్పీకరుగారు అటువంటి రూలింగు ఇచ్చినా, యివ్వకపోయినా, అటువంటిది ఆబ్జర్వ్ చేసినా, చెయ్యకపోయినా, అటువంటి సభ్యాంప్రదాయాన్ని నెలకొల్పుతామనే

మామీ ముఖ్యమంత్రిగారు ఇవ్వాలి. అందుకని, ఇప్పటికయినా మంత్రిగారు ఆ విషయాన్ని దృష్టిలో వుంచుకుని, ప్రెస్ చేయకుండా, వారికి ఎప్పుడయినా విత్‌డ్రా చేసుకుని, ఇంట్రడ్యూస్ చేసే అధికారం వుంది కాబట్టి, ఇప్పుడు విత్‌డ్రా చేసుకుని మరొకరోజున మోషన్ తీసుకురావలసినదిగా నేను కోరుతున్నాను.

(శ్రీ) పి. వి. చౌదరి :— అధ్యక్షా, గౌరవ సభ్యుల అభిప్రాయాన్ని గమనించడమైనది. వారి కోరికననుసరించి కొన్ని దినాలు ముందుకు వెళ్లడానికి వీలు వుండదు కనుక, దయచేసి, ఇప్పుడిదం దీనిని తీసుకోవడానికి అనుమతించ వలసినదిగా నేను కోరుతున్నాను.

Mr. Deputy Speaker :—I am sorry, having been admitted by the Hon'ble Speaker and already circulated the Bill to the Hon'ble Members, now it is on the stage of introduction.

(శ్రీ) గౌతు లచ్చన్న : — దీనిని 7 రోజుల నోటీసు క్రింద అనుమంతించారో లేక రూల్—85 క్రింద అనుమతించారో తమరు తెలియజేయాలి. మీ అధికారాన్ని నేను ఛాలెంజ్ చెయ్యడం లేదు.

(శ్రీ) గౌతు లచ్చన్న :—దయచేసి నన్ను అపార్థం చేసుకోవద్దు. తమకు పర్మిషన్ ఇచ్చే అధికారం లేదనడం లేదు. 7 రోజులు నోటీసు తీసుకుని ఇచ్చారా, రూలు 85 క్రింద ఇచ్చారా—దేనిక్రింద ఇచ్చారు? అది సభ్యులకు తెలియచేస్తే మంచిదని నా మనవి. మీకు అధికారం లేదనే సమస్య కాదు.

Mr. Deputy Speaker:—The hon. Speaker has already given the permission to introduce the Bill.

Sri P. Sundarayya:—Sir, I am not questioning the Rule.

Mr. Deputy Speaker :—He has to go according to the Rules only.

(శ్రీ) పి. సుందరయ్య :—మీరు చెప్పేదానిని బట్టి 7రోజుల నోటీసులేకుండా దానిని వెయిట్ చేసి స్పీకర్ స్పెషల్ పర్మిషన్ ఇచ్చారని మేము అనుకోవలసి ఉంటుంది లచ్చన్నగారు అడిగిన దానిపై మీరిచ్చిన సమాధానంబట్టి 7 రోజుల నోటీసు లేకుండా మాకు ఇచ్చినట్లే మీకు కూడా ఇచ్చి స్పీకర్ స్పెషల్ అధికారం క్రింద పర్మిషను పొందారని అనుకోవలసి ఉంది. అది మీరు చెప్పకపోయినా కాన్సిడెన్షియల్ అనుకున్నా, స్పీకర్‌కు కూడా 7 రోజుల నోటీసు లేకుండా ఆయనను స్పెషల్ పవర్సు క్రింద ఒబ్లయిజ్ చేయాలని అంటే ఇది ప్రభుత్వానికి ఒకఅలవాటై పోయిందని ఆయన అనుకొని ఒబ్లయిజ్ చేసారేమో మాకు తెలియదు. అది సరీ రిడిక్యులస్ అవుతుంది.

(శ్రీ) ఎం. ఓంకార్ :—సభకు సమర్పించే ఏ నోటీసు ఐనా సెక్రటరీకి ఇవ్వడమే కాని స్పీకర్‌కు ఇవ్వడం ఉండదు. స్పీకర్ గారి వద్దకు 7 రోజుల ముందు వచ్చేప్రశ్న ఉత్పన్నం కాదు.

Mr. Deputy Speaker :—Permission has to be given by the speaker himself, but they have to be addressed to the Secretary as a formality.

Sri P. Sundarayya :—Sir. the office can tell it. But now having admitted, we only want to know. The Secretary is here. He need not speak here, but he can tell the Speaker as to when actually it came Whether actually 7 days before introduction, was it received at the office or whether clear 7 days notice was given to the Speaker's office.. About this he can immediately tell you. Why you make it a mistery..

Mr. Deputy Speaker :-I will see it and let you know....

Sri P. Sundaraiah :—That means, we can come to the conclution that even 7 days notice was not given....

Mr. Deputy Speaker.—Any way, since it has come before the House, the question is :

"That leave be granted to introduce the Hyderabad Municipal Corporation (Amendment) Amending Bill, 1979.

Sri P. Sundaryya—pressed for division.

The House divided thus

Ayes	..	79
Noes	..	26
Neutrals	..	Nil

The motion was adopted and the Bill was introduced

(2) The Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1979

Mr. Deputy Speaker :—Now I request the Minister for Endowments and Municipal Administration to move for leave to introduce the Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1979.

Sri P. V. Chowdary :—Sir. with your kind permission, I beg to move for leave to introduce the Hyderabad Municipal Corporations (Amendment) Bill, 1979.

Mr. Deputy Speaker :—The motion moved.

The question is:

"That leave be granted to introduce the Hyderabad Municipal Administrations (Amendment) Bill, 1979.

The motion was adopted and the Bill was introduced.

(3) The Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1979.

Mr. Deputy Speaker:—Now the Minister for Endowments and Municipal Administration will move for leave to introduce the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1979.

Sri P. V. Chowdary: :—Sir, with your kind permission, I beg to move.

Sri P. Sundaraiah—Sir, I oppose this bill...

నేను ఈ బిల్లు ఇంట్రడక్షన్ అప్పోజ్ చేస్తున్నాను. నేను నోటీసు కూడా ఇచ్చాను. ఇంత హడావుడిగా మంత్రులు చేస్తుంటే స్పీకర్ దేనికింద చేసింది మీరు చెప్పలేం అంటున్నారు. 7 రోజుల నోటీసా, మూడు రోజుల నోటీసా అనేది ఇంక్వయిరీ చేసి చెబుతాం అంటున్నారు, ఇంత హరి ఏమిటి? What is the respect that the Government is showing to the hon. Speaker and to the House? మీరు ఇంక్వయిరీ చేసి చెబుతాం అన్నప్పుడు అంతవరకైనా ఆగకుండా స్టీరింగ్ మీదికి ప్రతి బిల్లు ఇంట్రడ్యూస్ చేయడం అంటే అది సభను గౌరవించడం కాదు, స్పీకర్‌ను గౌరవించడం కాదు.

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు.—స్పీకర్ దృష్టికి ఈ బిల్లు గురించి ప్రభుత్వం ఎప్పుడు ఇన్‌ఫర్మేషను ఇచ్చారు?

Mr Deputy Speaker :—Now having permitted to introduce the Bill here, it is for the Government to say as to when they have approached to the Secretary..... .

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—నేను ఛాలెంజి చేయడం లేదు, అల్టీ వెరిస్ అనడం లేదు.

Mr. Deputy Speaker: It will be foundout.

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—ఛెయిర్‌కు 7 రోజుల నోటీసులో నిమిత్తం లేకుండా పర్మిట్ చేసే అధికారం ఉంది. ఆ అధికారం ఉపయోగించి పర్మిట్ చేసారా, లేక 7 రోజుల నోటీసు ఇచ్చారా అనేది సభకు చెప్పవచ్చునుకదా శాసన సభకు తెలియాలి కదా. ఎక్సప్షనల్ ప్రొవిజన్స్ జనరలైజ్ చేస్తున్నామా, ప్రాక్టీసు ఎట్లా ఉంది అనేది సభకు తెలియాలి కదా ప్రభుత్వ శాసన సభ్యులకే కాకుండా స్పీకర్ గారికి కూడా వారం రోజుల సమయం ఇవ్వలేదని అనుమానంగా ఉంది. ఈ అలవాటు మంచిది కాదు, దీనిని సరిదిద్దుకోవాలి అంటున్నాము. If there is any lapse on the part of the Government in taking permission of the hon. Speaker...,ఇది న్యాయం కాదు. సభను గౌరవించే పద్ధతి కాదు స్పీకర్‌ను గౌరవించే పద్ధతి కాదు. ప్రజాస్వామ్యంలో తమ నిర్ణయాలను ఈ విధంగా రుద్దే పద్ధతి సహించరానిది.

(శ్రీ పి. వి. చౌదరి :—మైము లోపల పీటన్నింటిని సమర్పించడం జరిగింది.

Sri Ch. Rajeshwara Rao :—Let the Speaker tell us. ఆఫీసుకు ఏ షేట్‌లో ఈ బిల్లు వచ్చాయి?

Mr. Deputy Speaker :—I will check up and inform you tomorrow.

Sri P. Sundarayya :—Meanwhile, ask the Minister not to move the Bill.

Mr. Deputy Speaker :—After all we are not at the consideration stage.

Sri P. Sundarayya :—Meanwhile ask the Minister to postpone moving the Bill. in the interests of best Parliamentary practice, let the Minister postpone it.

Mr. Deputy Speaker :—The moving of the Bill, having been got approved by the Speaker with shorter notice, there is no point now in holding this. In future you can tell the Government. I also request the Government to give sufficient notice hearafter. I fully share the feelings of the hon. Members.

Dr. M. Chenna Reddy:—As the hon. Members want time and the Speaker wants information, we will postpone moving of the Bill for tomorrow.

Sri P. Sundarayya :—If the Speaker is not given 7 days notice then we will move on that.

Dr. M. Channa Reddy :—It is not like that. Let us meet it half-way.

Discussion on Cyclone

Dr. M. Chenna Reddy :—On 15-6-79, while initiating discussion on the recent cyclone in the State, some members wanted copies of the note containing the broad conclusions reached after discussions with the representatives of the Reserve Bank of India, Agricultural Re-finance Development Corporation, Indian Banks Association, General Insurance Corporation and Commercial and Co-operative Institutions in the State. I am getting the copies of the note circulated for information of the members.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—అధ్యక్షా, 1977లో వచ్చిన తుఫాను తాకిడినుంచి పూర్తిగా కోలుకొనకముందే ప్రకృతి మేరల ప్రజలమీద తిరగబడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలను, మహబూబ్‌నగర్, కడప జిల్లాలోని కొన్ని ప్రాంతాలలోని ప్రకృతి తన ఆగ్రహాన్ని ప్రదర్శించింది లక్షలాది ప్రజలను, చేతి వృత్తుదారులను, వ్యవసాయ కూలీలను, రైతులను, కోలుకోని విధంగా దారుణంగా దెబ్బతీసింది. రాష్ట్ర ప్రభుత్వము ఈ సందర్భములో తీసుకున్న చర్యల గురించి ముఖ్యమంత్రిగారు ఒక నోట్ ఇచ్చారు. తుఫాను వస్తుందని ముందుగానే రేడియోలో జాగ్రత్త చెప్పినందువల్ల, కొన్ని జిల్లాలలో వున్న స్థానిక అధికారులు ముందుగా తీసుకున్న చర్యలవల్ల కొంతవరకు ప్రాణనష్టము

జరుగకుండా నివారించిన మాట వాస్తవము. తుఫాను జరిగిన తరువాత తుఫాను సహాయ కార్యక్రమాలలో నిమగ్నమై సామాన్య ప్రజలకు ఏ విధ గా సహాయం చేయాలనే ఆలోచన చేయడము మాని రాష్ట్ర ప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాలకోసము వాడుకొనడానికి ప్రయత్నము చేయడం చాల దురదృష్ట కరము. తుఫాను వచ్చిన వెంటనే ముఖ్యమంత్రిగారు హైదరాబాదు నగరంలో ఉండి జిల్లా కలెక్టర్లనుంచి రిపోర్టు తెప్పించుకుని, పరిస్థితులను అవగాహన చేసుకుని తీసుకొన్న వలసిన సహాయ కార్యక్రమాలకు ర్చి ఆదేశాలను జారీ చేయడం వదిలిపెట్టి ముఖ్య మంత్రిగారు తుఫాను ప్రాంతాలకు వెళ్ళి తన ద్వారా సహాయ కార్యక్రమాలను నడిపించడానికి ప్రయత్నం చేయడంవల్ల ముందు జాగ్రత్త చూసి, ఎంతో ఉత్సాహముచూపి, నేర్పుతో సురక్షిత ప్రాంతాలకు తీసుకెళ్ళడానికి ప్రయత్నము చేసిన అధికారులు, ముఖ్యమంత్రి, మిగతా మంత్రులకు స్వాగతము యివ్వడానికి పిడ్కోలు చెప్పడానికి తమ కాలమును వినియోగించే పరిస్థితి ఏర్పడింది. ఇది చాల దురదృష్టకరమైన పరిస్థితి. అడ్మినిస్ట్రేషన్ స్టాండ్ స్టిల్ అయింది. తుఫాను వచ్చిన తరువాత పరిస్థితి ఏమిటి అని కలక్టరును అడిగితే 1, 2 రోజులవరకు వారికి నివేదికలు లేవు అని చెప్పడం జరిగింది. తాలూకాలలో వున్న తహశీల్దార్లతో కూడ కాంటాక్ట్సు మెయింటెయిన్ చేయలేదు. నాకు ఏమీ తెలియదు ఈ విషయాలు నూత్రము తెలిసినవి అని చెప్పడం జరిగింది తుఫాను వస్తున్నదని హెచ్చరిక చేసినపుడు ఏ విధంగా కమ్యూనికేషన్స్ పెట్టుకోవాలి, ఏ విధంగా ప్రజలకు రిలీఫ్ మెజర్స్ యివ్వాలి అనే ప్లాను రాష్ట్ర ప్రభుత్వానికి గాని, జిల్లాలలోని అధికార యంత్రాంగానికి గాని లేకపోవడం వల్ల సహాయ కార్యక్రమాను ఆలస్యముగా ప్రారంభించడం జరిగింది. ఎంతో గోలుమాలు, దగా జరిగే అవకాశమును ఈ రాష్ట్ర ప్రభుత్వము కల్పించినది. తుఫాను వచ్చిన 5, 6 రోజుల వరకు నెల్లూరు జిల్లాలో కొన్ని తాలూకాల విషయము జిల్లా కలెక్టరుకు తెలియదు. రాష్ట్ర మంత్రి వర్గానికి తెలియదు. ముఖ్యమంత్రిగారికి తెలియదు. మేము వెళ్ళి కలెక్టరుకు, స్పెషల్ ఆఫీసరుకు చెబితే మాకు తహశీల్దారునుంచి రిపోర్టు రాలేదన్నారు. ఇళ్ళుపోయి బాధ పడుతూ వుంటే, పశువులు చనిపోయి దుర్గంధంతో బాధ పడుతూ వుంటే క్రిందవున్న తహశీల్దార్ల నుంచి రిపోర్టు రాలేదని రిలీఫ్ వర్క్సు ప్రారంభించలేదు. బియ్యము అలాట్ చేయడానికి వీలు లేదు అని సాకులు చెప్పడం దురదృష్టకరం. కావలి తూర్పు, కోవూరు తూర్పు, గూడూరులలో జరిగినంత నష్టము లేకపోయినా వెంకటగిరి, రావూరు, ఉదయగిరి, ఆత్మకూరు మెట్ట ప్రాంతాలలో కూడ తుఫానువల్ల నష్టము సంభవించినది. మిగతా ప్రాంతాలలో ఏమి జరిగింది రిపోర్టులకోసము చూస్తున్నామని చెప్పే ప్రభుత్వము ప్రభుత్వమా? సైక్లోన్ రిలీఫ్ డీల్ చేసేటపుడు స్పష్టమైన అవగాహన వుందా? ఎప్పటికపుడు పరిస్థితులను సమీక్షిస్తూ ఎక్కడికక్కడ ఆర్డర్సు యిస్తున్నామని ముఖ్య మంత్రిగారు అన్నారు. అక్కడి గందరగోళ పరిస్థితికి ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి కారకులు అని మనవి చేస్తున్నాను. ఇది వారి వ్యక్తిగత బాధ్యత అని కాదు. ఈ పోర్టిఫోలియోలు వారి చేతులలో వుండుటవల్ల వారు జిల్లాలకు వచ్చి డైరెక్టివ్స్ యివ్వడంవల్ల వారు ఏ ఐడియాస్ ని ఫాలో అవుతారో తెలియని

పరిస్థితులలో అధికారులు పడ్డారు తుఫాను వచ్చిన ఎంటనే ముఖ్యమంత్రిగారు 18న అక్కడకు వచ్చాను అన్నారు. కలెక్టరు వారి ఆఫీసులో పని అంతా స్తంభించిపోతుంది, అడ్మినిస్ట్రేషన్ అంతా స్తంభించిపోతుంది. ముఖ్యమంత్రి గారు వస్తే వారిని రిసీవ్ చేసుకొనడం మరల విమానములో పంపించేవరకు ఏ పని పడవదు. కలెక్టరు చెప్పకపోతే ఆర్ డి.ఓ. యాక్ట్ చేయడు ఆర్ డి.ఓ. చెబితే గాని తహశీల్దారు యాక్ట్ చేయడు. బి.డి ఓ చెబిచే గాని పి.డి ఓ. అట్టు చేయడు. జిల్లా కలక్టరుతో కేంద్రీకృతమై మంత్రుల రాకపోకలవల్ల సహాయ కార్యక్రమాలు ఆగిపోయినవి మంత్రులు, ముఖ్యమంత్రిగారు రాకూడదని కాదు సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించ కూడదని కాదు. ఇక్కడనుంచి స్పష్టమైన డైరెక్టివ్స్ యిచ్చి పనులు జరుగుతున్నప్పుడు ఏవిధంగా జరుగుతున్నాయి అని పరిశీలించడానికి పర్యటిస్తే బాగుంటుంది. పర్యటించినప్పుడు అక్కడి ప్రజల నుంచి గాని, శాసన సభ్యులతో కాని మాట్లాడి రిపోర్టులను తీసుకొనడానికి ప్రయ ప్రయత్నము చేశారా అంచే ఎలాంటి ప్రయత్నము ప్రభుత్వ పక్షమునుంచి జరగ లేదని ఆరోపిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు వచ్చినపుడు అక్కడున్న వారు కొంత మంది కలిసివుండవచ్చు. ముఖ్యమంత్రిగారు హెలికాప్టర్‌లో వస్తున్నారనే వార్త వచ్చింది. కమ్యూనికేషన్స్ సరిగా లేకపోవడంవల్ల నేను గ్రామంలో వుండి పోయాను. వారి కార్యక్రమము ఎమిటో స్పష్టముగా తెలియదు. నేను వచ్చేటప్పటికి వారు తరువాతి ప్రదేశానికి వెళ్లిపోయారు. ప్రతిపక్షాలవారిని ఎప్పుడు కాన్ఫిడెన్సులోనికి తీసుకున్నారు? అఖిల పక్ష కమిటీలను ఏర్పాటు చేయాలని స్పష్టముగా చెప్పాము. ప్రధానమంత్రి బోక్యము చేసుకునే వరకు అఖిల పక్ష కమిటీగురించి ప్రభుత్వానికి సరియైన అవగాహన లేదు. ముఖ్యమంత్రిగారు వెళ్లారు, ప్రకాశం జిల్లాలకు 5 సార్లు వచ్చారు. ఒక్కసారి అయినా జిల్లాలో ఏమి రిలీఫ్ కార్యక్రమాలు జరుగుతున్నాయి, నష్టమును ఏవిధంగా పూరిస్తారు? కంప్లెయింట్స్ వున్నాయా, పలహాలు ఏమైనా వున్నాయా అని అడిగిన పాపాన పోలేదు

అప్పటిప్పుడు రావడం, గెస్టుహౌస్‌లో దిగటం జరిగింది. నెల్లూరు జిల్లాకు ముఖ్యమంత్రి వచ్చినా, ఏ మంత్రి వచ్చినా వడెనిమిది గ్రామాల లిస్ట్ ఇచ్చారు, రేపే మీముఖ్యమంత్రిగారు వస్తున్నారంచే వారు చూసే ప్రాంతాలలో ముందుగా రిలీఫ్ వర్క్స్ జరగాలని, మిగిలిన ప్రాంతాలు తరువాత చూసుకో వచ్చునని అధికారులు ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తున్నారు. కలెక్టరుగారు, పంపిన కాపీ పొరబాటున మాకు వచ్చింది. ముఖ్యమంత్రిగారు వస్తున్నారు, గుడితపాలెం దారి గుండా పోతున్నారు, ఇ.ఇ. గారు ముందుగా ఆ రోడ్డు సంగతి చూడాలి.

Tahsildar & R.D.O. are requested to see that the distribution of relief is done if not already done. అని వైర్‌లెస్ మేసేజ్ ఇచ్చారు. ఆ మేసేజ్‌ని అందరకూ పంపిస్తూ పొరబాటున మాకు కూడా పంపించారు ముఖ్యమంత్రిగారు వెళ్లే ప్రాంతాలలో ముందుగా రిలీఫ్ వర్క్స్ చేపట్టటం, ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు ఎవరికి ఫిర్యాదు చేసుకోటానికి అవకాశం కల్పించకపోవడం జరిగింది. 19వ తేది ముఖ్యమంత్రిగారు నెల్లూరు వచ్చారు. రెవెన్యూమంత్రిగారి వుద్యమా అని ముఖ్యమంత్రిగారిని

కలిసే అవకాశం నాకు కల్గింది. వారిని కలిసినప్పుడు నేను చెపాను. ఆయ్యా బియ్యం పంపిణీ సక్రమంగా జరగడం లేదు నూటికి 99 గ్రామాలకు నేను వెళ్లాము అక్కడ ఏ పకరం జరగలేదు. డబ్బు పంపకం జరుగలేదు. ఎక్స్‌గ్రేషియా పేమెంట్ జరగలేదు, పిస్టమ్ సరిగా లేదు అని, నేను అలా చెబితే రెవెన్యూమంత్రి గారు రాజకీయాలు ఉద్దేశంలో పెట్టుకుని మాట్లాడుతున్నారని అన్నారు. రాజకీయాలనే ఉపయోగించుకంటే స్థితులు మరోవిధంగా వుండేవి. రాజకీయాలను ఉపయోగించింది మంత్రులు, సహాయ కార్యక్రమాల పేరుతో రాజకీయాలను, రాజకీయపార్టీల ఓట్యాన్ని ప్రవేశ పెట్టింది ముఖ్యమంత్రిగారు, రెవెన్యూమంత్రి గారు తప్పితే మరొకరు కారని స్పష్టం చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు 250 రూపాయలు ఇస్తామని అక్కడ ప్రకటించారు. రేడియోలో చెప్పారు. తరువాత ముఖ్యమంత్రిగారు ఇంకో మాట అన్నారు. 250 రూపాయలూ ఒకేసారి ఇవ్వాలా, లేక కొంత బ్యాంకులో పెట్టి ఇండ్లు కట్టటానికి కాపిటల్ క్రింద డిపాజిట్ చేయాలా అనేది ఒకటి రెండు రోజుల్లో ఆలోచించి చెబుతామన్నారు. ఆ ఆలోచన ఏమైనదో కాని 150 రూపాయలు పంపకం చేయాలన్నారు. మేమంతా మీకు 250 రూపాయలు వస్తుందని వారికి చెప్పాము వారు పంపకం మొదలు పెట్టింది 150 రూపాయలతో మాత్రమే దానివల్ల ప్రజలలో దురభిప్రాయం కల్గింది. దుర్వినియోగం అవుతున్నదనే అనుమాన వాతావరణం ఏర్పడింది. 19 వ తేదిన ముఖ్యమంత్రిగారు నెల్లూరు వచ్చినప్పుడు వేలాది ప్రజలు వారిని కలవటానికి వెళ్ళారు. 250రూపాయలు ఇస్తామన్నారు. ఇప్పుడు ఇస్తున్న 150 రూపాయలతో మాకు తాటాకు కూడా రాదు, పెదుళ్లు రావు. మాకు 300 రూపాయలు ఇప్పించండి, కనీసం మీరు చెప్పిన 250 రూపాయలైనా ఇప్పించండి అని అడగటానికి ప్రజలంతా వెళ్ళారు. కాని ముఖ్యమంత్రిగారు మాట్లాడతారని అక్కడి సి.ఐ. మైక్ తెప్పించి ఏర్పాట్లు చేసినా కూడా ముఖ్యమంత్రిగారిని మరొక చారిని, మరొక కారులో రెవెన్యూమంత్రిగారు బయటకు పంపించివేశారు. ప్రదర్శకులు అడగబోతే నిర్దాక్షిణ్యంగా లాఠీ చార్జి చేయించారు. ఒక పత్రికా విలేఖరిపై కూడా దాడి చేయించారు. ఇలాంటి పరిస్థితి రాష్ట్రప్రభుత్వం కల్పించింది. ఇది రాజకీయమో కాదో సమాధానం చెప్పవలసింది ప్రభుత్వమేనని మనవిచేస్తున్నాను. బియ్యం పంచుతామన్నారు. ముందు రెండు కేజీలు అన్నారు తరువాత పదికిలోలు అన్నారు, ఇందిరాగాంధి వచ్చిన తరువాత 20 కిలోలు ఇస్తామన్నారు. ఇందిరాగాంధి వచ్చిన తరువాత ప్రచారం కోసం 20 కిలోల బియ్యం ఇస్తామని చెప్పారు కాని అసలు ఎంత నష్టం పడింది, ఎంత అవసరం వుంది, ఎంతమంది కష్టంలో వున్నారు ఎంత సహాయం చేస్తే వారు నిలబడగలరు అనే అవగాహన ప్రభుత్వానికి వున్నదా అని అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో ఒక అలవాటు, ఒక జబ్బు వుంది. ముఖ్యమంత్రిగారు నేను ఏది చెబితే అదే జి.వో. అన్నారు. అధికారులు ముఖ్యమంత్రి చెప్పినది చేయకపోతే ఏమవుతుందో ననే భయం, అమలు చేయాలంటే జి వో. చేతిలో లేని పరిస్థితిలో వుంటున్నారు. ఇక ప్రచారం చూస్తే బ్రహ్మాండంగా చేశారు. ప్రజలకు ఇంత సహాయం చేసిందని పో కోసం ఎంతో ప్రచారం చేశారు. ఎన్నో ఫోటోలు ఇన్ఫర్మేషన్ డిపార్టుమెంటు చూశాకా తీసుకోకపోతే ఆంధ్రజ్యోతి దినపత్రికలో

ఫొటో వచ్చింది. నెల్లూరు జిల్లాలో హెలికాప్టర్ ద్వారా ఫుడ్ ప్యాకెట్స్ ఇస్తున్నట్లు, మాకు ఆశ్చర్యం వేసింది. నెల్లూరులోని ప్రజలు హెలికాప్టర్‌ను చూడాలనే ఉత్సాహంలో వున్నారు. నేను ఆ పత్రిక కరస్పాండెంటును అడిగాను నేను ఆ ఫొటో పంపలేదు అన్నారు. నేను జనతాపార్టీ అధ్యక్షులు భక్తవత్సలం గారు ఆ పత్రిక చీఫ్‌కు ప్రాణాము ఈ ఫొటో ఎక్కడ్నుంచి వచ్చింది అని, దానికి వారు సమాధానం చెబుతూ మేమేకాదు, ఆంధ్రిపత్రిక వేసింది, స్టేట్స్‌మన్ వేసింది, ఇన్ఫర్మేషన్ డిపార్టుమెంటువారు మాకు ఇస్తే మేము వేశాము అని అన్నారు, ఎందుకు ఈ మోసం ? ధాప్ గారు ఒక నూట చెప్పారు. కొళి శాఖ వారికి వచ్చింది కనుక 3 కోట్ల విలువ గల వస్త్రాలు ఇస్తామని చెప్పారు ఈ రోజు వరకూ నెల్లూరు జిల్లాలో జరగలేదు. నూటికి 90 గ్రామాలలో ఇంకా కార్యక్రమాలు మొదలు పెట్టలేదు. ఆ గ్రామంలో ఇస్తున్నారని ఈ గ్రామం వారు, ఈ గ్రామంలో ఇస్తున్నారని ఆ గ్రామం వారు అనుకుంటున్నారు తప్ప ఎక్కడా పని జరగడం లేదు. చేనేత కార్మికుల విషయం చెప్పారు నష్టపడిన కుటుంబాలకు 250 రూపాయలు ఇస్తామని, అందులో 150 రూపాయల డబ్బు, 100 రూపాయల యార్న్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. తుఫాను వచ్చిన అయిదు రోజుల తరువాత క్యాబినెట్ మీటింగు అయిన తరువాత ఇస్తామని చెప్పారు. ఈ రోజువరకూ జి. ఓ. పాస్ చేయకుండా, డబ్బు రిలీజ్ చేయకుండా ఎందుకు ప్రకటనలు చేస్తారు? మా అభిప్రాయం చెప్పాలంటే You pool all the resources and see that the D. O. is drafted early and that the money is drawn quickly and distribution is done immediately. అలాంటిది ఏమీ లేకుండా ఒకరి కొరకు పోటీ పడి ప్రకటనలు ఇస్తున్నారు. నెల్లూరు జిల్లాకు కృష్ణ్ కుమార్‌ను వేశారు. వారు వస్తున్నారన్నారు. అయన రాకుండా రామన్ గారు వచ్చారు, మాకు ఎవరు వచ్చినా బాధ లేదు. We are happy that Mr. Raman a Senior Officer has come. రామన్ గారు మూడు రోజులు ఇక్కడ వుంటే నాలుగు రోజులు హయదరాబాదులో వుంటారు. స్కూల్ టైమింగ్సు మాదావుడీలో వున్నారు కావలిలో ఐ. ఏ. ఎస్. ఆఫీసరును వేశారు. కలెక్టరుకు అయనకు కోఆర్డినేషన్ లేదు, వర్కింగు సిస్టమ్‌లో వరైన అండర్ స్టాండింగు లేకపోవడం వల్ల పనులు ఆగి పోయాయి. ఒకసారి ఒక ఆఫీసర్ అన్నాడు. ఆయన పేరు చెప్పకూడదు కాని, What can the poor Tahsildar do when I. A. S. officers are there అని. తహసిల్దారును తప్ప పట్టటానికి వీలు లేదు. ప్రజలకు ఎవరితో చెప్పుకోవాలో తెలియడం లేదు. కలెక్టరుకు దగ్గరకు వెళ్ళితే స్పెషల్ ఆఫీసరు దగ్గరకు వెళ్ళమంటాడు. ఆయన దగ్గరకు వెళ్ళితే ఇంకొకరి దగ్గరకు వెళ్ళమంటారు.

There was no central agency to give proper direction or advice.

ఎంత నష్టం జరిగిందో, ఎంత ప్రాణనష్టం జరిగిందో లెక్కలు యివ్వాలని కరణాలకు యింతవరకూ రెవిన్యూ డిపార్టుమెంటు నుండి ఖాళీదులు రాలేదు. కనుక గ్రామాల నుండి ఇంతవరకూ సరైన రిపోర్టు రాలేదు.

తుఫాను వచ్చిన వెంటనే డబ్బు ఇచ్చే పథకము ముందే వుండి వుంటే మీరు ఆరు కోట్లు పంచవలసిన అవసరం వుండేదికాదు. ప్రైమ్ గ్యాప్ ఇచ్చినప్పుడు,

Some people have organised themselves and they have swelled the strength of huts. They have swelled the names of people also.

ఆక్కడ రిజిస్టర్సును బయటకు తీయమనండి. ఇండ్లు పడిపోయిన వారికి ఎంత డబ్బు ఇచ్చింది ఎవరికి యిచ్చింది యిటి నెంబరు, వార్డు నెంబరు, అవి అన్నీ పరిశీలన చేయించండి. అప్పుడు యీ రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు, చెసిన మోసం, కుతంత్రం బయటపడుతాయి. పరిశీలించండి.

Mr. Deputy Speaker :—Now the House stands adjourned till 8.30 A M. tomorrow.

(The House then adjourned to meet again at half past eight of the clock on Tuesday, the 19th June. 1979.)